
అందరూ హాయిగా...
ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...
శ్రీ శుభకృత్ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు

తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

## లేడీస్ స్పెషల్

కథలు, కార్టూన్ల పోటీ
ఫలితాలు


ఏప్రిల్-2022
వెల: రూ.20

## బంగార్తల్లి పురస్కారం



చైతన్య-శ్రావ్యల వివాహం
సందర్భంగా నిర్వహించిన

కామెడీ కథ, కవిత, కార్టూన్ల
పోటీ ఫలితాల అనుబంధం




చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

నవ్వు కావాలన్నా...
నవ్వు కోవాలన్నా...
హాస్యానందం కావాలన్న!


తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

ఏప్రిల్-2022

20వ సంవత్సరం
214 వ సంచిక

*Publisher& Editor-*
*Ramu. P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, (I.A.S.Retd)
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,

*Creative Team*
Dayakar
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Krishna
GopalKrishna
Venkat
Ramsheshu
Sangram
Nagisetty




ముఖచిత్రం: వసంతకన్య
చిత్రకారులు: సూర్య


సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా- రూ.5000/-లు



Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**



**గమనిక:**

ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.



Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు...


| | | |
|---|---|---|
| నో ఫ్రీ సర్వీస్ ప్లీజ్! | -జొన్నలగడ్డ రామలక్ష్మి | -12 |
| అరచేతి వైకుంఠం! | -శ్రీమతి కంఠస్ఫూర్తి విజయకనకదుర్గ | -14 |
| మమకారం | -జ్యోతి సుంకరణం | -38 |
| గుడుగుడు గుంజం కళ్యాణరాగం | -గంటి.ఉషాబాల | -40 |
| వెలుతురు చూడని ఎన్నియలు | -డా.బండారి సుజాత | -42 |
| బాలగాంధీ | -జి.కావ్య | -45 |
| రాచిప్ప వంటలు | -తాటికోల పద్మావతి | -46 |
| పద్మశ్రీ 'పురుషకుమారి' | -గొర్తి వాణిశ్రీనివాస్ | -48 |
| స్కెచ్ అదిరింది | -ఆలూరు ఉమ | -50 |
| పగిలింది లైట్ | -ఎ.మౌనిక | -52 |


కథలకు బొమ్మలు: గోపాలకృష్ణ







## ప్రత్యేకాలు


ప్రముఖ మహిళామణుల ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు 8

11 జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం 16

37 మహిళా సూపర్‌స్టార్ కార్టూనిస్టులు


హాస్యానందం సౌజన్యంతో
చైతన్య-శ్రావ్యల వివాహం సందర్భంగా
నిర్వహించిన పోటీల్లో బహుమతి పొందిన
కవితలు, కార్టూన్లు, కథలతో
ఫుల్ అవుట్ అనుబంధం...

17 నుండి 37 పేజీల వరకు



### ఈ సంచికలో మహిళా కార్టూనిస్టులు

- పద్మ
- గాయత్రి
- స్వాతికృష్ణ
- సుజాత
- సునీల
- భాగి
- ప్రణు
- భారతి
- పి.సుష్మ
- వనజ
- అఖిల
- సౌమ్య

### ఈ సంచికలో పురుష కార్టూనిస్టులు

- ఆదినారాయణరావు
- గుత్తుల శ్రీనివాస రావు
- పైడి శ్రీనివాస్
- వర్మ
- నానిబాబు
- బాలకృష్ణ
- పూర్ణ
- నాగిశెట్టి
- వందనశ్రీనివాస్
- డా॥ నవ్యతేజ
- వినోద్
- ఎమ్.ఎ.రావూఫ్
- టి.ఆర్.బాబు
- శర్మ
- ప్రసాద్ కాజా
- శరత్‌బాబు
- సుధాకర్

లేడీస్ స్పెషల్

## హాయ్...సానందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు...హాస్యప్రియులకు సన్నిహితులకు**
**తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు!**

**అ**న్ని రంగాల్లో తమ ప్రతిభని చాటుకుంటున్నారు మన మహిళలు. తాము తలచుకుంటే ఏమైనా చేయగలమనే స్ఫూర్తిని మనకెప్పటికప్పుడూ అందిస్తూనే ఉన్నారు. అయితే ఇది, కొత్తగా పరిణమించిన మార్పు అయితే కాదని నేననుకుంటున్నాను. పూర్వం నుంచి మన మహిళల్లో ప్రతిభాపాటవాలు ఉన్నాయి. కాకపోతే ఈ మధ్య అవకాశాలు వచ్చి తమని తాము నిరూపించుకుంటున్నారు. ఇది చాలా సంతోషకరమైన పరిణామం. ఒక స్త్రీకి ఏదో ఒక విద్యలో 'ప్రావీణ్యం' ఉంటే, తప్పకుండా ఆ ప్రభావం ఆ కుటుంబం మీద పడుతుంది. ఆ కుటుంబం లో వారు 'ఆ' స్ఫూర్తితో 'దాన్ని' అలవర్చుకోవడానికి అవకాశముంటుంది. మా అమ్మవలన నాకు భావుకత్వం అలవడిందని నేను గట్టిగా నమ్ముతున్నాను. చిన్నప్పుడు అమ్మ రాసే కవితలు చదివి ఆనందించేవాణ్ణి... అలాగే మా 'పిన్ని సావిత్రిగారి వలన నేను ఇష్టంగా నేర్చుకున్న లేఅవుట్ డిజైనింగ్ ఈ రోజు నా వృత్తి...ఇలాంటి కొన్ని కారణాల వలన ప్రత్యేకంగా మహిళల కోసం కథలు, కార్టూన్ల పోటీ నిర్వహించాలనే ఆలోచన వచ్చింది. నా ఈ ఆలోచనకు ఎప్పట్లానే 'చేదోడు'గా నిలిచి, నన్ను ప్రోత్సహించిన మా ఆత్మీయులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారికి కృతజ్ఞతలు. ఈ లేడీస్ స్పెషల్ సంచిక కోసం కథలు, కార్టూన్లు పంపించిన మన మహిళామణులందరికీ ధన్యవాదములు. అయితే కార్టూన్‌రంగంలో మాత్రం మహిళలు ఇంకా కృషి చేయాలేమో అనిపించింది. ఏదేమైనా ఈ ప్రత్యేక సంచికని అలరించిన మా మహిళామణులందరికీ మరొక్కసారి నా కృతజ్ఞతాపూర్వక నమస్కారములు.

మహిళలు ఇంటినే కాకుండా మన చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా ప్రభావితం చేయగలరని నమ్ముతూ...

అందరూ హాయిగా... ఆనందంగా... ఆరోగ్యంగా...
ఉండాలని కోరుకుంటూ.....






✦ **పి.వి.కృష్ణదాస్, నెల్లూరు**

**హా**స్యం...ఆనందం... మాకు ప్రతి నెలా పంచుతున్న... మా హాస్యానందానికి అభినందనలు. కథలు, కార్టూన్లు, పోటీలతో కళ కళలాడుతున్న హాస్యానందం పత్రిక ఎప్పటికీ మా అభిమాన పత్రిక. హరగోపాల్‌గారి ప్రత్యేక సంచికగా రూపుదిద్దుకున్న మార్చి సంచిక సూపర్...ముఖ్యంగా కార్టూనిస్టులందరితో ఇంటర్వ్యూ చేయించటం గొప్ప ప్రక్రియ. ఇది హాస్యనందమే చేయగలుగుతుందని నా నమ్మకం! ఎనీహౌ మీ కృషికి మరోసారి నా అభినందనలు.



✦ **మణికుమారి, హైదరాబాద్**

**మా**ర్చి హాస్యానందం హరగోపాల్ ప్రత్యేక సంచికగా అలరించింది. ఒక కార్టూనిస్టు ప్రతిభా, మనోభావాలు ఒక సంచికలో ఆవిష్కరించింది. హరగోపాల్‌గారి కార్టూన్లు చాలావరకు బావున్నాయి. ఆయన గురించి చాలావరకు తెలుసుకున్నాం. ఈ సంచికలో కృష్ణభగవాన్ ఫన్ ప్రశ్నలకు గుండుగారి ఫన్ సమాధానాలు బావున్నాయి. నవ్వుతో ఆలోచింపజేసే సమాధానాలు ఇస్తున్న గుండుగారికి అభినందనలు.

✦ **ఎన్.హారిక, చెన్నై**

**హా**స్యం-అపహాస్యం కాకుండా... నవ్వు- నవ్వులపాలు కాకుండా మమ్మల్నందర్నీ అలరిస్తున్న హాస్యానందం పత్రికకి ముందుగా మా కృతజ్ఞతలు. మార్చి సంచికలో ప్రచురించిన హరగోపాల్‌గారి కార్టూన్లు, ఇంటర్వ్యూలో ఆయన సమాధానాలు బావున్నాయి. ప్రత్యేక సంచికలు రూపొందిస్తున్న మీకు ప్రత్యేక అభినందనలు.

✦ **కె.వి.కృష్ణకుమార్, విశాఖపట్నం**

**మా**ర్చి హాస్యానందంలో కృష్ణభగవాన్‌గారి ప్రశ్నలకు సుదర్శనమ్ గారి సమాధానాలు చాలా బావున్నాయి. ఈ సంచికలో ప్రచురించిన హరగోపాల్‌గారి కార్టూన్లు అన్నీ బావున్నాయి. ఆయన వ్యాపారం చేస్తూనే మరోవైపు ఇలా గొప్ప గొప్ప కార్టూన్లు వేయటం నిజంగా గొప్ప విషయం.

✦ **బి.సత్యప్రియ, నెల్లూరు.**

**మా**ర్చి హాస్యానందంలో ఎడిటర్‌గారి 'హాయ్ సానందంగా'లో 'సొంత అభిప్రాయాలు అనేవి చాలా ముఖ్యమైన వ్యక్తిత్వ లక్షణం. చుట్టూ ఉండే తోటివారిని గమనిస్తూ... మనం ఎలా ఉండాలో విజ్ఞత ఏర్పరచుకుని మన అభిప్రాయాలనే వ్యక్తీకరించే వ్యక్తిత్వాన్ని అలవరచుకుని నలుగురిలో తల ఎత్తుకుని బ్రతుకుదాం.' అన్న మాటలు స్ఫూర్తిదాయక మాటలు. ఎవరి మెప్పుకోసమో మాటలను దుర్వినియోగం చేస్తున్నవారు ఎంతోమందినీ నేనూ చూస్తున్నాను. పాపం... అనుకోవటం తప్పా నేను చేసేదేమి లేదు... మీ మాటలు నా భావాలకి చాలా సపోర్టబుల్ అనిపించాయి.థ్యాంక్స్!



# ముళ్లపూడి
# సింగిల్‌పేజీ హాస్యకథల పోటీ



ప్రఖ్యాత రచయిత ముళ్లపూడి వెంకటరమణగారి పుట్టినరోజు జూన్,28 సందర్భంగా సింగిల్ పేజీ హాస్య కథల పోటీ హాస్యానందం నిర్వహిస్తోంది. శ్రీ ఏ.వి.కృష్ణమూర్తి, సికింద్రాబాదు గారు సమర్పిస్తున్న ఈ పోటీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం!

## పది కథలకు వెయ్యి రూపాయలు చొప్పున పది బహుమతులు

✦ మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు ✦ తెలుగుతనం ఉట్టిపడేలా కథలు ఉండాలి ✦ కొసమెరుపుకి ప్రాధాన్యం!

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ ఏప్రిల్ 20,2022.

కథలు ఈ మెయిల్‌కి పంపండి- hasyanandampoteelu@gmail.com

# ఆహ్వానం!

లేడీస్ స్పెషల్ సంచిక సందర్భంగా నిర్వహించిన కథలు, కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ ఆదివారం, ది. 17. 04. 2022 న విశాఖ పౌరగ్రంథాలయం, విశాఖపట్టణంలో సాయంకాలం 5. 30 నిముషాలకు నిర్వహించబడుతుంది.



మా మాతృమూర్తి
దివ్యశ్రీ జాంబువతి గారిని స్మరిస్తూ
ప్రతి ఉగాదికి హాస్యానందం అందించే
వార్షిక పురస్కారం

**బంగార్తల్లి పురస్కారం**

శ్రీమతి పారుపూడి రామలక్ష్మిగారికి,
స్పీడీ డి.టి.పి. ఆపరేటర్,
మీ నైపుణ్యానికి, మీ సమర్థతకి
ఆనందాభివందనాలతో...

2022 సంవత్సరపు
**బంగార్తల్లి పురస్కారం**
అందజేస్తున్నాం!

5000 రూపాయల నగదు బహుమతి,
జ్ఞాపిక, సన్మాన పత్రం

తేదీ: ది. 17. 04. 2022.
సా॥ 5. 30 ని॥లకు
వేదిక: విశాఖ పౌరగ్రంథాలయం,
విశాఖపట్టణం.






# ప్రముఖ మహిళామణుల ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు


Cartoons: Samgram



✦ శ్రీమతి విజయలక్ష్మి సుదర్శన్

మీరు, అందరి ప్రశ్నలకీ జవాబులు చెప్తారు... భార్యగా నేను అడిగే ప్రశ్నలకి చెప్పరేం?

**పాఠకులవి ప్రశ్నలు...**
**వాటికి జవాబులుంటాయి!**
**భార్యవి శాసనాలు... జవాబులుండవు!!**





✦ గాయత్రి భార్గవి, సినీనటి

మీరెప్పుడైనా 'మిసెస్ భర్త' అయ్యారా?... అంటే మిస్టర్ పెళ్ళాం లాగా...ఇంటి పనులు, ఇంట్లో పనులు ఎప్పుడైనా చేసారా?

**అన్ని పనులు చేశా... చేసినవన్నీ చెడగొట్టా...! అంతే, వాళ్ళకి చేయించే ధైర్యం పోయింది... నాకు 'మిసెస్ భర్త' టైటిల్ పోయింది.**






✦ సువర్ణభార్గవి, చిత్రకారిణి, రచయిత్రి

ఉమెన్స్ డే మార్చి, ఎనిమిది అని నేను అంటున్నా... మరి మీరు మార్చకుండా ఏమంటారు?

**మార్చినా ఏమార్చినా... మీరే సమర్థులు అంటా! మీరేమంటే నేనూ అదే అంటా... 'సేఫ్టీ' ఈజ్ మై ప్రయారిటీ విత్ విమెన్!**






✦ మిసెస్ భవానీరాము, టీచర్

నవ్వితే 'నవ్వులాటగా ఉందట్రా' అనంటారు. దిగాలుగా ఉంటే 'ఎప్పుడూ ఏడుపుమొహం' అంటారు... ఇలాగైతే ఎలా నవ్వేడ్చేది?

**కరక్ట్... నవ్వేడ్వండి...! అది నవ్వో ఏడ్పో(ఏమనాలో) తెలీక వాళ్ళ కన్ఫ్యూజన్‌కి వాళ్ళే పారిపోతారు.**






✦ రాజశ్రీ రెడ్డి, టీవీ, సినీనటి

మీ మాంఛి హాస్య రస గుళికలు సంధించి ఆ రష్యా – ఉక్రెయిన్ మధ్య సంధి 'సాయం' డి ... నారదమునీంద్రా?!

**సాయొచ్చు... కాని వచ్చిన చిక్కల్లా 'నారద మునీంద్రా' అన్నారే... కలహాలు తప్ప కాంప్రమైజ్‌లు జరగవే... ఎలాగబ్బా?!**





✦ కోరుట్ల రమమాదేవి,కార్టూనిస్టు, రచయిత్రి

మనిషి 'మనీషి'గా మారే బదులు ఎందుకు ఇలా 'మనీ' మైండెడ్‌గానో, జంతువుగానో మారి పోతున్నాడంటారు??

**మనీషిగా కాదు... 'మనీ మెషిన్'గా మారిపోయాడు! కనీసం జంతువుగా మారినా (మిగిలినా)... ఎదిగినట్టే!**





✦ శ్రీమతి కీర్తి సుధ, క్రియేటివ్ హ్యూమరిస్ట్.

మా అబ్బాయికి... భార్యని అదుపులో పెట్టటం నేర్పమంటారా? లేక, భార్య అదుపులో పెడితే భరించటం నేర్పమంటారా?

**అయ్యయ్యో... వద్దమ్మా...! మీరు 'స్పెషల్'గా నేర్పటమెందుకూ? రోజూ వాళ్ళ నాన్నని చూసి వాడే ఆటోమేటిగ్గా నేర్చేసుకోడూ...!!**





✦ డా॥ సిహెచ్.పద్మజ,రచయిత్రి

ఆడవారు నిశ్శబ్దంగా ఉన్నారంటే అర్థం?

**'మూగ'వారై ఉంటారని అర్థం! లేదా 'మగ'వారు అక్కడ లేరని అర్థం!!**






✦ పద్మ, కార్టూనిస్టు

హాస్యాన్ని సృష్టించే మాకులేని క్రేజ్ ...హాస్యాన్ని పండించే మీకెందుకంత క్రేజ్ ?

**సృష్టి విలువైనదే... కానీ ఫ్రీ... ప్రకృతిలా! కానీ, పండించే 'పంట' ఖరీదైనది!... అందుకే ఆ 'క్రేజ్'!**








✦ సుజాత, కార్టూనిస్టు

మీరు ఇంట్లో కూడా నటిస్తారా?

**'షూటింగ్'లోనే నటించను... 'ఇంట్లో' ఎందుకు నటిస్తా?!... అయినా మీరు నటించమంటే నటిస్తా... రెమ్యునరేషన్ పంపిస్తే!**





✦ సునీలదీక్షిత్, కార్టూనిస్టు

మీరు ఆడపిల్లగా పుడితే...?

**'ముంబై'లో పుడతా... టాలీవుడ్ వాళ్ళు ఎగబడి తెచ్చుకుంటారు...హీరోయిన్‌గా!**






✦ రాధాహిమబిందు, రచయిత్రి

మీరు గొప్ప నటులు... రచయిత కూడా! అనేక సందర్భాలలో అనేక అంశాలలో హాస్యాన్ని పండిస్తున్నారు... మీరు హాస్యంగా మలచలేని అంశం ఏమైనా ఉందా?

**నేనే కాదు... ఎవరూ 'హాస్యం'గా మలచలేని (మలచకూడని) అంశం భార్య... ప్లీజ్ నా ఎక్స్‌పీరియన్స్‌ని నమ్మండి!!**





✦ రాగతి రమ, కార్టూనిస్టు, రచయిత్రి

లక్ష్మీ, సరస్వతి, పార్వతీ దేవిలు ప్రత్యక్షమై ఒకే వరం కోరుకోమంటే ఏం కోరుకుంటారు సార్?

**వాళ్ళు ముగ్గురూ ఆత్రేడీ ఒకొక్కరూ ఒకో వరం విడివిడిగా ఇచ్చేసారే... 'వీళ్ళు' ముగ్గురూ ఎవరబ్బా?!**





✦ 'చంద్రవదన'(పెన్ నేమ్) రచయిత్రి, సినీనటి

ఆ చందమామ నాకు అందునటుల ...పాచికలు విసరండి మామా?!!




**ఇదేం చోద్యం 'చంద్రవదనా'...! ఒక చందమామకు మరో చందమామ అందుట సాధ్యము కాదు 'లేమా'...!!**



✦ **భాగవతుల భారతి, రచయిత్రి**

"సుదర్శనా!వనమాలీ! రావోయీ!" అని మీ మీద ఎవరైనా ఇష్టపది(అష్టపది) వ్రాసి పాడితే మీరేం చేస్తారూ?



**ఏం చేస్తాను?...**
**"నగర సమీపే ప్రేమ కలాపే చెలి తగునా రసకేళీ..." అని ఇంకో ఇష్టపదితో కష్టపడి వారిస్తాను.**



✦ **గొర్తివాణిశ్రీనివాస్,రచయిత్రి**

ఆడవాళ్లు భర్తక్షేమం కోసం నోములూ వ్రతాలూ చేస్తే మరి మీ మగవాళ్ళు ఏ వ్రతాలు నోములు చేస్తారు?



**'మౌన' వ్రతాలు,**
**'మూగ' నోములు చేస్తాం...**
**కాకపోతే, మా క్షేమం కోసం**
**'మేమే' చేసుకుంటాం!**




✦ **ప్రియాంక, ఫ్యాషన్ డిజైనర్**

ఉద్యోగం పురుష లక్షణం అంటారు కదా? మరి ఆడవారి లక్షణం?



**ఆ పురుషుడికి 'ఉద్యోగం'... ఇంట్లోనే కల్పించటం ఆడవారి లక్షణం!**





✦ **జ్యోతి సుంకరణం, రచయిత్రి**

అస్తమానూ మీ మగవాళ్ళు భార్యల మీదే జోకులు వేస్తారెందుకు?



**పాపం, ఆ సంగతి భార్యలకి తెలీదనుకునే వెర్రివెంగళప్పలు మగాళ్ళు...!**
**(అద్సరే... ఈ కాస్త రిలీఫ్ కూడా మా మగాళ్ళకి మీరు మిగల నివ్వరా?!)**



✦ **బి.రత్నకుమారి,రచయిత్రి**

పిల్లల్ని పిల్లకాయలు అంటారు కదా?... మరి పెద్దల్ని ఏమంటారు?



**పెద్ద తలకాయలు అంటారు...**
**(అసలు 'తలే' లేకపోయినా!)**



✦ **బులుసు సరోజినిదేవి,రచయిత్రి**

సర్! గుండుకి తగిలిన దెబ్బకీ గుండెని తాకిన దెబ్బకి తేడా ఏమిటండి?




**ఇది గుండు...**
**మానిపోతుంది... మచ్చుగా!**
**అది గుండె...**
**మిగిలిపోతుంది...**
**పచ్చిగా!!**



✦ **సుజాత.పి.వి.ఎల్, రచయిత్రి**

పెళ్ళి పాణి'గ్రహణ' మైతే... మరి ప్రేమ!?



**'ప్రాణ'... గ్రహణం!**

# జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం



డాక్టర్ కె.వి.రమణగారి ఆశీస్సులతో, హాస్యానందం సౌజన్యంతో శ్రీ గుడిబండి వెంకటరెడ్డిగారు నిర్వహించిన కార్టూన్ పోటీలో గెలుపొందిన విజేతలకు మార్చి,20న హైదరాబాద్ డాక్టర్ కె.వి.రమణగారి క్యాంప్ ఆఫీసులో బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

శ్రీశ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ వారిచే ఏర్పాటు చేసిన సంగీత విభావరి అందరినీ అలరించింది.

మొదటి బహుమతి శ్రీ గోపాలకృష్ణగారు, రెండవ బహుమతి శ్రీఎమ్.ఎ.రవూఫ్‌గారు, ప్రత్యేక బహుమతులు-శ్రీ నాగిశెట్టి, శ్రీగాంధి, శ్రీ అరుణ్, శ్రీకశ్యప్, మాస్టర్ శ్రీకర్‌లు అందుకున్నారు.

డా.కె.వి.రమణాచారి, డాక్టర్ సుదర్శనం, శ్రీ సి.హెచ్. రాజశేఖరరెడ్డి, శ్రీ లంకా లక్ష్మీనారాయణ, శ్రీబ్నిం, డా.జి రవికుమార్, శ్రీ పి.రాముగార్లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.

జి.వి.ఆర్ మైత్రి పురస్కారాలను శ్రీ ఆలపార్తి రామకృష్ణ గారికి (సాహిత్యం) డాక్టర్ కె.వి.రమణగారు అందజేసారు.

డా.రమణాచారిగారు మాట్లాడుతూ- "సమాజానికి సందేశాన్ని అందించే కార్టూనిస్టులను గౌరవించాలని... ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న వెంకటరెడ్డి అభినందనీయులు. అలాగే కార్టూనిస్టులను గౌరవిస్తూ ఎన్నో పోటీలు నిర్వహిస్తున్న రాముకి అభినందనలు" అన్నారు.

కళాకారులను కార్టూనిస్టులను ప్రోత్సహిస్తున్న శ్రీ గుడిబండి వెంకరెడ్డిగారికి కృతజ్ఞతాపూర్వకంగా హాస్యానందం **'నవరసకళామిత్ర'** బిరుదుతో సత్కరించింది.

ఈ సభలో ప్రముఖ రచయిత రాంపాగారి 'కథాసరదా' కథాస్తు పుస్తకం డా॥ కె.వి. రమణగారు ఆవిష్కరించారు.

















# నో ర్లై సర్వీస్ ప్లీజ్!






జొన్నలగడ్డ రామలక్ష్మి,
9885620065

**పెళ్లిచూపుల్లో మా అత్తగారు, ఎంతో శ్రద్ధగా నా అలవాట్లు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకుంది. నేను ఆర్నెల్లలో ఓ టెస్టు ప్యాసైతే ఇంకా మంచి ఉద్యోగానికి మారొచ్చంటే- పెళ్లికి అంతవరకూ ఆగుదామంది. దాంతో కాబోయే కోడలిపట్ల ఆమెకున్న శ్రద్ధాసక్తులకు పొంగిపోయాను. కానీ అసలు సంగతి పెళ్లయ్యేక తెలిసింది.**

నా భర్త సోము అమ్మకూచి. ఆమె గీచిన గీటు దాటడు. ఆ గీటు నాకు అనుకూలంగా ఉండకూడదని- ఆమె తన అలవాట్లు, అభిరుచులు అన్నింటినీ నాకు వ్యతిరేకంగా మార్చేసుకుంది... అందుకు ఆర్నెల్ల గడువు తీసుకుంది.

కాపురానికెళ్లేక మరిన్ని భయంకర నిజాలు బయటపడ్డాయి. సోము అమ్మకూచే కాదు...నాన్నకూచి, బామ్మకూచి, తాతకూచి, ఇంట్లో ఎవరుంటే వాళ్లకూచి... వాళ్లందరికీ నన్ను పెట్టాల నుంటుంది రంపాన రాచి. అందుకని సోము నాకు బూచి.


నేనేం సాధారణ గృహిణిని కాను. కంప్యూటర్ ఇంజనీర్ని. నెలకు లక్షన్నర ఆర్జిస్తున్న ఉద్యోగిని. అత్తారితో సద్దుకుపోవాలని అమ్మా నాన్నా చెవినిల్లు కట్టుకుని పోరుతుండబట్టి కానీ- పెళ్లయిన ఆర్నెల్లకే విడాకులకి అప్లై చేసేదాన్ని.

ఉద్యోగరీత్యా తప్పనిసరై వేరు కాపురం పెట్టాడు మా సోము. కానీ వేసుకునే డ్రస్సు నుంచి, తినబోయే టిఫిన్నుంచి ప్రతిదానికీ అమ్మకి ఫోన్ చెయ్యాల్సిందే. అలాగని నన్నే మనడు. నేనేం చెప్పినా వింటాడు కూడా... కానీ అమ్మ చెప్పినవే చేస్తాడు.

'రోజంతా నీ ఇష్టప్రకారం నువ్వుండు. నా ఇష్టప్రకారం నేనుంటాను. రాత్రిళ్లు మనిష్ట ప్రకారం మనముందాం!" అంటాడు.

అలా 'పెళ్లంటే మూడేళ్ల మంట' అని పాడుకుంటున్న సమయానికి, ఆఫీసులో కొత్త బాస్‌గా చేరింది సుజాత. నాకు వయసులో రెండేళ్లు, పెళ్లి విషయంలో ఐదేళ్లు సీనియర్. నాతో బాస్‌లా కాక, ఆత్మీయంగా మసిలేది. తను చేరిన రెండోరోజే-అయినవాళ్లకే చెప్పుకోలేని నా బాధని తనతో పంచుకున్నాను.

అంతా విని, "సరిగ్గా నాదీ ఇదే ప్రోబ్లం.



ఎటొచ్చీ నీకులా మూడేళ్లాగలేదు. రెండు లక్షల ఫీజిచ్చి, సైకియాట్రిస్ట్ శంకర్రావుని ఆశ్రయించాను. రెండే రెండు వారాల్లో, నా హబ్బీ అమ్మకూచి నుంచి పెళ్లాం కూచిగా మారిపోయేడు. నాలుగేళ్లుగా... పెళ్లంటే నూరేళ్ల పంట...అని పాడుకుంటున్నాను" అంది సుజాత.

ఒక్కసారిగా హుషారెక్కాను.

"రెండు లక్షలు కొంచెం ఎక్కువేమో, కొంచెం తగ్గించడా?" అన్నాను.

"ఎక్కువంటే ఎలా? కుఛ్ పానే కేలియే, కుఛ్ ఖోనా పడ్‌తాహై యార్" అంది సుజాత కన్ను గీటి.

"అది సరే కానీ... ఈ ఊరికి అతడొక్కడేనా– ఇంకెవరూ లేరా?" అన్నాను.

"ఉన్నారు కానీ, ఈ అత్తారున్నారే– వాళ్ల సెంటిమెంటుతో కొట్టి కేసులు మళ్లీ రివర్స్ చేయించగలరు. శంకర్రావొక్కడే ఫీజుకి తప్ప, ఏ సెంటిమెంటుకీ లొంగడు... ఫీజు కూడా ముందే ఇవ్వాలి. కోడల్ని ఏడిపించడానికి మాటలే తప్ప మూటలు వాడడం ఏ అత్తారికీ నచ్చదు. అతడి ఫీజు వాళ్ల రేంజిలో ఉండదు. అంచేత ఫీజెక్కువైనా అతడే మనకి సేఫ్ బెట్!" అంది సుజాత.

సుజాత నంబరిచ్చి కొన్ని విశేషాలు చెప్పింది.

"శంకర్రావు క్లయింట్సుని ఆఫీసులో కలవడు. ఎక్కడో ఫంక్షన్లో అపాయింటుమెంటిస్తాడు. నిస్సంకోచంగా వెళ్లి కలుసుకో. డీల్ కుదుర్చుకో. ఆ తర్వాత నీ సోము వంగతోట దగ్గర కూడా నీకు బావే కాకపోతే నన్నడుగు" అంది.

నాలాంటి లేడీకి లేచిందే పరుగు కదా! ఆ సాయంత్రం ఎనిమిదికి వరుణ్ హోటల్లో 'తరుణ' బాంక్వెట్ హాలుకి వెడితే– ఫంక్షన్లో ఎంతోమంది లేరు. ఆడా మగా కలిసి ఓ ముప్పైమంది ఉంటారేమో! శంకర్రావెలా ఉంటాడో తెలియదు కానీ ఎవర్నడిగినా చెబుతారనుకునే లోగా, అనుకోకుండా ఇంటర్లో క్లాస్‌మేట్ శాడిస్ట్ శకుంతల కనబడింది.

శకుంతల కలవారి బిడ్డ. రోజూ క్లాసులో ఎవరో ఒకర్ని ఏడిపించి వినోదించేది. ఏ రోజు ఎవరి వంతొస్తుందోనని బెంగగా ఉండేవాళ్లం. టీచర్సు, ప్రిన్సిపాలు దాన్నేమనే వారు కాదు. అనుకోకుండా వాళ్లు ఊరు మారాల్సొస్తే, మా క్లాసువాళ్లమంతా పండగ చేసుకున్నాం. మళ్లీ ఇదే దాన్ని చూడ్డం!

ఇక్కడిది తగిలిందేమిటీ అని కలవరపడేలోగా శకుంతల నన్ను గుర్తుపట్టి పరుగున వచ్చి– "హాయ్, వనజా! వాట్ ఏ ప్లెజంట్ సర్ప్రయిజ్, నువ్వేమిటిక్కడ?' అంటూ ఆప్యాయంగా పలకరించింది. ఇది కానీ మారిపోయిందా అని ఆశ పడేటంతలో చేయూపి ఒకతన్ని, "ఏయ్! ఇలారా!" అని పిలిచింది.

ఏ ప్రత్యేకతా లేని ఓ యువకుడు చప్పున అటొచ్చాడు. శకుంతల అతడి చేయి పట్టుకుని, "మనిషి కోతినుంచి పుట్టాడంటే నీకేమైనా అనుమానాలున్నాయా? మీట్ మై హబ్బీ శంకర్రావ్!" అంది గట్టిగా. అతడు తల వంచుకున్నాడు.

నాతోపాటు అక్కడున్న వాళ్లంతా నవ్వారు.

అప్పుడు శకుంతల మళ్లీ– "మా హబ్బీకి మోస్ట్ సూటబుల్ నేమ్ ఆంజనేయులు. మరి ఈ శంకర్రావ్ పేరేమిటా అని రీసెర్చి చేస్తే తెలిసింది– ఆంజనేయులు శంకరుడి అవతారమేనని!" అంది. మళ్లీ అంతా నవ్వారు.

శంకర్రావు ముఖంలో ఏ అనుభూతీ కనబడనివ్వకుండా మౌనంగా విన్నాడు.

శాడిస్ట్ శకుంతల శంకర్రావుని పెళ్లి చేసుకుందన్న మాట! డబ్బుకాశపడి చేసుకుండొచ్చు. కానీ, చేతిలో విద్యుంటే, ఆమెను మార్చుకోవచ్చుగా! భార్యనే మార్చుకోలేక, ఇలా అవమాన పడేవాణ్ణి నమ్మి నేనెలా రెండు లక్షలు ముందే చేతిలో పెడతాను?


కాస్త పక్కకెళ్లి సుజాతకు ఫోన్ చేసి నా సందిగ్ధాన్ని చెప్పుకున్నాను.

ఆమె పెద్దగా నవ్వేసి– "ఆ పార్టీ ఏర్పాటు చేసింది శంకర్రావే. అక్కడ తన భార్య శాడిజానికి గురవాలని అతడికి తెలుసు. అలాంటి అవమా నాన్ని తట్టుకొనడం ఏ మగాడికీ అంత సులభం కాదు. తట్టుకునేలా తనకు తాను ఎంత గొప్పగా శిక్షణ ఇచ్చుకున్నాడో ప్రదర్శించాలనే ఇలాంటి ఫంక్షన్ల ఏర్పాటు" అంది.

"ముక్కేదంటే, చెయ్యి తల వెనుకనుంచీ తిప్పి చూపించినట్లు– ఇదేం ఏర్పాటు? తన భార్యను మార్చగలిగితే, అదింకా గొప్ప ప్రచారం కదా!" అన్నాను.

"చెప్పానుగా, శంకర్రావు డబ్బుమనిషి. డబ్బుకోసమే ఆమెని పెళ్లాడాడు. మరి ఆమె శాడిజం పోగొడితే తనకి ఫీజెవరిస్తారు? మామగారివ్వొచ్చు. కానీ అదీ తన డబ్బేగా! అందుకే భార్య శాడిజాన్ని భరించే శిక్షణ ఇచ్చుకుని, దానికి ప్రచారమిచ్చి బిజినెస్ పెంచుకుంటున్నాడు... ఆ గొడవ మనకెందుకు? పనికొచ్చేటంత వరకూ ఉపయోగించు కుందాం. అంతే!" అంది సుజాత.

**బహుమతి పొందిన కార్టూను**




లేడీస్ స్పెషల్

# అరచేతి వైకుంఠం!

కథల పోటీలో రూ.1000 బహుమతి పొందిన కథ




శ్రీమతి కంఠస్ఫూర్తి విజయకనకదుర్గ,
9949487828.

ఆదివారం.. ఉదయం.. పదకొండున్నర..!

"అతిధి ఎవరో వచ్చారండి..." గూట్లోని పిట్ట రెండుసార్లు కూత పెట్టి అరిచింది.

"ఎవరా అతిథి?" గోపాలం సోఫాలోంచి లేచి వెళ్లి తలుపు గడియ తీసాడు.

ఎదురుగా ముఖానికి మాస్కుతో... పొడుగుపొట్టి కాకుండా... అడ్డంగా పెరిగిన మనిషి..!



"నా పేరు... వైకుంఠం అండి! పెసరట్ల వారి పెళ్లి శుభలేఖ ఇద్దామని వచ్చానండి!"

"రండి.. లోపలికి రండి!" గోపాలం ఆహ్వానించాడు.

గోపాలంతోపాటు...వైకుంఠం హాల్లోకి నడిచాడు.

"మీరు గోపాలంగారే కదండీ?" వైకుంఠం అడిగాడు.

"అవును నేనే!" గోపాలం మళ్లీ సోఫాలో కూర్చుంటూ... ఏదో అత్యవసరం అన్నట్టు.. తన చేతిలోని చరవాణిని చూసుకో సాగాడు!

వైకుంఠం ఒకసారి హాల్లోని... మనుషుల్ని కలయచూశాడు!

గోపాలం కూర్చున్న సోఫా చివర్న ఆయన భార్యకాబోలు భారీకాయంతో... వెనక్కి చేరగిలబడి ఉంది.. ఆవిడ చేతిలోనూ చరవాణి ఉంది.

హాల్లో మరో రెండు సోఫా కుర్చీల్లో పదేళ్ల పిల్లాడు... పద మూడేళ్ల అమ్మాయి ఉన్నారు.

మరో సోఫాలో అరవైఅయిదేళ్ళ బామ్మ గారు కూర్చున్నారు.

వీళ్ళందరి చేతుల్లోనూ... చరవాణిలు ఉన్నాయి. కళ్ళు దీక్షగా చూస్తున్నాయి... చర వాణిల మీద వాళ్ళ చేతివేళ్ళు చక చకా కదులుతున్నాయి.

పైన ఫ్యాను గిరగిరా తిరుగుతుంది!

“ఇదిగోండి... శుభలేఖ!” వైకుంఠం గోపాలం చేతికి ఇవ్వబోయాడు.

“భ్రమరా! ఆ శుభలేఖ అందుకో!...” గోపాలం చరవాణిలోంచి తలెత్తకుండానే భార్యను ఆదేశించాడు.

“దాన్ని అలా గాజుబల్ల మీద పెట్టుబాబు!” భ్రమర వైకుంఠాన్ని ఒక లిప్తపాటు చూసి... నిన్న చూడలేకపోయిన ‘ఆషాఢ ధూపం’ సీరి యల్ భాగాన్ని చరవాణిలో ఆత్రంగా వెతు క్కుంటూ అంది.

“అమ్మగారూ! శుభలేఖతోపాటు ఇదిగో... ఈ పెళ్లి కానుక వెంకటేశ్వరుడు విగ్రహం కూడా మీకు ఇమ్మని చెప్పినారండి!” రంగుల కాగితాలు చుట్టిన చిన్నపెట్టెను శుభలేఖ పక్కనే పెట్టాడు వైకుంఠం!

“అమ్మా!... ఆ కానుక ఏదో తీసుకో!” భ్రమర తన తల్లి దుర్గమ్మకు అప్పగించింది.

దుర్గమ్మ ఆ పెట్టెను అందుకుని తన ఒడిలో దాచుకుంది.

“అది నాకు కావాలి!” పదేళ్ల సుదీపు అమ్మమ్మ చేతిలోంచి ఆ పెట్టెను అదాటుగ లాక్కున్నాడు.


“నీకెందుకురా అది? దాన్ని నేను పూజ గదిలో పెడతాను!” పదమూడేళ్ల ప్రత్యూష ఆ కానుకను తమ్ముడి చేతిలోంచి తీసుకుని తన వద్ద పెట్టుకుంది.

సుదీపూ అక్కతో అసలు గొడవ పడలేదు. మారామూ చేయలేదు... ఎందుకంటే ఆ పిల్లాడు వెడల్పాటి చరవాణిలో ఎప్పటి నుంచో ‘డిష్యుం డిష్యుం’ ఆటలో లీనమై ఉన్నాడు!

ఇప్పుడు...

వాళ్ల మధ్య మాటల్లేవు... మాట్లాడుకోవ

**బహుమతి పొందిన కార్టూను**




డాల్లేవు...తల తిప్పుకోవడాలు లేవు... చూపులు కలుపుకోవడాలు లేవు...

అందరూ దీక్షగా చరవాణుల్లో మునిగి ఉన్నారు.

“అమ్మా! కొంచెం దాహం...” వైకుంఠం నసుగుతూ అడిగాడు.

“అయ్యో అది ఎంత భాగ్యం?... ఇప్పుడే మంచి నీళ్లు తెస్తాను.” దుర్గమ్మ గారు సోఫా లోంచి లేవబోయారు గాని లేవలేదు. చర వాణి నుంచి ఆమె దృష్టివిడివడలేదు...ఎవరో గుండు స్వామీజీ ప్రవచనాల్లో బోడి గుండు మీద పేలుస్తున్న జోకులు తన్మయత్వంతో వింటూ... చిన్మయానంద స్థితిలో నవ్వు కుంటున్నారు.

వైకుంఠం కొద్ది నిమిషాలు హాల్లో అలాగే నిలబడి, లోపలికి నడిచాడు.

గదులన్నీ తెరిచే ఉన్నాయి.

వంటగది ముందు భోజనాల బల్ల మీద నీళ్లకూజా ఉంది. నీళ్లు గ్లాసులోకి ఒంపు కుని గటగటా తాగాడు.

అతని దాహం తీరింది...

మనసు స్థిమితపడింది.

వైకుంఠం మళ్లీ హాల్లోకి వచ్చి– “ఇక నేను వెళ్లి వస్తానండి!” అన్నాడు.

చరవాణిలో... వాట్సాప్ చాటింగ్లో తీరిక లేకుండా ఉన్న గోపాలం తలెత్తకుండానే... తల పంకించాడు!

వైకుంఠం హాల్లోనుంచి గుమ్మం దాటి నిదా నంగా బయటకు వెళ్ళిపోయాడు.

అలా ఇరవై నిమిషాల కాలం... ఆ హాల్లో చరవాణిల్లో స్తంభించిపోయింది.

“ఏవండీ లేవండి! ప్రదీపు... ప్రత్యూష... అమ్మా!... మీరు కూడా భోజనాలు చేద్దురు గాని... రండి!” భ్రమర బద్దకంగా లేచి వంట గది వైపు నడిచింది.

గోపాలం భార్య పిలుపుతో చరవాణి ఒక్క క్షణం పక్కన పెట్టి... ఎదురుగా గాజుబల్ల మీద శుభలేఖ యాదాలాపంగా తీసి చది వాడు...ఏదో అయోమయం...

“ఈ పెసరట్ల వాళ్ళు ఎవరో గాని మాకు బంధువులు కాదు... స్నేహితులు కాదు.. వీడెవడో పొరపాటున మనకి ఈ కార్డు ఇచ్చి వెళ్ళి పోయాడు!” గోపాలం స్వగతంలో అను కుంటూ గుమ్మం వైపు చూశాడు.

అక్కడ వైకుంఠం లేడు.

భార్యతో చెప్పాలని... పిలవబోయి... ఆగాడు.

“ఏవండోయ్! నేను స్నానం చేసే ముందు మంచం మీద పెట్టిన నాలుగు బంగారపు గాజులు, గొలుసు, కనపడటం లేదండీ!...” భ్రమర వంటగదిలోంచి గోలగోల పెట్టింది!

హాల్లోని అందరూ ఉలిక్కిపడ్డారు!

ఏదో మత్తులోంచి, మైకంలోంచి, బయట పడినట్లు.. తమ చేతుల్లోని ‘అరచేతి వైకుం ఠాన్ని’ అక్కడే వదిలేసి, వంట గది వైపు పరుగు తీశారు!

లేడీస్ స్పెషల్



# గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

ప్రముఖ కార్టూనిస్టు శ్రీ జి.సి.పద్మదాస్‌గారి సతీమణి జ్ఞాపకార్థం... హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన **గుళ్ళపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీ 2022** విజేతల బహుమతి ప్రదానం, మరియు ప్రముఖ సీనియర్ హైకోర్టు అడ్వకేట్ శ్రీవై.వీ.రవిప్రసాద్‌గారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం **యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కారం 2022** విజయవాడలో మార్చి,13న బాలత్సోవ భవన్‌లో చక్కని ఆహ్లాదకరమైన సాయంత్రం వేళ జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వి.రాజేంద్రప్రసాద్, కార్టూనిస్టు, డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్(రి), శ్రీ యం.రమేష్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, డా॥మజ్జి సూరిబాబు, హైకోర్టు న్యాయవాది, రొటేరియన్ శ్రీ పి. వై.ఎన్.రావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ పబ్లిక్ ఇమేజ్, రోటరీ విజయవాడ సెంట్రల్, శ్రీ రాము.పి, ఎడిటర్, హాస్యానందం మరియు శ్రీ జి.సి. పద్మదాస్ పాల్గొన్నారు.

కార్టూనిస్టులు, పోటీ నిర్వాహకులు విచ్చేసి తమ తమ ఉపన్యాసాలతో సభను రక్తి కట్టించారు.

అనంతరం ముఖ్య అతిథులచే సీనియర్ కార్టూనిస్టు మరియు సీనియర్ హైకోర్టు అడ్వకేట్ శ్రీ బాచి (అన్నం శ్రీధర్) గారికి ఆహూతుల కరతాళ ధ్వనుల మధ్య యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి వెంకటలక్ష్మి స్మారక పురస్కారంతో సత్కారం చేయబడింది.

ఆ తరువాత ముఖ్య అతిథుల చేతుల మీదుగా కార్టూన్ పోటీ విజేతలైన శ్రీ రావు.ఆర్.యస్, శ్రీ గోపాలకృష్ణ, శ్రీ అరుణ్ (ప్రథమ, ద్వితీయ, తృతీయ), శ్రీయుతులు ఆదినారాయణ, ప్రేమ్, గౌతమ్, శ్రీధర్, శ్రీమతి పద్మ (ప్రత్యేక బహుమతులు) లకు బహుమతీ ప్రదానం కావించబడినది.

శ్రీ పద్మదాస్ గారి వందన సమర్పణతో సభ ముగిసినది.

సభా కార్యక్రమం మొత్తాన్ని శ్రీమాడుగుల రామకృష్ణగారు ఆద్యంతం ఆహూతులను ఉత్సాహపరుస్తూ, ఉత్తేజపరుస్తూ ఆహ్లాదంగా నిర్వహించారు.

అనంతరం ఆహూతుల వినోదార్థం, విజయవాడ బృందం వారు కొన్ని హాస్య ప్రహసనాలను ప్రదర్శించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని, వారిని నవ్వులలో ముంచెత్తారు.

నిర్వాహకులు ఏర్పాటు చేసిన పసందైన విందు భోజనం ఆరగించడంతో కార్యక్రమం విజయవంతంగా సమాప్తమయింది.










హాస్యానందం సౌజన్యంతో...




# కామెడీ కథ, కవిత, కార్టూన్ల పోటీ ఫలితాల అనుబంధం

కార్టూనిస్ట్ డా॥ భువన్, వారి కుమారుడు
**చి॥నూక హర్ష చైతన్య, చి॥సౌ॥ శ్రావ్యల వివాహం**
శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, **'ప్రేమ-పెళ్ళి-భార్యాభర్తలు'** అనే మూడు విభిన్నాంశాలపై **మూడు ప్రత్యేక పోటీలు** నిర్వహించారు. ఈ పోటీలో బహుమతి పొందిన కవితలు, కార్టూన్లు, కథలతో **17 పేజీ నుండి 36 పేజీల** వరకు ఈ ప్రత్యేక అనుబంధం రూపొందించటం జరిగింది.



## కవితలు - అంశం: ప్రేమ

విజేతలు: డా. జడా సుబ్బారావు ✦ యలమర్తి అనూరాధ, పైడి శ్రీనివాస్ ✦ నన్నం మధు ✦ డి.వి.జి.శంకరరావు, జి.ఎల్.ఎన్.శాస్త్రి ✦ చొక్కరతాతారావు.

న్యాయనిర్ణేత: **శ్రీబ్నిం**

## కార్టూన్లు - అంశం: పెళ్ళి

విజేతలు: ఆదినారాయణ ✦ గుత్తుల శ్రీనివాసరావు
పైడి శ్రీనివాస్ ✦ పూర్ణ ✦ నానిబాబు ✦ వి.బాలకృష్ణ ✦ వర్మ

న్యాయనిర్ణేత: **శ్రీసరసి**






## కథలు - అంశం: భార్యాభర్తలు

విజేతలు: రాజేష్ యాళ్ళ ✦ గంధ్రకోట సూర్యనారాయణ శర్మ, కె.గీత (కళా గీత) ✦ దివాకర్ల పద్మావతి ✦ బట్టేపాటి జైదాస్, కోనే నాగ వెంకట ఆంజనేయులు ✦ కొత్తపల్లి రవి కుమార్

న్యాయనిర్ణేత: **శ్రీ తనికెళ్ల భరణి**

హాస్యానందం సౌజన్యంతో ప్రముఖ కార్టూనిస్ట్ భువన్ వారి కుమారుడు చైతన్య-శ్రావ్యల వివాహం సందర్భంగా నిర్వహించిన పోటీలో పాల్గొన్న అందరికీ అభినందనలు. బహుమతి పొందిన కవులకు, కార్టూనిస్టులకు, రచయిత(త్రు)లకు శుభాకాంక్షలు. పత్రిక నిబంధలకు లోబడి కొన్ని కథలు కథాగమనం చెడకుండా ఎడిటింగ్ చేయడం జరిగింది గమనించగలరు. దయచేసి 'నా కథను ఎడిటింగ్ చేసేసారో...' అని సోషల్ మీడియాల్లో వాపోకండి! -ఎడిటర్

## బహుమతి పొందిన కవితలు




### మొదటి బహుమతిపొందిన కవిత



### ప్రేమ తిమ్మిరి

నువ్వు ఎదురైతే
మనసు కుక్కపిల్లలా మూలుగుతుంది!
నువ్వు పళ్ళికిలిస్తే
ఆశ ప్రేమ పావురమై పైకెగురుతుంది!
నువ్వు కన్ను గీటితే
దేహం దూదిపింజలా తేలిపోతుంది!
నువ్వు పెదవుల్ని సున్నాలా చుడితే
తీయని తిమ్మిరేదో ఒళ్లంతా పాకుతుంది!
నువ్వు మాట్లాడితే
రాలిన ఆకుల్ని
రాశిగా పోసి తగలబెట్టినట్లుంటుంది!
నువ్వు పక్కన కూర్చుంటే
నిప్పుల కుంపట్లో కాలుతున్నట్లుంటుంది!
నువ్వు నన్ను తాకితే
మూర్ఛరోగమేదో ముప్పేటలా దాడి చేస్తున్నట్లుంటుంది!
ప్రియా!
నువ్వొక పీడకలవై
ప్రతి ఉదయం నిద్ర లేపుతూనే ఉన్నావు
నువ్వొక పేడపురుగై
నా గుండె గాయాన్ని రేపుతూనే ఉన్నావు
నువ్వొక చెదపురుగై
ఎద మూలల్లో మెదులుతూనే ఉన్నావు!



**-డా. జడా సుబ్బారావు,**
**9849031587**

### రెండవబహుమతిపొందిన కవిత

## లవ్ ఎగ్జామ్



నిన్ను చూసిన సెకన్‌లోనే
నా లవ్ జర్నీ ప్రారంభించా
నీ కళ్ళలోకి చూస్తూ
నే ప్రేమ చెరువులోకి జారా
నీ రోజా రంగు పెదాల జర్క్‌కు
లొట్టలేసుకుంటూ...
నీ ఒళ్ళో అడ్డంగా పడిపోయా
ఫెవికాల్ లా అతుక్కుపోయా
నీ ఉయ్యాల్లాంటి చేతుల్లో
ఖైదీగా మిగిలిపోయా
నీ అందాలు నన్ను ఎడాపెడా
కవ్విస్తుంటే...
డ్రీమ్ ప్రపంచంలో విహరించా
24/7 అవర్స్ నీ కోసమే తపిస్తూ
నే రీడింగ్ ను పక్కన పెట్టా
నీకు నచ్చినవన్నీ గిఫ్ట్‌లు గా ఇచ్చే
ప్రయత్నంలో...
నే బికారినైనా పట్టించుకోలా
ఆరాధ్య దేవత కోసం బిచ్చమెత్తినా
తప్పు లేదనుకున్నా
నువ్వు ఏది చేసినా రైటే...
నువ్వు ఏది కాదన్నా తప్పే...
లెక్కలు లెక్చరర్ ని వదిలేసి
నీ వెంట పడ్డా...
జీవితంలో నిన్ను పొందితే చాలనుకున్నా
అది గోల్డ్ మెడల్ కన్నా గొప్పదేనని
ఐ లవ్ యు మంత్రం పఠించా
ఐ విల్ డై అంటూ
నీ ముందు దాసోహమయ్యా
నిన్ను సాధించుకున్నా పర్మనెంట్ గా!



**-యలమర్తి అనూరాధ,**
**9247260206**

# ప్రత్యేక బహుమతులు పొందిన కవితలు

## నా ప్రపంచమే మారిపోయింది...

ప్రియతమా..!
నిన్ను చూసీ చూడంగానే మనసులో గంట కొట్టింది..
నీకూ నాకూ నోకియా అంటూ గుండెల్లో డీజే మొదలైంది...
ఆ క్షణమే పీకల్లోతు ప్రేమలో పడిపోయాను...
నువ్వు నా సొంతమైతే జీవితం జిలేబీలా రంజుగా
ఉంటుందని కలలు కన్నాను...
నువ్వు లేకపోతే నా లైఫ్ సిమ్ము లేని ఫోనులాగా
మూగబోతుందేమో అనిపించింది....
కళ్లు మూసినా...కళ్లు తెరిచినా నీ రూపమే...
నిన్ను ప్రేమగా నా చేతుల్లోకి తీసుకోవాలని...
ఎన్నెన్నో కబుర్లు చెప్పాలని...నువ్వు చెప్పే మాటలు వినాలని
మనసు ఉవ్విళ్లూరింది.
నీ గురించి ఇంట్లో వాళ్లకు చెప్పా...
ప్రేమా దోమా అంటే నడ్డి మీద తంతానన్నాడు నాన్న...
నేను అలిగా...అన్నం మానేశా...
చివరకు నా మాటే నెగ్గింది...
మొత్తానికి నిన్ను సొంతం చేసుకున్నా...
నువ్వు నా జీవితంలోకి వచ్చినప్పటినుంచి
నా ప్రపంచమే మారిపోయింది...
లైఫ్ ఈస్టమన్ కలర్‌లో కనిపించింది.
రోజంతా ముచ్చట్లే ముచ్చట్లు...
ఇంకెవరితనూ పనిలేదు...
గదిలో నువ్వూ నేను...ఇద్దరమే...
ఆకలి దప్పుల ఊసే లేదు..
రాత్రయినా పగలైనా నీ తోనే...
అనుక్షణం నువ్వు నాతో ఉండాల్సిందే...
నువ్వంటే నాకెంత ప్రేమో తెలుసా...
ఒక్క నిమిషం నువు కనిపించకపోతే పిచ్చెక్కిపోతా...
నా ప్రాణం నువ్వు...నా ఊపిరి నువ్వు...
కాకపోతే నెల నెలా నీకు రీచార్జి
చేయించడమొక్కటే గండం...
నెట్టు లేకపోతే నెట్టుకురావడం మహా కష్టం...



–పైడి శ్రీనివాస్,
7780280120

## ఔను నిజ్జంగా ప్రేమించాను

నిన్ను ప్రేమించాను
మీ చెల్లినీ ప్రేమించాను
మీ నాన్న స్కోడా కారును ప్రేమించాను
మీ అమ్మ గారి ఏడువారాల నగలను ప్రేమించాను
మీ అన్న యమహా బైకును ప్రేమించాను
మీ తమ్ముడి ఆపిల్ ఐఫోన్ ను ప్రేమించాను
ని మేడలో తళతళలాడుతూ ఊగిసలాడే
పది తులాల బంగారు గొలుసును ప్రేమించాను
మీ యావదాస్తిని మనసారా ప్రేమించాను ..
ఔను ..నమ్ముతావా నన్ను
నిన్ను నిజ్జంగా ప్రేమించాను.




–నన్నం మధు
8309903104

## ప్రేమంటే... అంతే!




పొద్దల్లా అనుసరించడం,
నిద్దట్లో కలవరించడం,
వద్దన్నా వంత పాడడం,
నిన్ను మొద్దన్నా దులపరించడం
ఇదేనా ప్రేమ?
కాదు, కాదు. అది డ్రామా!
అడిగితే ఆస్తులైనా అర్పించడం,
కొండపైన కోతినైనా తెప్పించడం,
ఎల్లవేళలా మెప్పించడం
జాస్తిగా పొగడ్తలు గుప్పించడం,
ఇదేనా ప్రేమ?
కాదు, కాదు. అది ట్రామా!
మెలో డ్రామా, మెంటల్ ట్రామా
కాదోయ్ ప్రేమ.
ఒట్టి శ్రమలోను,చిత్త భ్రమలోను
లేదోయి ప్రేమ.
తను నడిస్తే, నీ కాళ్ళు గుంజడం
తను ఏడిస్తే, నీ కళ్ళు తడవడం
తను తడిస్తే, నీకు జలుబు చెయ్యడం
అదేనోయి ప్రేమ.
ప్రేమంటే.. అంతే!
ప్రేముంటే.. అంతే!



–డి.వి.జి.శంకరరావు,
9440836931

## ప్రేమ 'మైకం' అదో 'జీడిపాకం'



దోమా, ప్రేమా రెండూ ఒకటే..
ఒకటి కుట్టి చంపేస్తుంది.
రెండోది చచ్చేదాక
కుదుతూనే ఉంటుంది.
కన్ను కొడుతూనే ఉంటుంది.
ధీమాగా అమ్మాయి చన్నీ చూసి
బన్నీలా వెంటపడితే,
బతుకు బండిసున్నాయే.
పార్కులు, పబ్బులు తిరిగి
పిజ్జాలు, బర్గర్లు, నాన్లు
క్రెడిట్ కార్డు అన్నీ అరిగాక,
తలంతా మైదానం అయ్యి
కాసులన్నీ ఖాళీ అయ్యి,
ఆకులరాలే కాలంలో అర్ధమౌతుంది,
ప్రేమంటే జేబు ఖాళీ పెద్ద
మోళీ అని,
అమ్మ నాన్న ఉన్నంత కాలం
ఊరి బారికోడిలా తిరిగితే,,
అమ్మ ఊరుకుంటుందేమోకాని
గుంట మాత్రం,
అంట్లు తోమాడానికి కూడా
పనికిరాదని,
ఏ అమెరికా వాడితోనో చెక్కేస్తుంది.
పొరపాటున తను పెట్టిన, సొమ్ములన్నీ కక్కిస్తుంది.
నిన్ను తొక్కేస్తుంది,
పిచ్చెక్కించేస్తుంది.
బతుకు బస్టాండ్ చేసేస్తుంది.
ప్రేమలో మునిగానని గొప్పలు చెప్పకు,
మునిగాక తేలడానికి
ఏముందదని తెలుసుకో,
ప్రేమ మైకం అదో జీడీ పాకం,
ఎంతకూ వదలని స్వయం పాకం.
జాగ్రత్త సుమా!
పెళ్లి చేసుకున్నావా సరి...
లేదా నీ పని సరి, సరి!
వింటే నీ బతుకు 'ఫన్నీ'రు కూర్మ
వినకపోతే నీ ఖర్మ!!




**-జి.ఎల్.ఎన్.శాస్త్రి,**
**9492988836**

## వీధినపడ్డ ప్రేమ




గుండెలో ఉండాల్సిన ప్రేమ...
రెక్కలు విప్పి వికృతరూపం దాల్చింది!
పెదవి వెనక దాగున్న నవ్వు...
నడిరోడ్డుమీద బాసింపట్టు వేసుక్కూర్చుంది!
కళ్ళల్లో రంగుల హరివిల్లు మోస్తూ...
కలల్లో హంగుల జీవితం ఊహిస్తూ...
కాలేజీ చెట్లకింద గుసగుసలాడిన ప్రేమ...
కేరింతలతో వెర్రితలలు వేస్తూ...
బీచ్ లో కుర్రతరంగమై పడిలేస్తోంది!
అస్థిపంజరంలా ఉన్న ప్రియుడి ఫోటో...
రిజిస్టర్ ఉత్తరంలా పుస్తకంలో భద్రంగా ఉంటుంది!
అప్సర్సలాంటి ప్రియురాలి ఊహాచిత్రాన్ని...
గుండెలమీద పచ్చబొట్టుగా వేసుకుంటాడు!
కళ్ళు కళ్ళు కలిసినప్పుడు...
చూపులు ఎక్కడో వెతుకుతుంటాయి!
మనిషి మనిషి కలిసినప్పుడు...
మనసు ఎక్కడికో వెళ్ళిపోతుంది!
మనసు మనసు కలిసాయంటే...
మనుషులు పార్కుల్లో ప్రత్యక్షమవుతారు!
అప్పుడు అమ్మానాన్నల మాటలు వినపడవు!
నువ్వు నేను సినిమా కనబడుతుంది!
సినిమా వేరు జీవితం వేరు అని తెలిసినప్పుడు...
జీవితం సగం లోతులోకి కూరుకుపోతుంది!
మళ్ళీ మరో ప్రేమకథ మొదలవుతుంది!
ఆకర్షణే ప్రేమనుకుంటే...
ప్రేమ కళ్ళకు గంతలు కట్టి ఈ దేశం మీదకు విడిచిపెట్టండి...
మనిషి ఎంత దూరానికెగిరినా...
నమ్ముకున్న నేలను మరచిపోనట్టే...
ప్రేమ ఎంత ఎత్తుకెదిగినా...
వెంటొచ్చే తోడును మరచిపోదు!




**-చొక్కర తాతారావు,**
**6201192215**




అన్యోన్య దాంపత్యానికి మూలసూత్రం





ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్






మొదటి బహుమతి పొందిన కార్టూన్


కార్టూనిస్ట్: **ఆదినారాయణ**






రెండవ బహుమతి పొందిన కార్టూన్


కార్టూనిస్ట్: **గుత్తుల శ్రీనివాసరావు**






ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్

కార్టూనిస్ట్: **పైడి శ్రీనివాస్**






ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్


కార్టూనిస్ట్: **వర్మ**





ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్

కార్టూనిస్ట్: **నానిబాబు**






ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్

కార్టూనిస్ట్: **వి.బాలకృష్ణ**






ప్రత్యేక బహుమతి పొందిన కార్టూన్

కార్టూనిస్ట్: **పూర్ణ**

## బహుమతి పొందిన




### మొదటి బహుమతి పొందిన కథ



# గంతా! బొంతా!!

రాజేష్ యాళ్ళ, 9700467675

"ఏవిటి తల్లీ... మీది లవ్ మ్యారేజీనా?... పెళ్ళిపందిట్లోనే శోభనం గదిలోలా గుస గుసలాడేసుకుంటున్నారు?" పురోహితుడు అడిగాడు పెళ్లికూతురు పినాకినిని.

"అబ్బే అదేం లేదండీ... జీలకర్రా బెల్లం జాగ్రత్తగా ఉంచూ... రేపు చార్లోకి పని చేస్తాయీ...అని చెపుతున్నానంతే!" చెప్పింది పినాకిని.

"ఒక్క రోజేంటీ... వారమంతా వస్తాయని నేను చెబుతున్నానండీ!" చెప్పాడు పెళ్లికొడుకు పినాకపాణి.

"ఆహా! ఈడూజోడూ బాగానే కుదిరిందే!" అన్నాడు పురోహితుడు... మనసులో మాత్రం 'ఈ పినాసి జంటకు పేర్లు కూడా బాగానే కుదిరినట్టున్నయే...' అనుకుంటూ!

"ఔనండీ! పెళ్లికి ముందు అందరం కూర్చుని సరిగ్గా మాట్లాడుకోవడానికి కుదర్లేదు కానీ, 'సూత్రధారణ మంత్రాలు కూడా నేనే చదివేస్తాను... పురోహితుడి ఖర్చెందుకు దండుగా! అని చెప్పేద్దామనుకున్నానండీ!"

పినాకపాణి మాటలకు గతుక్కుమని– "ముహూర్తం మించిపోతోంది... ముందు తాళి కట్టేసేయ్ నాయనా!" అంటూ మంగళసూత్రాల తాడును అందించాడు పురోహితుడు.

పినాకపాణి లేచి మూడు ముళ్లూ వేయబోతోంటే... "మరీ గట్టిగా బిగిసేలా ముడేసేయకు... తాడు నలిగిపోతుంది...చాలా యేళ్లు రావాలి కదా!" పెళ్లి కూతురు పినాకిని మాటలకు పురోహితుడు మూర్ఛిల్లబోగా... పెళ్లికొడుకు పినాకపాణి మాత్రం మురిసిపోయాడు... చిన్నపిల్లాడు జారుడుబల్ల జారినప్పుడు మురిసిపోయినట్టుగా...జారుముడులేస్తూ!


✦✦✦

మధ్యాహ్నం విందు ప్రారంభమయింది.

తమకు ప్రత్యేకంగా వేసిన కుర్చీల్లో కూర్చుని, భోజనాలు చేస్తున్న అతిథులను చూస్తూ ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్నారు పినాకపాణి, పినాకిని.

తమ వైపు రాబోతోన్న ఓ నడివయస్కురాలి వైపు చూపిస్తూ– "ఆవిడ మా లక్ష్మి పిన్ని. చేతులు ఖాళీగానే ఉన్నాయి మరి! పేరుకు తగిన విధంగా లక్ష్మీదేవినే సమర్పిస్తుందేమో!" మెల్లగా పినాకినితో చెప్పాడు పినాకపాణి.

"చేతిలో కవరేం ఉన్నట్టు లేదు!" షివరయింది బాధతో పినాకిని స్వరం.



"భయపడకు!... కవరెక్కడో దాచే ఉంటుందులే... మా బాబాయినే కొంగున కట్టేసుకుందావిడ. కవరొక్క లెక్కా!" ధైర్యం చెప్పాడు పినాకపాణి.

లక్ష్మిపిన్ని వచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించింది... కట్నాలు అటువైపు రాస్తున్నారంటూ– 'పినాద్వయం' వేళ్లు చూపించటంతో ఆవిడ ముక్కున వేలేసుకుని వెళ్లిపోయింది.

"ఆ సాంబారు వాడికి చెప్పు! గంగాజలంలా తెగ కుమ్మరించేస్తున్నాడు." కోపంగా అంది పినాకిని.

"ఔను! అన్నం వడ్డించే వాడు కూడా అంతే అన్నపూర్ణాదేవికి పురుషరూపంలా తెగ పెట్టేస్తున్నాడు!" అని విసురుగా లేవబోయాడు పినాకపాణి.

"ఏం కావాలి బాబూ!..." పక్కనుంచి వచ్చింది పినాకపాణి తల్లి.

"నాకేం అవసరం లేదు! ముందా వడ్డించే వాళ్లకు చెప్పమ్మా... కొంచెం పొదుపుగా వడ్డించమనీ! తర్వాత భోజనాలు చేసే వాళ్లకు సరిపోవాలి కదా!" తనను ఆపినందుకు తల్లిని తిట్టుకుంటూ చెప్పాడు పినాకపాణి.

"నువ్వు కంగారు పడకురా! మీ నాన్న చూసుకుంటున్నారులే!" అభయం ఇచ్చింది పినాకపాణి తల్లి.

"అందుకే కదా నా భయం! నాన్నదసలే పెద్ద చెయ్యి. వడ్డించమని చెబుతాడే తప్ప వద్దని మాత్రం చెప్పడు!" అసహనంగా అన్నాడు పినాకపాణి, తను వద్దన దగ్గరికి వెళ్లబోతూ!

"ఉండు నేనూ వస్తాను!... మావయ్యకి చెప్తాను!" అంటూ లేచింది పినాకిని.

"ఆగండి! ఇదెక్కడి విడ్డూరమమ్మా ఎక్కడైనా భోజనానికి పరుగులు పెడతారు కానీ

భోజనం తినే జనాన్ని ఆపటానికి పరుగులు పెడతారా ఎవరైనా! నేను చెప్తాలే కానీ మీరి ద్దరూ ఆ పరుగుపందేలాపండి!" అంటూ పినాకపాణి తల్లి వడ్డన వైపుకు పరుగులాంటి నడకతో వెళ్ళింది.

"మా పెదనాన్న వస్తున్నాడు. ఏదో పెద్దదే తెస్తాడు!" సంబరంగా చెప్పింది పినాకిని.

"ఆహా! ఓహో!" తనూ సంబరానికి జత కలిపాడు పినాకపాణి.

"దీర్ఘాయుష్మానుభవ. పుత్రపౌత్రాభివృద్ధి రస్తు!" అక్షింతలు వేసి దీవించి ఓ గిఫ్ట్‌బాక్స్ అందించాడాయన.

ఆత్రంగా దాన్నందుకుని "భోజనం చేసి వెళ్లండి పెదనాన్నా!" చెప్పింది పినాకిని.

"చాలా చిన్న బాక్స్‌లా ఉంది!..." ఆమె చెవిలో గొణిగాడు పినాకపాణి.

"ఏమో! వెండో బంగారమో అయ్యుం టుందిలే!" అతనిలో ఆశలు చివురింప చేసింది పినాకిని.

నాదస్వరం విన్న నాగుపాము తలలా తన తలనాడించాడు పినాకపాణి.

"మా చిన్నత్త వస్తోంది ఏదో ఒకటి తెచ్చే ఉంటుందిలే... ర్స్..." అంటూ చొంగను మింగుతూ చెప్పాడు పినాకపాణి.

"అబ్బో!" మహా సంతోషపడిపోయింది పినాకిని.

నవ్వుతూ వచ్చి ఆశీర్వదించి వెళ్లిపోతోన్న ఆవిడతో చొరవగా- "చిన్నమ్మ గారూ! అక్కడ రాస్తున్నారండీ... కుడివైపు మావాళ్లూ ఎడమ వైపు మీ వాళ్లూ!" అంటూ వేలు పెట్టి చూపిం చింది పినాకిని.

కోపంగా పినాకిని వైపు చూస్తూ-

"ముందే ఇచ్చి వచ్చానమ్మా!..." అని చెప్పి వెళ్ళి పోయిందావిడ.

అలా మరో అరగంట సేపు వస్తోన్న అతిథుల దీవెనలకంటే వాళ్లు తెస్తోన్న కాను కల వైపే ఆబగా చూస్తూ కడుపులు నింపేసు కున్నారు పినాకపాణీ పినాకినీ!

"ఏమర్రా! మా అందరి భోజనాలూ అయి పోయాయ్! మీరూ తినేయండి... బంతిలోకి వచ్చేస్తారా?" అంటొచ్చింది పినాకిని తల్లి.

"వద్దమ్మా! తెచ్చిచ్చేయమ్మా తినేస్తాం!" చెప్పాడు పినాకపాణి.

"ఎక్కడ లేచిపోతావో అని హడలి చచ్చాన నుకో! మంచిపని చేసావ్. ఈ గిఫ్టులన్నీ ఎవరైనా కొట్టేస్తేనో!" మెచ్చుకోలుగా అంది పినాకిని.

పినాకిని మెచ్చుకోలుకు రెండంగుళాలు విస్తరించిన ఛాతీతో చెప్పాడు పినాకపాణి.

"అదేగా నా భయం కూడానూ! గిఫ్టులు తెఫ్టాఇతే భరించగలమా?!"

అంతలోనే- "అయ్యో! అయ్యో!! చూడండి వాళ్లెక్కడున్నారో!" అంటూ అరుపులు వినప డటంతో మొదటిముద్దను చేతుల్లోనే ఉంచు కుని అటు చూసారు పినాకపాణీ పినాకినీ!

వాళ్లిద్దరూ తప్ప... మిగతా వాళ్లంతా విషయం ఏమిటో కనుక్కోవడానికి ... ముందుకు వెళ్లారు.

"ఇంకేం చెయ్యగలం కానీ ముందు మీరు భోంచెయ్యండ్రా!" పినాకిని తల్లి తిరిగి వచ్చి చెప్పింది.


"ఏమైంది?!" పినాకినికి కుడికన్నూ పినాక పాణికి ఎడమకన్నూ అదురుతోండగా... బెదురుతోన్న గొంతుతో ఒకేసారి అడిగారు.

"ఇందాకటి వరకూ కట్నాలు రాస్తున్న వాళ్లు మనవాళ్లు కారట... కల్లబొల్లి మాటలు చెప్పి మనవాళ్లందరినీ నమ్మించి... అలా కట్నాలు రాసెందుక్కూర్చున్నారట... ఇంకె వరూ వచ్చేవాళ్లు లేరని పసిగట్టగానే... ఆ డబ్బుల్తో సహా జంపైపోయారట!..." వాపో యింది పినాకపాణి.


వడ్డించిన భోజనాన్ని పక్కన పెట్టి-

"వా..." అంటూ గుండెలు బాదుకోవటం మొదలు పెట్టారు ఆ గంతా బొంతా!

**పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు**




**పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు**



## బహుమతి పొందిన




రెండవ బహుమతి పొందిన కథ



# 'సీరియల్' కిల్లర్

గండ్రకోట సూర్యనారాయణ శర్మ,
9666903960

**పం**కజం జుట్టు విరగబోసుకుని అమ్మోరి ఫోజులో టీవీ ముందు కూర్చుని, టీవీలో వస్తున్న 'పాపిష్టి మొగుడు-కోపిష్టి పెళ్ళాం' అన్న సీరియల్ తొమ్మిది వందల తొంభై తొమ్మిదో పార్ట్ చూస్తోంది.

ఒక్కొక్క ఎపిసోడ్‌కి ఒక్కొక్క రకంగా మొగుడ్ని ఎలా లొంగదీసుకోవాలో అందులో చూపిస్తున్నారు.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది.

మొగుడే వచ్చాడనుకుని... మొహం చిట్లించుకుని వెళ్ళిన ఆవిడకు ఎదురుగా నిప్పుల్లా మెరిసే ఎర్రటి కళ్ళతో, ముఖానికి నల్లటి మాస్క్ వేసుకుని... పీలగా ఉన్న ఒక ఆగంతకుడు కనబడటంతో, మొహం ప్రసన్నంగా చేసుకుని-

"ఎవరు కావాలి నాయనా?" అనడిగింది.

అంతలో అతడి చేతిలో తళతళలాడుతున్న కత్తి ప్రత్యక్షమవటంతో, ఆవిడ పై ప్రాణాలు పైనే పోయాయి.


ఈలోగా అతగాడు చటుక్కున లోపలికొచ్చి తలుపులు వేసేశాడు. దాంతో ఆమె అవాక్కయింది. అతి కష్టమ్మీద గొంతు పెగుల్చుకుని

"ఎ...ఎ...వరు ను...వ్వు?" అని ఆయాసపడుతూ అడిగింది.

అదే సమయంలో చింపిరి జుట్టుతో... వొంటిమీద అరకొరగా ఉండి, అనేక చిరుగులున్న దుస్తులు వేసుకుని, టీవీ స్క్రీన్ మీద ప్రత్యక్షమైంది ఒక తెలుగు యాంకర్.

రావటం రావటమే ఆ అమ్మాయి పల్లికిలిస్తూ- "హాయ్ హల్లో! మన సిటీలో ఒక డేంజరస్ సీరియల్ కిల్లర్ రోమింగ్ చేస్తున్నాడు. ఆ ఫెలో ఇల్లల్లో లోన్లీగాఉన్న లేడీసుని టార్గెట్ చేస్తున్నాడు... సో అందరూ నైట్ టైమ్సులో ఇల్లల్లోనే సేఫ్ గా ఉండండి. అవుట్ సైడ్ కి వెళ్లొద్దు. బీ కేర్ ఫుల్ గా ఉండాలి. ఓకే... నౌ... 'మొగుడ్ని మొట్టు-మొగసాల కెక్కు' సీరియల్ ఎంజాయ్ చేయండి" అంది.

ఆ తెలుగు వింటూంటే... ఆ యాంకర్ని చెప్పుచ్చుకు కొట్టాలన్నంత కోపం వచ్చింది పంకజానికి. కానీ అంతలో ఎదురుగా ఉన్న ఆగంతకుడి వికటాట్టహాసం వినిపించి ఉలిక్కిపడింది.



ఆమె భారీకాయం భయంతో వణుకుతుండగా-"నన్నేం చెయ్యొద్దు!" అంది రెండు చేతులూ గుండెలమీద అడ్డంగా పెట్టుకుంటూ.

"నా మొహం! నేను నిన్నేం చేస్తాను?" అనబోయి...అంతలోనే తమాయించుకుని... మొహంలోకి కాఠిన్యం తెచ్చిపెట్టుకుంటూ-

"ఆ యాంకరు చెప్పింది విన్నావుగా! ఆ సీరియల్ కిల్లర్ని నేనే. బక్కోడే కదా అని టీవీ కట్టేయ్యకపోయ్యావో పీక కోస్తా!" అంటూ ఇంద్ర సినిమాలో మెగాస్టార్‌స్టైల్లో గర్జించబోయాడు. కానీ అతడి గొంతులోంచి ఓ డొక్కు కారుకి సడెన్ బ్రేక్ వేసినప్పుడు వచ్చే కీచుమనే శబ్దం వచ్చింది.

ఆయాసపడుతూ విసవిసా వెళ్ళి టీవీ ఆఫ్ చేసేసి- "మా ఆయన ఉన్నప్పుడు రాకుండా ఇప్పుడెందుకొచ్చావ్ నాయనా?" అంది.

"ఎందుకేమిటి? టీవీ సీరియల్స్ చూసే వాళ్ళంటే నాకు అసహ్యం!... నా పెళ్ళాం

అస్తమానం ఇట్టా టీవీ సీరియల్సంటూ నా ప్రాణాలు తోడేసేది... వొళ్ళు మండి దాని మెడకాయని సొరకాయలాగా... పరపరా కోసేశా. జీవితాంతం నన్ను కాల్చుకుతిన్న దాని కళ్ళలో అప్పుడు కనిపించిన భయాన్ని చూసి నాకు తెగ ముచ్చటేసింది. ఇక అప్పట్నుంచి ఇట్టా టీవీ సీరియల్స్ చూస్తూ... మొగుళ్ళని బాధలు పెట్టే పెళ్లాల్ని వెతికి వెతికి సీరియల్‌గా చంపటం మొదలెట్టా... అమాయకుడైన నీ మొగుడ్ని నువ్వు చిత్రహింసలు పెడుతున్నావటగా!... అందుకే ఇప్పుడు నీ వంతు వొచ్చింది. టీవీ సీరియల్స్ చూడటం మానేస్తావా? చంపమన్నావా?" అన్నాడు.

ఆ మాటలకు మొదట ఆమె ఆశ్చర్యం పోయింది.

అంతలోనే తమాయించుకుని-


"సీరియల్స్ చూస్తేనే చంపేస్తున్నావా?... ఇంత చిన్న విషయానికే మా ఆడాళ్ళని చంపటం పాపం నాయినా? అయినా నువ్వు చెప్పావుగా నీకిష్టం లేదని. ఇక జన్మలో టీవీ సీరియల్స్ చూడను... చూసి మా ఆయన్ని ఇబ్బంది పెట్టను... సరేనా! బాబ్బాబూ... ఈ ఒక్కసారికి నన్నొదిలేయి..." అంటూ అతని కాళ్ళ దగ్గర కూర్చుంది.

✦✦✦

గంట తర్వాత ఇంటికి వచ్చిన పంకజం మొగుడికి సోఫాలో బిగదీసుకుని కూర్చున్న భార్య కనిపించింది.

దాంతో- "ఏమిటి... రోజూ నేనొచ్చేసరికి ఏదో ఒక సీరియల్ చూస్తుండేదానివి... ఈ రోజేమైంది?" అనడిగాడు.

**పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు**




"ఎప్పుడూ ఆ పాడు టీవీ సీరియల్సేనా? పాపం! పొద్దున వెళ్ళినవాళ్ళు ఇప్పుడొచ్చారు, మీ సంగతి చూసుకోవద్దా?... వెళ్ళి స్నానం చేసి రండి! వేడి వేడిగా వడ్డిస్తాను." అంటూ వంటింట్లోకి వెళ్లిపోయింది.

అతడు చిన్నగా నవ్వుకుని, బెడ్రూంలోపలికి వెళ్ళి, తలుపులు దగ్గరికి వేసి, తన మొబైల్ తీసి, ఓ నంబర్ డయల్ చేసి, అవతల వ్యక్తి లైన్లోకి రాగానే-

"ఒరేయ్ నేనురా! మన ప్లాన్ బలే వర్కవుట్ అయింది... నీ దెబ్బకి మాయావిడ టీవీ కట్టేసి కూర్చుంది. థాంక్యూరా!!" అన్నాడు.

"నీ బొందరా... నీ బొంద! నా ప్రాణాలు పోయినంత పనైంది... వామ్మో.. వామ్మో! మీ ఆవిడ సామాన్యురాలు కాదొరే. బతిమాలుతూ కాళ్ళ దగ్గర కూర్చుంటే భయపడిందనుకున్నా... నువ్వే నాతో ఈ నాటకాన్ని ఆడిస్తున్నావని ఎట్టా కనిపెట్టిందో ఏమో... నా కాళ్ళు పట్టి లాగి, కింద పడేసి, మోకాళ్ళతో తొక్కిపట్టి, ఎముకల్లో సున్నం లేకుండా నన్ను కుమ్మేసింది. ఇంకా ఈ భూమ్మీద నూకలున్నాయి కాబట్టి ఎట్టాగో బతికి బట్ట కట్టా! నువ్వు మాత్రం జాగ్రత్తొరే..." అంటూ ఫోన్ పెట్టేశాడు.

ఇంతలో వెనకనుంచి- "ఎవరూ? మీ సీరియల్ కిల్లరేనా?" అన్న మాటలు వినిపించాయి. గిరుక్కున వెనక్కి తిరిగిన అతనికి, బెడ్రూం తలుపు దగ్గర చేతిలో గరిటతో నిలబడ్డ భార్య కనబడగానే నోట మాట రాక కొయ్యబారిపోయాడు.

"అన్నట్టు పాపం వాడికి మీరు బాగా తెలుసనుకుంటానండీ! పిచ్చి వెధవ.. అమాయకులైన మీ గురించి బాగా బెంగ పెట్టుకుని, మిమ్మల్నే కలవరించాడు. పాపం మీకెంతో తెలిసిన వాడనుకుంటా! ఊరికే వదిలేస్తానా చెప్పండి? సర్లేండి. ఆ విషయాలన్నీ తర్వాత. రండ్రండి. మీక్కూడా వడ్డిస్తా!" అంటూ ముందుకు అడుగులేసింది.

దాంతో అతడి గుండె మోకాల్లోకి జారి పోయినంత పనై ఆమెనే చూస్తూ గుటకలు మింగసాగాడు.

**పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు**



## బహుమతి పొందిన




ప్రత్యేక బహుమతి పొందిన కథ



# పెళ్లి చూపులు

కె .గీత (కళా గీత), 9052126490

**"చా**రులూ... నీ కొడుక్కి ఈ రోజేనా పెళ్లిచూపులు?" అద్దం ముందు నిల్చుని అదే పనిగా తయారవుతూన్న కోడల్ని చూస్తూ అడిగింది తాయారమ్మ.

"అవును అత్తయ్యగారూ!" అంటూ పట్టు చీర కుచ్చిళ్ళు సర్దుకుంటోంది చారులత.

"ఈ సంబదాలకి తక్కువలేదు కానీ ఇస్త్రీ చీరలు తియ్యకపోతే, మొన్న ఆ కుంభాల వాళ్ళింటి పెళ్లిచూపులుకు వెళ్ళినపుడు వాడిన చీర ఇప్పుడూ కట్టచ్చు కదా?" అన్నాడు సోమలింగం

"మొన్న వెళ్ళింది కుంభాల వాళ్ళ ఇంటికి కాదురా లింగం! కంభాలవాళ్ళు!.. నా చిన్నప్పుడు మా అమ్మ పుట్టిల్లు అంటే మా తాత గారింటి పక్కనే వుండేవారు... వాళ్ళింటి పేరూ కంభం వాళ్లేరా!" వెంటనే అందుకుంది తాయారమ్మ.

"అబ్బ! నాన్న ఒక్క కొమ్ము ఎక్కువ పెట్టినందుకు ఎక్కడికో వెళ్లిపోయావు నానమ్మా!" చిరాగ్గా అన్నాడు విశ్వా.

"చాల్లెండి! అది కట్టినందుకేనేమో రెండు సంబంధాలు తప్పిపోయాయి. ఇక ఛస్తే ఆ చీర కట్టను!" ప్రతిజ్ఞ చేసింది చారులత.

'ఛస్తే కట్టేదేముంది... కప్పేదే కానీ!.' సణుక్కున్నాడు సోమలింగం.

"ఏంటన్నారూ?"


'అబ్బా!... ఏం లేదులే...తొందరగా తెములు అంటున్నా! అవతల ఆటోవాణ్ణి నిలబెట్టాను! ఆలస్యం అయితే వెయిటింగ్‌కు కూడా వడ్డిస్తాడు.'

విసుక్కున్నాడు సోమలింగం.

"ఆటోలో వెళ్లడం ఏంటో... ఎంచక్కా మన కారు ఉంటూండగా.."

"ఆc! ఉందిలే కారు!... అందులో వెళ్లి చూసిన... మూడుసంబంధాలు తప్పి పోయాయి. పోనీ అద్దె కారు బుక్ చెయ్యరా అంటే, నీ కొడుకు నల్ల కారు బుక్ చేసేడు ఆ రంపం వాళ్ళ ఇంటికి... ఆ సంబంధం కూడా తప్పి పోయింది!"

"రంపం కాదురా లింగం!...చిక్కం వాళ్ళు! నా చిన్నప్పటి... స్నేహితురాలి ఇంటిపేరు కూడా..."




"అబ్బా! నానమ్మా ఆపవే నువ్వు! ఏ ఇంటి పేరు ఎత్తినా... ఎక్కడికో వెళ్లిపోతావు!" మళ్ళీ చిరాకు పడ్డాడు విశ్వా.

"అయినా కారేం చేస్తుందీ? సంబంధం కుదరకపోతే... మీకు మరీ చాదస్తం కానీ..." నుదురు కొట్టుకుంటూ అడిగేడు తండ్రిని."

"మరే అలా చెప్పరా మీ నాన్నకు. దర్జాగా కారులో వెళ్లనీయకుండా... ఈ చాదస్తం ఏంటో!"

ఆటో పెట్టినందుకు అక్కసుగా అంది చారులత.

"నీకు చీర సెంటిమెంట్ ఎలాగో నాకూ కారు సెంటిమెంట్!" వాదనకు దిగేడు సోమలింగం.

"పదండి!... అవతల ఆటోవాడు వెయిటింగ్. మళ్ళీ ఇంటికొచ్చాక వాదులాడుకుందాం.." తొందర పెట్టింది చారులత.

ఆటోవాడు వెయిటింగనగానే మారు మాట్లాడ కుండా బయలుదేరాడు సోమలింగం.

✦✦✦

"కారు కాదని... ఆటో పెట్టుకున్నా... ఆ పట్టుచీర కాదని ఇంకోటి కట్టినా ఈ సంబం ధమూ తప్పిపోయింది... ఇప్పుడే మంటా రర్రా ఇద్దరూ." తాయారమ్మ వాపోయింది.

"ముగ్గురు కలిసి వెళ్లకూడదేమోనే అమ్మా! ఈసారి వాళ్లిద్దరూ ముందు, నేను ఓ అర గంట ఆగి వెనకాతల వెళ్లాలేమోనే!" సాలో చనగా అన్నాడు లింగం.

"ఎప్పుడూ వేసుకునే నగలు కాకుండా కొత్తవి వేసుకోవాలేమో నేను కూడా...!" చారు లత మరికొంచెం ఎక్కువ ఆలోచించింది.

వీళ్ల చాదస్తపు మాటలు విని తాయారమ్మ తల పట్టుకుంటే... ముసి ముసిగా నవ్వు కున్నాడు విశ్వా.

మనవడి నవ్వు చూసి విస్తుపోయింది తాయారమ్మ.

✦✦✦

"అమ్మా, నాన్నా ఎక్కడికెళ్ళేరు నానమ్మా?" ఆఫీస్ నుండి వస్తూనే అడిగేడు విశ్వా.

"నీకు మరో సంబంధం వచ్చింది. ముహు ర్తాలు పెట్టించడానికి వెళ్ళేరు పురోహితుని దగ్గరకు."

మనవడి కళ్ళలోకి సూటిగా చూస్తూ అంది తాయారమ్మ.

"అప్పుడే ముహూర్తాలా!..నేను అమ్మా యిని చూడద్దా!" కంగారుగా అడిగేడు విశ్వా.


"లేదురా!...నీకు పెళ్లిచూపులు అచ్చి రావటం లేదని క్యాన్సల్ చేసి... అన్నీ మీ నాన్న, అమ్మే చూసుకుని మాట్లాడారు. ఏకంగా పెళ్లిలోనే చూసుకో అమ్మాయిని!"

మనవడి రియాక్షన్ చూద్దాం అని ఆగింది తాయారమ్మ..

"ప్లీజ్! ఎవరా పిల్ల? ఎడ్రస్ ఏంటి? చెప్పవే నానమ్మా..." గడ్డం పట్టుకుని బతిమాలాడేడు విశ్వా.

"అలా రా దారికి! నీకు ఉజ్జోగం బావుండి, అంతో ఇంతో అందగాడివైనా ఎందుకురా ఇన్ని సంబంధాలు తప్పిపోతున్నాయి? నిజం చెప్పు! నువ్వు ఎవర్నైనా ఇష్ట పడ్డావా? నువ్వే

## పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు




ఇన్ని పెళ్లి చూపులనీ చెడగొడుతున్నావా?" అడిగింది తాయారమ్మ.

"వేరే ఎవరినో కాదే నానమ్మా!... నాన్న చూసిన మొదటి సంబంధమే నచ్చిందే నాకూ! ఆ అమ్మాయి కూడా నన్ను ఇష్టపడింది. మరి నాన్నేమో వాళ్ళు మన తాహతుకి తగ్గ సంబం ధం కాదని వద్దన్నారుగా!" మెల్లగా అసలు సంగతి చెప్పేడు విశ్వా.

" మొదటి సంబంధం అంటే... ఆ పిలకా వాళ్ళ పిల్లనా?" ఠక్కున గుర్తు తెచ్చుకుంది తాయారమ్మ.

"ఇకనేం... నీ పెళ్ళి కుదిర్చే భారం నాది!"

"మరి అమ్మా నాన్న ..."

"వాళ్ళు వెళ్ళింది గుడికి! నీ పెళ్లి గురించి కాదులే! అసలు విషయం నీ నోటినుండి వినాలని అలా చెప్పేను."

"ఓహ్ నానమ్మా!" అంటూ రిలీఫ్‌గా నవ్వేడు విశ్వా.

✦✦✦

పాలగ్లాసుతో శోభనంగది లోపలికి అడుగు బెట్టిన శ్రీమతైన కుమారిని సుకుమారంగా హత్తుకున్నాడు విశ్వా.

"అబ్బా! ఉండండీ..."అంటూ భర్త చేతుల్లో నుండి విడివడి మంచంపై కూర్చుంది కుమారి.

"అవునూ... మీ అమ్మా నాన్నలను ఎలా ఒప్పించారో ఇప్పటికైనా చెప్పండి..." కుతూ హలంగా అడిగింది శ్రీమతి కుమారి.

"అదా! తరువాత చెప్తాలే... అంతకన్నా ముందు..." అంటూ కౌగిలించుకోబోయాడు ఆత్రంగా విశ్వా!

"ఊహూ!" అంటూ చేతులు అడ్డు పెట్టి, విషయం చెప్తేనే అన్నట్టుగా సైగ చేసింది కుమారి.

"ఏముందీ! నిన్ను చూసిన తర్వాత, నేను ప్రతీ సంబంధం తప్పిస్తూ పోతుంటే... విషయం తెలుసుకున్న నానమ్మ మా నాన్నకు ఇలా చెప్పింది..." అంటూ ఆగేడు విశ్వా.

"ఏం చెప్పేరు ఆవిడ?" కుతూహలం పెరిగిపోయింది కుమారికి.

"ఒరేయ్ లింగం!... నువ్వు నీ చాదస్తం చూస్తూ ఉంటే నాకు ఆ పిలకా వాళ్ళు గుర్తొ స్తున్నారు రా!" అంది.

"ఏ పిలకా వాళ్ళే అమ్మా?"

"అదేరా... నీ కొడుక్కి చూసిన మొదటి సంబంధం! వాళ్ళకి కూడా ఇవే పట్టింపులూ, చాదస్తాలూను... నాకెలా తెలుసా అను కుంటున్నావా? నువ్వు పుట్టిన ఆరేళ్లకు మీ నాన్నకు ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయితేను ఆ పిలకా వాళ్ల పక్కనే అద్దెకు దిగేము. చాద స్తాలు పడలేక వేరే ఇంటికి మారిపోయేము!" అని ఓ కట్టుకథ చెప్పిందట మా నాన్నకు.. అంతే! వెంటనే మా నాన్నకు అనిపించిం దట... మనకు తగ్గ సంబంధం ఈ పిలకా వారి అమ్మాయే అని!" అంటూ అల్లుకు పోయాడు విశ్వా.

బహుమతి పొందిన




ప్రత్యేక బహుమతి పొందిన కథ



# పల్లెటూరి పెళ్ళాం

దివాకర్ల పద్మావతి, 9040499919

**బెం**గుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వెలగబెడుతున్న లక్షలాదిమందిలో ఒకడైన విష్ణుమూర్తి పట్నం అమ్మాయి వద్దని, పల్లెటూరి మొద్దైతేనే ముద్దు అని కావాలని మహాలక్ష్మిని పెళ్ళిచేసుకున్నాడు.

అలా డిసైడ్ అవడానికి అతని కారణాలు అతనికున్నాయి.

కొన్ని పెళ్ళిచూపులు చూసిన అనంతరం విష్ణుమూర్తి పట్నం అమ్మాయిలు, చదువుకొని ఉద్యోగం చేస్తున్న అమ్మాయిలకైతే తలతిక్క ఎక్కువని ఓ అభిప్రాయానికి వచ్చాడు. పల్లెటూరి పిల్ల అయితే తను చెప్పినట్లు వింటుంది... తన చెప్పుచేతుల్లో ఉంటుంది అని ఓ నమ్మకంకూడా బలపడిందతనికి. అయితే పల్లెటూరి సంబంధం దొరకడం కూడా అంత ఈజీ కాదని త్వరలోనే అనుభవానికి వచ్చింది.

చివరికి చిన్ననాటి స్నేహితుడైన చిదంబరంకి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. అలా చిదంబరంకి చెల్లెలు వరస అయిన మహాలక్ష్మితో విష్ణుమూర్తి పెళ్ళి కుదిరింది.

తొలిచూపులోనే పదహారణాల పల్లెపడుచైన... సారీ వంద నయాపైసలైన (అణాలు వాడుకలో లేవుకదా మరి) మహాలక్ష్మి విష్ణుమూర్తికి తెగ నచ్చేసింది. పేర్లు కూడా బలేగా కలిసాయని, ఈడూ జోడూ బాగా కుదిరాయని (ఇద్దరివీ బాటా చెప్పులే మరి!) ఇరుపక్కల పెద్దలు సంతోషంగా ఒప్పుకున్నారు.

పుట్టింటిమీద పట్టెడు బెంగున్నా బెంగుళూరులో కొత్త కాపురం అంటే మహాలక్ష్మి ఒళ్ళుపులకరించింది.

మరింకేం!... నెల తిరక్కముందే బాజాభజంత్రీలు మోగాయి.

మహాలక్ష్మి మెళ్ళో తాళికట్టి విష్ణుమూర్తి ఈరోజుల్లో ప్రత్యేక హోదాకన్నా అతి దుర్లభమైన భర్త హోదా దక్కించుకున్నాడు.


మహాలక్ష్మి ఆ రోజు ఉదయమే భర్తతో కాపురానికి వచ్చింది.

ఇద్దరూ ట్రైన్‌దిగి ఇంట్లో ప్రవేశించారు.

విష్ణుమూర్తి చెప్పులు విప్పగానే చెప్పులు చేతుల్లోకి తీసుకుంది మహాలక్ష్మి.

అదిచూసి ఆశ్చర్యపోయి- "అదేంటి?... చెప్పులు చేతుల్లోకి తీసుకున్నావు?" అని అడిగాడు విష్ణుమూర్తి.

"మా అమ్మమ్మ చెప్పిందండీ, పెళ్ళవగానే భర్తని చెప్పుచేతల్లో పెట్టుకోవాలని!" అని అమాయకంగా జవాబిచ్చిన మహాలక్ష్మివైపు మురిపెంగా చూసాడు అతను.



ఆమె అమాయకత్వంపైన ఏమైనా అనుమానాలుంట ఈ మాటలతో పటాపంచలైపోయాయి విష్ణుమూర్తికి.

సెలవులు లేకపోవడంతో ఆదరాబాదరాగా ఆఫీసుకి బయలుదేరాడు. ఈ లోపున కొత్తపెళ్ళికూతురికి ఇబ్బంది అవుతుందని జొమాటోలో పిజ్జాకి ఆర్డరిచ్చాడు. అది వచ్చేలోగానే మహాలక్ష్మికి వెళ్ళొస్తానని చెప్పి... అఫీసుకి వెళ్ళిపోయాడు.

సాయంకాలం తొందరగా పని తెములుకొని ఇంటికి వచ్చిన విష్ణుమూర్తికి ముద్దబంతిపువ్వులా తయారై... మహాలక్ష్మి ఎదురొచ్చింది. ఆమెలో పల్లెపడుచు అందం తొణకిసలాడుతోంది... తను పల్లెటూరి పిల్లని కావాలని పెళ్ళిచేసుకున్నందుకు చాలా సంతోషించాడు.

ఆమె అందించిన కాఫీ అమృతంలా తోచింది అందులో పంచదార లేకపోయినా. ఆమెకూడా కాఫీ కప్పు నోటివద్ద పెట్టుకొని...

"అయ్యయ్యో! కాఫీలో పంచదార వెయ్యడం మరిచానండీ!

అయినా మీరెలా తాగేసారు?" అందామె ఆశ్చర్యపోతూ.

అప్పుడుగాని విష్ణుమూర్తికి తను పంచదార లేని చేదుకాఫీ తాగేనన్న విషయం తెలియ లేదు.

తను తెచ్చిన స్వీట్స్, మల్లెపూలు మహా లక్ష్మికిచ్చి బాత్‌రూంకి వెళ్ళాడు స్నానంచేసి ఫ్రెష్ అవడానికి. స్నానం చేసి బట్టలు మార్చు కోవడానికి అల్మరా వద్దకు వెళ్ళేసరికి సగానికి సగం ఖాళీగా ఉంది. చూసేసరికి తన జీన్స్ ఒక్కటి కూడా కనపడలేదు.

"ఇక్కడ నా జీన్ పేంట్స్ ఉండాలి, ఎక్కడ పెట్టావు?" భార్యని పిలిచి అడిగాడు.

"ఓహ్! అవా!... అన్నీ చిరుగులు పట్టి ఉన్నాయి. జల్లేద్దామనుకుంటుంటే... స్టీల్ సామాన్లువాడు వీధిలోకి వచ్చాడు. వాడికి అవన్నీ అంటగట్టేను... పాపం పిచ్చివాడులా ఉన్నాడండీ! ఆ చిరుగులు మాసికలు ఉన్న బట్టలు ఆనందంగా పుచ్చుకొని ఎక్కువ స్టీల్ సామన్లు ఇచ్చాడు... ఇంట్లో ఎలాగూ సరైన వస్తువులు లేవు... ఇవాళో రేపో కొనుక్కోవల సిందే కదా అని అన్నీ ఇచ్చేసాను!" అందామె అమయకంగా మొహంపెట్టి.

ఆమె మాటలు విన్న విష్ణుమూర్తికి మతి పోయింది.

"అవన్నీ చిరుగుల ప్యాంటులు కావు మహాలక్ష్మీ! టోర్న్‌జీన్స్ అని కొత్త ఫాషన్." వివరించి చెప్పాడు తలపట్టుకొని.


"చిరిగిన బట్టలు కట్టుకోవడం ఫ్యాషన్ ఏమిటండీ విడ్డూరం కాకపోతే? బజారుకెళ్ళి మంచివి కొందాం లెండి!..." అందామె మరింత అమాయకంగా మొహం పెట్టి.

తనెంతో ముచ్చటపడి కొన్నుక్కున్న బట్ట లన్నీ స్టీల్ సామాన్లవాడి పరం చేసినా మహా లక్ష్మి అమాయకమైన మొహం చూసి ఏం అనలేకపోయాడు.

"పద!... బజారుకెళ్ళి ఇంటికి కావలసిన సామాన్లు పట్టుకు వద్దాం! అన్నట్లు ఉదయం నేను తెప్పించిన పిజ్జా తీసుకురా! తినేసి వెళ్దాం!" అన్నాడు సోఫాలో కూర్చుంటూ.

"పిజ్జా ఏమిటండీ?" అని అడిగిందామె ఆశ్చర్యంగా మొహంపెట్టి.

## పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు




"ఆఫీసుకు వెళ్తూ నేను ఆర్డరిచ్చాను, నీకు ఇచ్చుండాలే!" అన్నాడు.

"అదేమిటో నాకు తెలియదు కాని... మీరు వెళ్ళిన పావుగంట తర్వాత ఎవడో అబ్బాయి వచ్చి ఓ పెట్టి ఇచ్చాడు. అందులో ఏదో మా అమ్మమ్మ చేసే దిబ్బరొట్టిలాంటిది ఉండే దండీ..." అందామె.

'అమ్మయ్య! ఇప్పటికైనా తెలిసింది!' అని అనుకొని... "దాన్నే పిజ్జా అంటారు! ఇంకేం తీసుకురా! ఇంతకీ ఆ దిబ్బరొట్టి అదే...పిజ్జా నువ్వు తినలేదా?" అని అడిగాడు.

"నాకు చిన్నప్పటి నుండీ దిబ్బరొట్టి అంటే పరమరోతండీ! అందుకే మీరు వెళ్ళిన తర్వాత పనిమనిషి వస్తే ఇచ్చేసాను." అందామె.

'అయ్యో! బంగారంలాంటి పిజ్జా పని మనిషి పరం చేసావా?' పైకి అంటే ఆమె నొచ్చు కుంటుందని... "అయితే మధ్యహ్నం ఏం తిన్నావు?" అని అడిగాడు.

"ఫ్రిజ్‌లో కూరలేవీ లేవండీ, ఉన్న ఒక్క కోబీపువ్వు ఆకుపచ్చగా మారిపోయి పాడయి పోయిందండీ...అందుకే ఉప్మా చేసుకు తిన్నా నండీ." అందామె మరింత అమయాకంగా మొహంపెట్టి.

'ఒసే మొద్దూ! కోబిపువ్వు పాడైపోవడం కాదే.అది బ్రొకొలి! దాని రంగే అంత! ' అన బోయి భార్య హర్టౌతుందని మరేం అనలేదు.

మొదటిసారిగా పల్లెటూరిమొద్దును పెళ్ళి చేసుకున్నానా అని మధనపడ్డాడు.

ఆ తర్వాత ఇద్దరూ వీధిలోకి బయలు దేరారు... ఆమె అన్నీ వింతగా చూసి అడుగు తుంటే, అన్నీ వివరించి చెప్పాడు. అయితే మహాలక్ష్మితో కొన్ని చోట్ల చిక్కొచ్చి పడింది. ఎస్కలేటర్ ఎక్కనంటోంది...లిఫ్ట్ అంటే భయ మంటోంది... ఎలాగోలా మొత్తానికి పెద్దపెద్ద మాల్స్‌లో మార్కెటింగ్ చేసుకున్నాక ఇద్దరూ హోటల్లో భోజనం చేసి ఇంటికి తిరిగి వచ్చారు.

ఆ రాత్రి, నేరకపోయి పల్లెటూరి పిల్లని చేసు కొని తప్పుచేసానా... అని ఒకటే మధన పడసాగాడు విష్ణుమూర్తి. 'ఈమెని ఎలా తన దారిలోకి తెచ్చుకోవాలో?' అని ఆలోచించ సాగాడు.

అతని అవస్థ, వాలకం గమనించిన మహా లక్ష్మి మనసులోనే ముసిముసి నువ్వుకుంది.

'మా బాగా అయింది, లేకపోతే పల్లెటూరి గబ్బిలాయిని చేసుకుందామనుకుంటాడా! భలేగా బోల్తా పడ్డాడు బుజ్జి నాయన! తను కూడా ఎంబిఏ చేసిందని తెలియదు పాపం! చిదంబరం అన్నయ్య చెప్పడంవల్ల ఇంత వరకూ నాటకం మంచి రక్తి కట్టింది. లేక పోతే పిజ్జా అంటే నాకేమిటో తెలియదా!.. పైగా అదంటే చచ్చేంత ఇష్టం. అందుకే మొత్తం లాగించేసా!... ఇక ఎప్పుడు ఈ నాట కానికి స్వస్థి చెప్పాలో ఆలోచించాలి." అటు తిరిగి ఆలోచిస్తూ పడుకున్న విష్ణుమూర్తివైపు జాలిగా చూసి అనుకుంది మహాలక్ష్మి.

## బహుమతి పొందిన




ప్రత్యేక బహుమతి పొందిన కథ



# సరికొత్త సంసారం

బట్టేపాటి జైదాస్, 9492578581.

**"య్యా....క్!** థూ! తుప్... తుపుక్... తుపుక్..." మంటూ ఉమ్మేసి... "ఓ..క్.. ఓ..క్.." మంటూ వాంతివస్తున్న వాడిలా వాష్‌బేసిన్ దగ్గరకు పరుగులు తీసేడు... 'బ్యాంక్‌బాబు.'

ఏమయిందో అర్థంగాక బిక్కమొహం వేసి, భయంతో బిర్ర బిగుసుకుపోయింది బేబమ్మ.

కొత్తగా పెళ్లయి, సరికొత్తగా సంసారం సాగిద్దామని సరసమాడితే ఈ ఉపద్రవం ఏమిటో ఊహకందకుండా వుందామెకు.

'బంగారుబాబు'కు బ్యాంక్‌లో ఉద్యోగం వచ్చి 'బ్యాంక్ బాబు'గా మారడంతో భారం తీర్చేసుకుందామని బంగారు బొమ్మలాంటి బేబమ్మతో పెళ్ళి చేసేశారు పేరెంట్స్.

కానీ బాబు, బేబమ్మలు భార్యాభర్తలైన రోజునుంచే సంసారంలో 'సుఖ'దుఃఖాలు 'షురూ' అయినై.

'బంగారు బాబు' పేరుకు మించినట్టు'గానే కల్తీలేని బంగారంలాంటోడే. కానీ విచిత్రంగా ఫస్ట్ నైట్ నుంచే అర్ధాంగిని అంటరానిదానిలా చూస్తూ... ముద్దు పెట్టబోతే... 'మూతి కడుక్కున్నావా?' ముద్ద పెట్టబోతే... 'చేయి కడుక్కున్నావా?' అంటూ నెట్టేస్తూ, ఆమడ దూరం పెట్టేస్తున్నాడు.

దాంతో 'కార్యం' కాస్తా 'కష్టాల కొలిమిలా' కాలుతోందే కానీ ఎన్ని రాత్రులు తెల్లారినా, చల్లారి చావడం లేదు.

పోనీ 'అధరాల అమృతం' రుచి చూపిస్తే చంచలమేమైనా వస్తుందేమో చూద్దామని... బోల్డ్ బేబమ్మ బుగ్గమీదన్నా ముద్దు పెట్టమని మారాం చేసింది. ముద్దెట్టెలోగా గబుక్కున ఇటుతిరిగి– 'లిప్ లాక్' చేసేసింది... కానీ బ్యాంక్‌బాబు చంచలించాల్సింది పోయి... చీత్కరించుకుంటూ ఆమెతో పాటే అధరామృతాన్ని కూడా అవతల పో(తో)సేశాడు. అంతటితో ఆగకుండా ఇదిగో ఇలా ఆగమాగం చేస్తూ, ఆగమేఘాలమీద బాత్రూమ్ లోదూరి సోపెట్టి మూతి మొత్తం తోలూడేలా తోమేస్తున్నాడు.


పాపం 'పసిడి బాబు'కి 'ఓసిడి'వుందని బేబమ్మకు తెలీదు... బేబమ్మకి 'పిసివోడి' ఉందని బ్యాంక్ బాబుకీ తెలీదు.

'పిసిఓడి'వల్ల పిల్లలుపుట్టడం కష్టమనీ... పెళ్లికాగానే ప్రెగ్నెన్సీ వచ్చేలా చూసుకోమని పెళ్లికి ముందే డాక్టర్ చెప్పడంవల్లే తొందర పడుతోంది... దొందూ దొందే! ఒకరి గురించొకరు తెలుసుకోకుండా ఒక్కటైపోయారు... ఆనక అవస్థలు అనుభవిస్తున్నారు... ఇక చేసేదేం లేక... 'ఇద్దరం హాస్పిటల్ కెళ్ళి చూపించుకుందాం' రమ్మంది బేబమ్మ.

కానీ అందరికీ తెలిస్తే అవమానమని డాక్టర్ పేరు చెప్పినప్పుడల్లా 'సమరం'కు సిద్ధమైపోతున్నాడు బ్యాంక్ బాబు.

ఇవన్నీ తట్టుకోలేక బేబమ్మ ఏడుస్తుంటే– "ఏడ్వకే నా బంగారు బేబీ! ముచ్చటగా మూడునెల్లకే ముద్దులు మూటగట్టే కొడుకును పుట్టిస్తాను!" అంటూ ఓదారుస్తున్నాడు.

"నన్ను దగ్గరకు రానీయవు. నువ్వు డాక్టర్ దగ్గరకూ రావు. ఇక పిల్లలెలా పుడతార్రా పసలేని పతిదేవా?" అని అంటే...



"ముందు పిల్లలు పుట్టనివ్వవే... నేనేంటో నా 'ప(స)వరేంటో నీకే తెలుస్తుంది" అంటూ నస పెడుతున్నాడు.

ఇక ఇలా కాదనుకున్న బేబమ్మ భర్తను బతిమాలి, బామాలి, బెదిరించి చివరికెలాగో సీక్రెట్‌గా లాక్కెళ్ళగలిగింది హాస్పిటల్‌కి.

కేసు చూసి... డాక్టరుగారు కూడా స్టన్న య్యేరు. రాష్ట్రమంతా పేరున్న ఆయనక్కూడా ఇదో సరికొత్తటైపట." ఇలాంటి బంగారు కొండలు 'ఈ'కాలంలో కూడా ఉన్నారా!" అంటూ నోరేళ్ళబెట్టేరాయన.

అందరూ 'చిన్నవయసులోనే చిలిపి తనం పేరుతో 'తులిపి' పనులు చేస్తూ... 'చిక్కులు' తెచ్చుకుని, చిట్టచివరగా ఆయన దగ్గరకొచ్చే వాళ్లేనట. పక్కనే ఉన్న నర్సు కూడా ముసి ముసిగా నవ్వింది 'బాబు'ని చూసి.

అంతే! ఎక్కడలేని 'షేమ్' ఫీలయి... అట్నుంచి అటే జంపయిపోయాడు!


'ఇక చచ్చినా హాస్పిటల్ మొహం చూడ నని' మొండి కేశాడు.

దాంతో సమస్య మళ్ళీ మొదటికొచ్చింది.

ఇక తన సమస్యను తానే తెలివిగా పరిష్క రించుకోక తప్పదనుకుంది బేబమ్మ. భర్తను బాగుచేసుకోవడం భార్యగా తన బాధ్యతను కుంది. పట్టుబట్టి నెట్టంతా నెమరేసి, నైపుణ్యా లెన్నో నేర్చేసుకుని, చివరకో చిన్న చిట్కా చేజిక్కించుకుంది.

✦✦✦

## పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు




"అబ్బబ్బా... వదలండి! సెలవుపూట మీకేం పనీ, పాటా?... నన్నూ పనిచేసుకో నివ్వరు. ఇదెక్కడి యావండి మీకు... పోండ వతలకి!" అంటూ మొగుడ్నిముద్దు ముద్దుగా మందలించింది బేబమ్మ.

ఆమె పన్నిన పన్నాగం ఫలించడంతో... బేబమ్మను అస్సలు వదలడంలేదు బంగారు బాబు. ఆ ఓసీడీ, డ్రస్సు, అడ్రస్సూ రెండూ లేకుండా పోవడంతో, పాప పుట్టాక కూడా అదే హుషారుతో ఉడుకెత్తిపోతున్నాడు.

తను చేసిన 'తుంటరి'పని గుర్తొచ్చి తనలో తానే ముసిముసిగా నవ్వుకుంది బేబమ్మ.

మానసిక సమస్యల్లో మనసును ఒకదాని మీద నుంచి మరొకదానిమీదకు మళ్లిస్తే మొదటిది సమస్యకాబోద'ని తెలియడంతో బేబమ్మ ఓ 'చిలిపిచిట్కా'తో చెక్ పెట్టేసింది.

బంగారుబాబు బుద్ధిని బురిడీ కొట్టించి, 'అరటిపండులో ఓ వయాగ్రా' పెట్టి మింగిం చేసింది. ఆపైన పిచ్చిగా, రెచ్చగొట్టి మైండ్‌ను మైమరపించేయడంతో అలవాట్లన్నీ ఆద మరిచిపోయి అమాంతం విజృంభించేశాడు.

'ఆ'సమస్య తీరినా ఆగిపోలేదామె. అసలు 'ఓసిడి' ఊసే లేకుండా ఊడ్చి పారేయాలని ప్లానేసింది.

బ్యాంక్ పనిలో వున్నపుడు హ్యాండ్ వాష్ కుదరదు కాబట్టి రోజూ ఇంటికి రాగానే బాబు అలవాటుగా వాష్ చేసుకోబోయే టైంకి వాష్ బేసిన్ ట్యాప్‌లో నీళ్లు రాకుండా కింది నాబ్ తిప్పి, ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీళ్లు లేవని మోటార్ వేయమని పురమాయించ సాగింది. ఆ తర్వాత కూడా హ్యాండ్‌వాష్ కోసం వెళ్లబోయినపుడల్లా- "అమ్మో!... అయ్యో! ఏ ఇదేమి కడుపునొప్పిరో... దేవు డోయ్! అబ్బా... అమ్మా... ఇదిగో ఇక్కడ... అక్కడ... అంటూ రోజుకో రకంగా నటిస్తూ, బాబు చెయ్యిపట్టి చూపిస్తూ, బులిపిస్తూ, డైవర్టు చేసేస్తూ వచ్చింది. ఏదైనా క్రమం తప్పకుండా మూడు వారాలపాటు చేస్తే అలవాటుగా మారుతుంది గనక... అబ్బాయి గారి అ(తి)పరిశుభ్రతకు అడ్డుకట్ట పడి పోయింది. అలా ఆ భార్యాభర్తల సరికొత్త సంసారం సుఖవంతమైంది.

## పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు



బహుమతి పొందిన




ప్రత్యేక బహుమతి పొందిన కథ



# సౌందర్యోపాసన

కోనే నాగ వెంకట ఆంజనేయులు,
9290660220

**అ**ప్పటికి గంట నుంచీ భార్య సౌందర్య కోసం వెతుక్కుంటున్నాడు... ఆమె భర్త శశాంక్.

ఇదిగో మాస్టారూ... ఆగండాగండి... కుప్పించి, లంఘించి... ఎక్కడికా పరుగు- సీతని వెతకడంలో శ్రీరాముడికి సాయం చేసిన హనుమంతుడిలా - అతనికి సాయం చెయ్యడానికేగా! కాస్త మీ గుర్రాన్ని... కాదు... కాదు... మీ కాళ్ళని కట్టేయండి సారూ!

ఆవిడ పోరగా పోరగా ఈ ఆదివారం ఎగ్జిబిషన్‌కి తీసుకు వచ్చాడు శశాంక్. గ్రౌండ్ నిండా కిక్కిరిసిన జనాలు... అనేక రకాల చీరల, నగల, తినుబండారాల దుకాణాలు కవ్విస్తూ, నోరూరిస్తుంటే భార్య వెంటే భయ పడుతూ... పడుతూ ఫాలో అవుతున్నాడు జేబులోని పర్సుని తడుముకుంటూ.

సడన్‌గా చీరల దుకాణ సముదాయం దగ్గర మిస్సయిందా మిసెస్.

ఏ షాపులోనో దూరి ఉంటుందని... ఊహించాడు గానీ ఏ షాపులో దూరిందో ఎలా కనిపెట్టడం?

ప్రతీ షాపూ గాలించి జల్లెడ పట్టేడు. ఎంత వెతికినా ఆమె జాడ కాదు కదా కనీసం ఆమె జడ కూడా కనిపించలేదు. సరే...ఆమె ఫోన్‌కి రింగ్ చేద్దామన్నా... ఈ జన సందోహంలో ఫోన్ చోరీకి గురి కావచ్చునేమో అన్న ముందస్తు జాగ్రత్తతో తనే ఫోన్ తీసుకు రావద్దనేశాడు.

కాళ్ళు నొప్పులు పెడుతుండడంతో అలసి పోయి ఓ ఐస్‌క్రీమ్ బండి దగ్గర నిలబడి పోయాడు శశాంక్.


ఐస్‌క్రీమ్ వాడు గబుక్కున ఓ పెద్ద కోన్ తీసి చల్లని ఐస్ క్రీమ్ నింపబోతుంటే వద్దని గసిరేడు.

చుట్టూ కలయ జూస్తుంటే ఓ చీరల దుకాణం బయట గులాబీ రంగు చీరలో సౌందర్యంతో మెరిసిపోతూ ఆమె. ప్రాణం లేచి వచ్చి అటు వైపు దూకేడు శశాంక్.

"హమ్మయ్యా యిక్కడున్నావా! ఎంతసేపటి నుంచీ వెతుకుతున్నానో తెలుసా! అలా చెప్పా పెట్టకుండా ఏదో షాపులో దూరేస్తే ఎక్కడని వెతకనమ్మా నీ కోసం?" చిరుకోపం ప్రదర్శిస్తూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు శశాంక్.

"ఏయ్ మిస్టర్ ఎవరు నువ్వు?" ఆమె గద్దిస్తూ అడిగే సరికి బిత్తరపోవడం శశాంక్ వంతయింది.

తెల్లబోతూ... ఆమె వైపు చూస్తూ- "అదేమిటి... సౌందర్యా? నేను... నీ భర్త శశాంక్‌ని. ఈ జనంలో నన్ను గుర్తు పట్టలేక పోతున్నావా ఏంటి?... ఇదిగో



నా ఆధార్ కార్డ్?" జేబులోంచి తీసి చూపిస్తూ అన్నాడు అయోమయంగా.

"నా పేరు సౌందర్య కాదు...ఉపాసన! నేనేం నీ పెళ్ళాన్ని కాదు!.. వదులు నా చెయ్యి!" అందామె చెయ్యి విడిపించుకోవ డానికి ప్రయత్నిస్తూ.

"ఇంతలోనే పేరు కూడా మార్చేసు కున్నావా? అంత కోపం ఎందుకు డియర్? సరే! నీకు యిష్టమైన చీరే కొంటానులే పద!" అన్నాడు ఆమె చెయ్యి వదలకుండా.

"ఏయ్ మిస్టర్! ఏమిటీ దౌర్జన్యం? చెయ్యి వదులుతావా లేకపోతే పోలీస్ కంప్లైంట్ యివ్వమంటావా!" కోపంగా అందామె.

"ఇంకా నీ కోపం తగ్గలేదా బంగారం?" లాలనగా అన్నాడు శశాంక్.

ఏదో మొగుడూ పెళ్లాల గొడవ... మన కెందుకులే అని అందరూ వాళ్ల వైపు ఓ చూపు మాత్రం విసిరి ఎవరి దారిన వాళ్ళు హడా విడిగా సాగిపోతున్నారు.


ఆమె సౌందర్యానికి ముగ్ధులైన కొందరు కుర్రాళ్ళు ఆమెను చూపులతో జుర్రేస్తుండ డంతో శశాంక్ వాళ్ళను కేకలేసి తరిమేశాడు.

ఆమె అతని చేతిలోంచి చెయ్యి విడిపించు కోవడానికి ప్రయత్నం చేస్తున్నంతలో... అంత దూరం నుంచి పరుగు పరుగున అక్కడికి వచ్చిందో నల్ల పొణ్ణు.

వచ్చీ రావడంతోనే "ఎవరీ అమ్మాయి?" రౌద్రంగా గర్జిస్తూ అడిగింది శశాంక్‌ని.

"హమ్మయ్యా వచ్చేశావా! ఎక్కడికి వెళ్లి పోయావు? ఎక్కడున్నావని వెతకను నీ కోసం

**పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు**




ఈ జన సముద్రంలో?" కోపంగా అన్నాడు శశాంక్.

"అది సరే గానీ... నేను కాసేపు కనిపిం చక పోయేసరికి ఎర్రగా బుర్రగా ఉందని ఈ అమ్మాయితో కనెక్ట్ అయిపోయావా?..." గద్దించింది.

"రామ...రామ..."

"మరైతే... ఈ అమ్మాయితో ఏమిటీ మీటింగు?"

"ఎందుకంటే...ఎందుకంటే..."


"చెప్పండి ఎందుకు ఆ నీళ్లు నమలడం?"

"యింక నీ కోసం వెదికే ఓపిక లేక!"

"ఊc...ఓపిక లేక పీడ వదిలిందనుకుని ఈ అమ్మాయిని యింటికి తీసుకెళ్లి పోదా మనుకున్నావా?"

"ఏంటీ!నన్నా?!" సౌందర్యంతో మెరిసి పోతున్న ఆ అమ్మాయి అడిగింది రోషంగా.

**పెళ్ళి కార్టూన్లు-సాధారాణ ప్రచురణలు**




"మేడమ్! మీరు కోప్పడకండి మేడమ్. అసలు సంగతేమిటంటే...." దేవరకొండ విజయ్‌లా ఆ అమ్మాయిని సముదాయిస్తూ అన్నాడు శశాంక్.

"వాట్ నాన్సెన్స్!"

"నాన్సెన్స్ కాదు మేడమ్... ఈమె నా భార్య సౌందర్య!.. సౌందర్యా ఈమె..." అంటూ వాళ్ళు యిద్దరినీ ఒకరినొకరికి పరిచయం చెయ్యబోయాడు శశాంక్.

"మరైతే యిందాకట్నుంచీ నేనే నీ పెళ్లాన్న యినట్లు ఎందుకంత సీన్ సృష్టించావ్?" కోపంగా అడిగిందా అమ్మాయి.

"ఏమీ అనుకోకండి మేడమ్! ఇంత జన సముద్రంలో నా భార్యని వెతకడం... గడ్డి మేటలో సూదిని వెతకడం లాంటిదే... అందు కని..."

"ఊc...అందుకని?"-సౌందర్య!

"అందుకని?" -సౌందర్యవతి!

"అందుకని... యింత అందంగా ఉన్న మీతో నేను మాట్లాడుతుంటే అది సహించలేక - ఉల్లిపాయ పకోడీ వాసన పసిగట్టిన ఎలక లాగా...మా ఆవిడ ఎక్కడున్నా పసిగట్టి చెంగు చెంగున యిక్కడికి పరిగెత్తుకు వస్తుందని తెలిసి మిమ్మల్ని యిబ్బంది పెట్టేను. క్షమిం చండి మేడమ్!" అన్నాడు శశాంక్ బేలగా.

సౌందర్యవతి ఫక్కున నవ్వడం...

సౌందర్య గుడ్లురమడం...

శశాంక్ బిక్కమొహం వెయ్యడం...

అన్నీ...ఒకేసారి జరిగేయి!!

**బహుమతి పొందిన**




ప్రత్యేక బహుమతి పొందిన కథ



# అల్లుడు అదుర్స్

కొత్తపల్లి రవి కుమార్, 9491804844

**"మా** అల్లుడు గురించి గొప్పగా చెప్పడం కాదు గానీ వదినా!... ఎంత బాగా వంట చేస్తాడనుకున్నావు? ఫార్చ్యూన్ ఇన్ ఫైవ్ స్టార్ హోటల్లో పెద్ద చెఫ్. పొద్దుట్నుంచీ ఎంతో కష్టపడి అక్కడ రకరకాల వంటలు చేసొస్తాడా... మళ్ళీ రాత్రికి ఇంట్లో తనే వంట చేస్తాడు. మా అమ్మాయి ఎంత వద్దని మొత్తుకున్నా అస్సలు వినడు. మేము వెళ్ళినా అంతే. అస్సలు ఏ పని చేయనివ్వడు. మమ్మల్ని దేవతల్లా చూసుకుంటాడు... ఇక మా వాడూ ఉన్నాడు ఆడంగి వెధవ... పెళ్ళాం కొంగు పట్టుకుని చుట్టూ తిరుగుతూ ఉంటాడు. మా కోడలికి వంట్లో బాగోలేనప్పుడో... తను ఇంట్లోకి రాకూడని రోజుల్లోనో వీడే వంట చేసి తగలడతాడు. ఒక్కసారి చేస్తే అస్తమానూ ఇలాగే చేయిస్తుందిరా అంటే వింటాడా చెవిటి మాలోకం...వాడి అత్తమామలతో కూడా అలాగే ఉంటాడు... ఎంతో అపురూపంగా చూసుకుంటాడు. కొంచెం అల్లుడి బెట్టు చూపాలిరా అన్నా అస్సలు వినడు" అని పక్కింటి పారిజాతంతో చెప్తోంది పంకజం.

"సరిపోయింది సంబరం!... మా వాడూ అంతే! వద్దురా అంటే వాడి అత్తా మామ చంకలో దూరతాడు. ఎన్ని చెప్పినా వినడు. సరికదా మాక్కూడా క్లాసు పీకుతాడు. మీక్కూడా అమ్మాయుంటే తెలిసేదని రెట్టిస్తాడు గాడిద. వీళ్ళకి ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు వదినా!" అని అంటోంది పారిజాతం.

"ఏమేయ్! ఆ పొయ్యి మీద ఏదో పెట్టావు. అది మాడి చస్తోంది. వచ్చి చూడు!" మొగుడి పిలుపు విని– "సరే వదినా! మిగతా విషయాలు సాయంత్రం మాట్లాడుకుందాం. ఏమైనా తేడా వస్తే ఆయన అగ్గి మీద గుగ్గిలం అవుతారు!" అని లోపలికి వెళ్ళిపోయింది పంకజం.

"అబ్బబ్బ! కాసేపు మనశ్శాంతిగా కష్టాలు కూడా చెప్పుకోనివ్వరు. మీరు, మీ కంగారు!" అని మొగుడు ముకుందాన్ని ఆడిపోసు




కుంటోంది పంకజం, ఇంట్లోకి వస్తూనే.

"రోజంతా కష్టాలు చెప్పుకుంటూనే ఉంటారు కదే! గంటలు, గంటలు ఆ గోడల మీద నుండి మాట్లాడుతూనే ఉంటారుగా. మీరు జార్లబడి, జార్లబడీ ఆ గోడలు కూడా అరిగి పోతున్నాయి." అని అన్నాడు ముకుందం.

"అనండి! అనండి. మీరేమన్నా పడి ఉండడానికి నేనొక్కదాన్ని ఉన్నాను కదా! ఏదో ఆ పారిజాతం వాళ్ళబ్బాయి గురించి చెప్తోంటే, నేను కూడా మన చవట గురించి చెప్తున్నాను. అలాగే మన అల్లుడి గొప్పతనం కూడా చెప్తున్నాను. అల్లుడంటే గుర్తుకొచ్చింది. మన అల్లుడు ఎంత పని చేస్తాడు? మీరూ ఉన్నారు. కూర మాడినప్పుడు కనీసం పొయ్యి సిమ్‌లో పెట్టాలని కూడా తెలియదు." అని చెప్పుకొస్తోంది పంకజం.

టాపిక్ తనవైపు తిరిగేటప్పటికి పెళ్ళాంతో మనకెందుకు వచ్చిన తంటా అని పేపర్లో ముఖం పెట్టాడు ముకుందం.

✦✦✦

"పొద్దున్న మా అమ్మ ఫోన్ చేసింది. ఈ సారి పండక్కి పది రోజులు ముందుగానే రమ్మంది. అల్లుడి గారితో మరీ మరీ చెప్పమందండి !" అని బిర్యానీ చేస్తున్న రాజబాబుతో అంది భ్రమరాంబ.

"నువ్వు బాగానే చెప్తావు భ్రమరం. కానీ నాకు లీవ్ దొరకద్దూ... అయినా మీ ఊరు రావాలంటే నాకు చాలా సిగ్గుగా ఉంది. లాస్ట్ ఇయర్ ఇలాగే పండక్కి పిలిచి ఏం చేసింది మీ అమ్మ?... చుట్టాలందరినీ పిలిచి తిండి ఎగ్జిబిషన్ పెట్టింది... అందరూ వాళ్ళకు నచ్చిన రకరకాల పిండి వంటలు చేయించుకుని పీకల దాకా తిన్నారు. అందరికీ అడిగినవన్నీ చేసేటప్పటికి నాకు మాత్రం నడుం నర్తనశాల అయిపోయింది. అయ్యబాబోయ్! అది తల్చుకుంటేనే నా మీద నాకే విపరీతమైన సింపతీ వచ్చేస్తోంది. ఈసారికి నన్నొదిలేయ్యవే భ్రమరం!" అని తన భార్య చేతులు పట్టుకుని బతిమిలాడాడు రాజబాబు.

"ఈ సారి పండక్కి చుట్టాలెవ్వరినీ పిలవట్లేదని అమ్మ చెప్పింది. అయినా అదేంటండి అలా అంటారు?... మన గొప్పతనం మనం చెప్పుకోకూడదు. అవతల వాళ్ళు చెప్తేనే మన గొప్పతనం కొండంతవుతుంది. ఏదో మీరు వంట బాగా చేస్తారని నలుగురితో మా అమ్మ

గొప్పగా చెప్పడం తప్పా! పండక్కి రమ్మని కూతురుని, అల్లుడిని ఆప్యాయంగా పిలిస్తే మీరు ఇలా అంటారా?" అని చిన్నగా ఏడుపు అస్త్రాన్ని ప్రయోగించింది భ్రమరాంబ.

పెళ్ళాం ఏడవడాన్ని చూసి ఓర్వలేక– "సరే భ్రమరం! దీనికే ఏడవాలా! ఏదో సరదాకి ఆట పట్టించడానికి అన్నానులే.వెళ్దాములే!" అని అభయం ఇచ్చాడు రాజబాబు.

✦✦✦

కూతురు, అల్లుడిని సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించింది పంకజం.

"ప్రయాణం బాగా జరిగిందా అల్లుడూ? బాగా అలసిపోయినట్టున్నారు. వేన్నీళ్ళతో స్నానం చేసి, అన్నం తిని హాయిగా పడు కోండి. వచ్చిన రోజే అవి చేస్తాను... ఇవి చేస్తాను... అని బలవంత పెట్టకు అల్లుడూ! రేపట్నించి చూద్దాంలే!..." అని మర్యాదగా చెప్పింది పంకజం.

అత్తగారు... ఇంత మర్యాదగా చెప్పిన తర్వాత ఏం మాట్లాడాలో తెలీక ఆ పూటకి అత్తగారు చేసిన వంట తిని పడుకున్నాడు.

✦✦✦

ఇంకా పండగ మూడు రోజులు ఉందనగా పంకజం ఉండే కాలనీ ప్రెసిడెంట్ పంకజం ఇంటికి వచ్చాడు.

"ఎలా ఉన్నారు బావగారూ? మా చెల్లెమ్మ లేదా?" అని కుశల ప్రశ్న వేసాడు ప్రెసిడెంట్.

"ఆ! బాగానే ఉన్నాను... అదిగో లోపల ఉంది వెళ్ళండి!" అని లోపలికి దారి చూపిం చాడు ముకుందం.

"ఎప్పుడూ గలగలా మాట్లాడే చెల్లెమ్మ మాట వినపడక పోయేటప్పటికి అనుమానం వచ్చింది. ఇంట్లో ఉందా లేదా అని!" అను కుంటూ లోపలికి వెళ్ళాడు ప్రెసిడెంట్.

"అన్నయ్య గారూ! ఎలా ఉన్నారు? ఏంటి ఈ రోజు మా ఇంటిని పావనం చేసారు?" అని అడిగింది పంకజం.

"ఏమీ లేదమ్మా! పండక్కి మన కాలనీలో వంటల పోటీలు పెడుతున్నాము... నువ్వు కూడా పార్టిసిపేట్ చేస్తావని చెప్దామని వచ్చాను. ఎంట్రీ ఫీజు వెయ్యి రూపాయలు!" అన్నాడు.

"ఎంత మంచి కబురు చెప్పారు అన్నయ్య గారు! మా అల్లుడు కూడా ఇక్కడే ఉన్నాడు. మా అల్లుడు పార్టిసిపేట్ చేస్తాడు. మా పేరు రాసేసుకోండి అన్నయ్యగారు!" అని అల్లుడి పేరు చెప్పి వెయ్యి రూపాయలు ఇచ్చింది పంకజం.

ప్రెసిడెంట్ వెళ్ళిపోయాక బెడ్‌రూం తలుపు లేసి భ్రమరాంబతో మాట్లాడాడు రాజబాబు.

"అసలేం అనుకుంటోందే మీ అమ్మ! నన్ను అడక్కుండానే నా పేరు వంటలపోటీకి ఇవ్వడ మేమిటే?.. అందరి ఆడాళ్ళ మధ్య నేను ఒక్క డినే మగాడ్ని. అసలు ఏమైనా అర్థమవు తోందా మీ అమ్మకి?" అడిగాడు రాజబాబు.

"హుష్! నెమ్మదిగా మాట్లాడండి. అమ్మ వింటే బాధపడుతుంది. మీ మీద ఎంత కాన్ఫిడెన్స్ లేకపోతే మిమ్మల్ని అడక్కుండా మీ పేరు ఇస్తుంది చెప్పండి. అయినా పోటీలో ఉండేది మీరొక్కరే మగాడు కాదుటలెండి. వంటొచ్చిన మగవాళ్ళు చాలా మంది ఉన్నా రుట. మీరంటే ఎంత అభిమానం అమ్మకి. మీకెప్పటికీ మా అమ్మ అర్థం కాదులెండి!" అని చిన్నగా ఏడుపు మొదలు పెట్టింది భ్రమరాంబ.

"అయ్యో! ఇప్పుడు నేను ఏమన్నానని ఏడుస్తున్నావు? ఊరుకో భ్రమరం, ఊరుకో! మీ అమ్మ గొప్పతనం తెలియక ఏదో మాట్లా డాను. నేను తప్పక ఈ పోటీల్లో పార్టిసిపేట్ చేస్తాను" అని అభయం ఇచ్చాడు రాజబాబు.

✦✦✦

ఒక ఫైవ్ స్టార్ హోటల్లో వంటల పోటీ మొదలయ్యింది. పేరు, పేరునా పార్టిసిపేట్స్ అందరినీ పోటీకి పిలుస్తున్నారు. అనసూ యమ్మ గారు, సీతగారు, తులసిగారు, మంగతాయారు గారు, ఆండాళ్ళమ్మగారు, శిరీషగారు ఇలా అందరు ఆడవాళ్ళను పిలి చిన తర్వాత చివరగా మనకెంతో ఇష్టమైన పంకజం అల్లుడుగారు రాజబాబుగారు అని మైక్‌లో అనౌన్స్‌మెంట్ చేసారు.

"ఛీ! నా ముఖం మీద కాకి రెట్టయ్య. నా జీవితంలో ఇలాంటి సిట్యుయేషన్ వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. ఇంతమంది ఆడ వాళ్ళ మధ్య నేనొక్కడినే మగ వెధవనా! ఏం చేస్తాం ఇంత వరకు వచ్చాక. మొండి కేస్తే అమ్మాకూతుళ్లు ఇద్దరూ నన్ను బలవంతంగా ఎత్తుకుని కూర్చోబెడతారు. దానికన్నా మనమే మర్యాదగా పార్టిసిపేట్ చేయడం బెటర్' అని మనసులో అనుకుంటూ బలికి ఆహుతయ్యే మేకలా పోటీకి వెళ్ళాడు. కానీ ఒక్కటి మాత్రం కచ్చితంగా మనసులో అనుకున్నాడు. అదేమి టంటే ఇప్పుడు కనుక ఏదో రకంగా వంటను పాడు చేసి ప్రైజ్ రాకపోతే ఇక జన్మలో తన అత్తగారు ఇలాంటి పోటీలకు ఒప్పుకోదని. వంట పాడుచేయాలని కృతనిశ్చయంతో పోటీలోకి అడుగు పెట్టాడు.

పోటీ ముగిసింది.

అందరి వంటలు రుచి చూసిన తర్వాత వాళ్ళల్లో వాళ్ళు గంట తర్జనభర్జనలు పడిన తర్వాత విజేతను ఎంపిక చేసారు పోటీ నిర్వహించిన జడ్జిలు. విజేతను మైక్‌లో అనౌన్స్ చేసారు–


"ఇంత రసవత్తరంగా సాగిన ఈ వంటల పోటీలలో అత్యద్భుతంగా వంటను తయారు చేసి మొదటి ప్రైజ్ ని గెలుచుకున్నవారు మన పంకజంగారి అల్లుడు రాజబాబుగారు... వేదిక మీదకు వచ్చి ప్రైజ్ తీసుకోవాల్సిం దిగా రాజబాబు గారిని కోరుతున్నాము!"

విజేతగా రాజబాబు పేరు వినబడగానే తల్లీ కూతుళ్ళ ముఖాలు వెయ్యి క్యాండిల్ బల్బుల లాగా వెలిగిపోయాయి. ఇక వాళ్ళ ఆనందానికి హద్దులు లేవు... అమాంతం ఇద్దరూ కలిసి రాజబాబుని పైకి ఎత్తేసారు. అక్కడున్న అందరి నోటమ్మటా– "పంకజం అల్లుడు అదుర్స్! పంకజం అల్లుడు అదుర్స్!!" అని ఒకటే అరుపులు.

'నేను కావాలని చెత్తగా వంట చేసినా నేనే గెలిచానా! చెత్తగా చేసిన నా వంటకే మొదటి ప్రైజ్ వచ్చిందంటే ఈ ఆడవాళ్ళు వీళ్ళ మొగు ళ్ళకి ఏమి వండి పెడుతున్నట్టు... అందుకే అందరూ రెస్టారెంట్‌ల మీద పడి పోతు న్నారు!' అని తనలో మాట్లాడుకుంటూ ఆలోచనలో పడ్డాడు.


"అల్లుడూ! ప్రైజ్ తీసుకో అల్లుడూ!" అన్న తన అత్తగారి అరుపు విని చేసేదేమీలేక ఏడవ లేక నవ్వుతూ ప్రైజ్ తీసుకున్నాడు.


# మహిళా సూపర్‌స్టార్ కార్టూనిస్టులు












లేడీస్ స్పెషల్

# మమకారం

కథల పోటీలో రూ.1000 బహుమతి పొందిన కథ



జ్యోతి సుంకరణం,
9848407315

**"ఓ అరటి పళ్ల గెల, ఇరవై కొబ్బరి బోండాలు, ఓ పది ప్లేట్ల ఇడ్లీ, ఓ డజను మశాలా దోసలు, ఇంకా ప్యాకెట్ల ప్యాకెట్లు చిప్సూ, బిస్కెట్లూ, మసాలా పల్లీలు, గోల్డు ఫింగర్లూ, గడ్డీ గాదరానూ... ఎంత తింటున్నాడు, మనిషేనా అసలూ... సెకండ్ హ్యాండ్ కారుకి అంత చెయ్యఖర్లేదే... అనవసర ఖర్చూ అంటే విన్నావా? దుర్గగుడీ, కారుకి పూజా అంటూ విజయవాడ తీసుకెళ్లావు...**

...పోనీ అంతటితో ఊరుకున్నావా? వద్దే మనకెందుకొచ్చిన గొడవే... అంటే పాపం, పాపం... అంటూ ఈ దారిని పోయే దరిద్రాన్ని ఎక్కించుకున్నావు, ఇప్పుడు తీరుతోందా సరదా..." కసిగా పళ్ళు పట పటలాడిస్తూ అన్నాడు పాషాణపు మనసున్న పాపారావు.

"అబ్బా!...ఊరుకోండీ వింటే బావుండదు, ఎన్నాళ్లయో ఇంట్లోంచి వచ్చేసి, తిండీ తిప్పల్లేక అల్లాడిపోయి ఉంటాడు... ఇప్పుడు తింటున్నాడు!" అంది జాలి హృదయం గల జలజ.

"బకాసురిడిలా తిని కుంభకర్ణుడిలా గుర్రు పెట్టి నిద్రపోతున్నాడు... వాడేమీ వినడ్లే! విన్నా... ఏమీ పర్వాలేదు!" అన్నాడు పాపారావు.



లేడీస్ స్పెషల్


"అబ్బా! తింటే తిన్నాడు లెద్దురూ, అస్తమానూ అనకండి ఆ మాట, దిష్టి తగులుతుందీ... పెళ్ళయి పదేళ్ళయినా పిల్లలే లేని మనకి ఓ పిల్లాడు లేని లోటు ఆ దుర్గమ్మ తల్లే తీర్చింది అనుకోండి... మనసు ప్రశాంతంగా ఉంటుంది" అంటూ భక్తి భావంతో కళ్ళు మూసుకుంది జలజ.

"వెర్రి పీనుగ లాగా ఉన్నావు! అనవసరంగా కొంపకొల్లేరయిపోతోందిరా దేవుడా అని నేనేడుస్తుంటే ఒక పక్క, పిల్లాడి లోటు తీరిందనుకోమంటావా?... ఒక్క పిల్లాడేమి ఖర్మ! ఓ వంద మంది పిల్లల లోటే తీర్చాడు మహానుభావుడు ఇక చాలు నాకు" అంటూ రుస రుస లాడాడు పాపారావు.

"పాపం! పెద్దాయన... మతిమరుపు మనిషీ, ఏదో ఆ విజయవాడలో అదృష్టం కొద్దీ మనకి కనిపించాడు. ఈయన కనిపించక ఎంత కంగారు పడుతున్నారో ఏవిటో పాపం వాళ్ళ వాళ్ళు, తీసుకెళ్లి వాళ్ళకి అప్పచెప్పేస్తే ఎంతో సంతోషిస్తారు! ఇంత మంచి కండిషన్‌లో ఉన్న కారుని వాళ్ళు మనకి ఎంత కారు చవకగా అమ్మేశారో... అప్పుడే మర్చి పోయారా?... మానవత్వం లేకపోతే పోయే కనీసం వాళ్ళు చేసిన ఆ సాయమైనా గుర్తుండద్దూ మీకు! తెలిసి తెలిసీ మతిమరపు మనిషిని అలా చూసీ చూడనట్లు ఎలా వదిలేస్తాం!..." అంటూ మెత్తగా చీవాట్లేసింది జలజ.

"ఇతనికి మతిమరుపు అనుకుంటే నీకు మతి లేనట్లే!... అన్ని కార్ల మధ్య ఈ కారుని చక్కగా గుర్తు పట్టాడు! అంతేనా వాళ్ళావిడ సరదా పడిందని రిటైర్‌మెంట్ డబ్బులతో దీనిని ఎంతకి కొన్నదీ ఎలా చెప్పుకొచ్చాడూ... మళ్ళీ వాళ్ళావిడతో కలిసి దీంట్లో ఎక్కడెక్కడికి వెళ్ళిందీ కథలల్లి మరీ వాయించేశాడు... స్వయంగా రోజూ తుడుచుకుంటూ దీన్ని ఎంతో అపురూపంగా చూసుకునేవాడ్నని చెప్పాడా లేదా?... పైగా బంగారం లాంటి దీన్ని అమ్మేసి కొత్తది కొందని వాళ్ళ కోడల్ని బండబూతులు తిట్టలేదూ... ఇన్నీ మాట్లాడి, ఈ కారు మీది కాదు మాది, నెల క్రితం మీ దగ్గర కొనేశాం అని నేను ఎన్నిసార్లు చెప్పినా అది మాత్రం ఏమీ బుర్రలోకి వెళ్లనట్లే... నటిస్తూ నిమిషానికోసారి ఈ కారు నాది... నాది అని నంగిరిగా అంటున్నాడు చూడు అప్పుడే నాకు తిక్క రేగు..."

**బహుమతి పొందిన కార్టూను**




అంటూ పాపారావు ఇంకా వాక్యం పూర్తి చేయకుండానే, అప్పటి వరకూ వెనక సీట్లో గురక పెడుతూ నిద్రపోతున్న ఆ పెద్దాయన కాస్తా ఎప్పుడు లేచాడో, ఏమో ఉన్నట్టుండి లేచేసి, ముందు సీట్లో కూర్చుని డ్రైవ్ చేస్తున్న పాపారావు చొక్కా గట్టిగా పట్టుకుని ఊపేస్తూ

"అవున్రా! అవును ఇది నాదే!... అమ్మడానికి అది ఎవరూ?... కొనడానికి నువ్వు ఎవరూ?... ఏం చేసుకుంటావో చేస్కో ఇది నా కారే!" అంటూ గట్టిగా అరుస్తూ పూనకం వచ్చినట్లే ఊగిపోయాడు.

అది చూసి కంగారు పడిపోయిన జలజ–

"అయ్యో! తాతగారూ ఆయన ఏదో తెలియక అలా అంటున్నారు. ఇది మీదే! పూర్తిగా మీదే మీ కార్లోనే మేము కూర్చున్నాం! నేనాయనకి అర్థమయ్యేలా చెప్తా... కానీ చాలాసేపయి మీరేమీ తినలేదు... మళ్ళీ నీరసం వస్తుంది... ఈ నాలుగు బిస్కట్లూ తినండి!" అంటూ ఓ అరడజను బిస్కట్ పాకెట్లు ఆయన చేతిలో పెట్టి సర్ది చెప్పి కూర్చోబెట్టింది.

ఉన్నట్టుండి ముసలాయన చొక్కా పట్టుకోవడంతో ఒక్కక్షణం బిత్తరపోయినా ఆ తర్వాత తేరుకుని, కారు ఆపేసి దిగి ఈ ముసలాడి అంతు తేలుస్తాను అంటూ రెచ్చిపోతున్న పాపారావుని, కాస్త అవతలకి తీసుకెళ్లి–

"బాబ్బాబూ... మీకు పుణ్యం ఉంటుంది! ఏదో ఈ కారు మీద ఉన్న మమకారం చంపుకోలేక అలా అంటున్నాడు. ఆయన అనుకున్నంత మాత్రాన అయిపోతుందా? ఎలాగో కాస్సేపు భరించి... వాళ్ళింటికి తీసుకెళ్లి దింపేస్తే మర్యాదగా ఉంటుంది!" అంటూ పాపారావుని కాళ్లావేళ్లా బతిమాలి ఒప్పించి, ఎలాగో వాళ్ళింటి దాకా వచ్చేలా చేసింది జలజ.

ఇంటి గేటు ముందు... కారు ఆపాడు పాపారావు. అక్కడంతా హడావుడిగా ఉండడంతో ఆశ్చర్యపోతూ...

కారు విండోలోంచే– "విషయమేంటి?" అంటూ అక్కడే ఉన్న ఓ వ్యక్తిని అడిగింది జలజ.

అప్పుడా వ్యక్తి– "ఈ ఇంట్లోని పెద్దాయన తెల్లవారు ఝామున చనిపోయారమ్మా! రావాల్సిన వాళ్ళ కోసం చూస్తున్నారు!" అంటూ చెప్పడంతో భయంతో తెరుచుకున్న నోళ్లను తెరుచుకున్నట్లే ఉండిపోగా ఉన్నచోటే బిగుసుకుపోయారు పాపారావు... జలజ!

లేడీస్ స్పెషల్

# గుడు గుడు గుంజం కళ్యాణ రాగం.

రూ.1000 బహుమతి పొందిన కథ


గంటి.ఉషాబాల,
8019261852.



**"మా వాడికిది పదమూడో పెళ్లిచూపులు... హా! నువ్వు సరిగ్గానే విన్నావు... మూడు కాదు పదమూడు. ఇదిగో నా షోలాపూర్ చెప్పులు కాస్తా ఆకు చెప్పుల్లా ఎలా అరిగి పోయాయో చూడు... అమ్మాయిని మెప్పించి, పెళ్లికి ఒప్పించే దారి ఏదైనా ఉంటే కాస్త చెబుదూ!" అన్నాను మా ఇంటికి వచ్చిన బావ సుదర్శనంతో.**

"అబ్బాయికి పెళ్లి చేయాలంటే అడ్డ దారులు లేవీ ఉండవు బావా... మన అబ్బాయిని మెచ్చిన అప్సరస ఎక్కడో అక్కడ ఉండక పోతుందా? అంతవరకూ వేచి ఉండాలి... మొన్నటి వరకూ నాదీ ఇదే పరిస్థితి! ఇప్పుడు నాకు కోడలు వచ్చింది కదా! అలాగే నీకూ! అయినా... ఈ రోజుల్లో కళ్యాణయోగం వచ్చినా... కరోనా రోగం వచ్చినా ఆపగలమా? అసలేమిటి ప్రాబ్లం?" అన్నాడాయన యధాలాపంగా! సమస్య ఆయనది కాదు కదా మరి!

"ఏం చెప్పమంటావు! నిక్కి నీలిగి ముప్పై ఏళ్ళు వచ్చాక సంబంధాలు చూడటం మొదలు పెట్టేసరికి... మాదసలే బట్టతల వంశమాయే!.. మా వాడికి ఉన్న ఐదెకరాల్లో మూడు ఊడి నిగనిగలాడుతున్న మాడు బయటపడింది. ఇక ఎత్తూ రంగూ అంటారా! సామాన్యంగా ఉంటాడు కదా! మరి ఏ పెళ్లికూతురూ వీణ్ణి మెచ్చదే! ఒకటి అరా జుట్టు పలచబడ్డ అమ్మాయిలకి వీడి ప్యాకేజీ దగ్గర డ్యామేజీ అయ్యింది.



ఇంక విసుగొచ్చి విగ్గు పెట్టుకుని తీయించుకున్న ఫోటో ఒకటి పెళ్లి వారికి పంపిస్తే, తర్వాత విషయం లీకేజీ అయ్యి, మా గుండె ప్రకాశం బ్యారేజీ అయ్యింది. బుర్ర గోక్కో బోతే బొక్కబోర్లాపడ్డట్టయింది మా పరిస్థితి."

"అః... మీ అక్క ఏమన్నా తక్కువ తిందా? రేవులో తాడి చెట్టంత ఉంటాడా మావాడు. ఆరడుగుల హైట్ ఉన్న పిల్లకావాలంటుంది. ఎక్కడ దొరుకుతారు?... చివరకి ఐదు అడుగుల అమ్మాయితోనే సరిపెట్టుకోవలసి వచ్చింది." అన్నాడు సుదర్శనం బావ.

"ఉండు బావా!... ఇంకా విను మా వాడి పెళ్లిచూపుల ప్రహసనాలు...

సరేనని అని చాలారోజులకి అన్నీ మంచి శకునములే అనుకుంటూ పెళ్లిచూపుల కెళ్ళాం. ఫలహారాలు గట్రా బాగానే పెట్టారు. కతికితే అతుకుతుందో లేదో అని కాఫీతోనే సరి పుచ్చుకున్నాం. పిల్ల బాగానే ఉంది... అక్కడున్నంత సేపు మా ఆవిడ... మా అబ్బాయీ, 'సంకటనాశన గణేశ స్తోత్రం' నాకు మాత్రమే వినిపించేట్టు చదువుతూనే ఉన్నారు.

'పందిట్లో పెళ్లౌతున్నది అని పాడుకుంటూ ఇంటికి వచ్చాం. ఆ రాత్రి పిల్ల తల్లి నుంచి ఫోను.

భయపడుతూనే ఫోన్ ఎత్తాను.

"హలో పెళ్లి కుదిరితే అన్నయ్యగారూ అని పిలుద్దును సుమండీ. మరోలా అనుకోకండి. మా అమ్మాయికి బొట్టు పెట్టుకున్న అబ్బాయి లంటే నచ్చదండీ. మరీ ట్రెడిషనల్ లాగా ఉన్నాడు వద్దంది."అంటూ ఆవిడ ఫోన్ పెట్టేసింది.

అదిగో అప్పుడు తెరిచి నోరు నాకు ఇప్పటికీ మూత పట్లేదు. 'ఈగలు దూరతాయి నోరు మూసుకోండి...' అని మా ఆవిడ అరుస్తూ ఉంటుంది.

ఇలాగే ఓసారి లాల్చీ పైజామాతో పెళ్లి చూపులకీ వెడితే ఆ పిల్ల స్వాతిముత్యం టైపు నాకొద్దు అంది. ఇక విసిగిపోయిన మావాడు పెళ్లొద్దు! గిళ్లొద్దు!! సోలో బతుకే సో బెటరూ అంటున్నాడు బావా.

చాలారోజులకి ఓ మంచి సంబంధం

వచ్చింది. అమ్మాయి, అబ్బాయి "నిజరూప సందర్శనం అదే బట్టతల ఫోటో చూసి కూడా సరే అంది. ఇవాళ పెళ్ళిచూపులకీ రమ్మన్నారు. వీడేమో రానుపొమ్మంటున్నాడు... నువ్వే ఎలాగైనా వాడికి నచ్చచెప్పు బావా! నువ్వు అంటే వాడికి గురి. దీనంగా ముఖం పెట్టి చెప్పాను సుదర్శనం బావతో.

ఆరోజు సాయంత్రం పెళ్లిచూపుల కెళ్ళాం.

మమ్మల్ని సాదరంగా ఆహ్వానించారు.

అక్కడ వాతావరణం నాకు సానుకూలంగా అనిపించింది.

వెంటనే... "ఆకాశం దిగివచ్చి" పాట పాడేద్దామనుకుని తమాయించుకున్నాను.

కాఫీ ఫలహారాలు అయ్యాక కొంతసేపటికి అమ్మాయి అలంకరించుకుని... మా ముందుకొచ్చి ఒద్దికగా కూర్చుంది. అచ్చు మోడ్రన్ మహాలక్ష్మిలా కళకళలాడుతుంది. అప్రయత్నంగా మావాడి వైపు చూశా.

పెళ్లాడితే నిన్నే పెళ్ళాడుతా అన్నట్టుగా అమ్మాయి కేసి చూస్తున్నాడు.

వెంటనే వాళ్ళకి ఓకే చెప్పేశాను.

"మీ వైపు నుంచి కూడా ఓ మాట అనెయ్యండి!' అని కాబోయే వియ్యపురాలితో మా ఆవిడ అంది.

"అయ్యో! ఎంత మాట వదినగారూ మాకు మీరందరూ ఎంతో నచ్చారు. మా అమ్మాయి హాబీలని ఎంకరేజ్ చేస్తూ గౌరవిస్తే చాలండి అంటూ నా వైపు చూసింది.

"అయ్యో ఎంత మాటండీ సంగీతమా, డాన్సా, చిత్రలేఖనమా ఏమిటమ్మా నీ హాబీ?" అంటూ అమ్మాయి వైపు చూశాను.

ఆ అమ్మాయి తల అడ్డంగా అటు ఇటు తిప్పింది సందిగ్ధంగా.

ఇంతలో పెళ్లి కూతురు చెల్లెలు గబగబా ఏదో ఒక వైరు తెచ్చి పెళ్లి కూతురు జాకెట్‌కి అమర్చింది.


ఫోన్ పట్టుకుని... ఆమెకి ఎదురుగా నిలబడి– "స్టార్ట్ కెమెరా యాక్షన్" అని రంకె వేసింది.

మేమందరం అదిరి పడ్డాం.

అంతే దిగ్గున లేచింది పెళ్లి కూతురు.

ముఖం చింకి చేటంత చేసుకుని చేతులు

**బహుమతి పొందిన కార్టూను**




చిత్రవిచిత్రంగా తిప్పుతూ తను కట్టుకున్న కంచిపట్టు చీరని పై నుంచి కింద వరకు చూపిస్తూ ముద్దుముద్దుగా నేను కట్టుకున్న ఈ చీర చిమ్మిలిబ్రదర్స్‌లో కొన్నానండి చాలా రీజనబుల్ ప్రైస్. ఈ పల్లూ చూశారా ఎంత బావుందో... జరీలో నెమళ్లు ఎంత బాగున్నాయో చూడండి అంటూ ఆ చీర రంగు డిజైన్ వర్ణించింది. తెల్ల పోవడం మా వంతు అయింది. ఈ పిల్ల చీర ఎక్కడ కొన్నావు అని మేము ఎక్కడ అడిగామా అనుకుంటూ.

తేరుకునేలోపే మళ్ళీ స్టార్ట్ అంది చిన్న పెళ్లి కూతురు. అదే పెళ్లి కూతురు చెల్లెలు.

అంతే! తన మెడలోనూ, చేతులకి వేసుకున్న నగల న్నిటి డిజైన్, వాటి ఖరీదు, కొన్న షాపు వరుసగా ఏకరువు పెట్టింది.

తేరుకునేలోపే "ఈ ఛానల్ నచ్చినట్లైతే లైక్ చేయండి... షేర్ చేయండి... సబ్స్క్రైబ్ చేయండి... పక్కనే ఉన్న గంట బొమ్మను నొక్కడం మర్చిపోకండి. బాయ్! బాయ్!!..." అంటూ కూర్చుంది. ఎవరో నా పీకనొక్కినట్టు అనిపించింది.

మా మొహంలోని ఫీలింగ్స్ వెతుక్కుంటూ కాబోయే వియ్యపురాలు నవ్వుతూ–"మా అమ్మాయి యూట్యూబర్ అండి! తనకొచ్చిన విద్యలన్నీ షూట్ చేసి– 'గుడు గుడు గుంజం' అనే తన చానల్లో పెడుతూ ఉంటుందండి. లక్షల్లో వ్యూస్ ఉంటాయి తన ఛానల్‌కి. ఇంకా బోలెడు మంది ఫాలోవర్స్ కూడా ఉన్నారు. రకరకాల వంటలు చేయడంలో మెలుకువలు ఇల్లు శుభ్రంగా ఎలా ఉంచుకోవాలి? అప్పుడప్పుడు కొత్తగా కొనుక్కున్న చీరలు... నగలు వాటి వివరాలు పెడుతూ ఉంటుంది. ఆదాయం కూడా బాగానే ఉంటుంది." ఆనందంగా చెప్పుకుపోతోందావిడ.

అయోమయంలోంచి అప్పుడే తేరుకుంటూ మా ఆవిడ– "అయ్యో చీరలూ, నగలూ అలా చూపించేస్తే దొంగలెత్తుకు పోరూ?" అంటూ ఓ వెర్రి సందేహాన్ని వెలిబుచ్చింది.

"అయ్యో అవన్నీ గిల్ట్‌వి వదినగారూ! అసలు నగలన్నీ బ్యాంకు లాకర్‌లో ఉన్నాయి." అందావిడ గడుసుగా.

"సరే మా వాడిని పక్కకి పిలిచి– "ఏం చేద్దాం?" అని అడిగాను

"ఏం చేస్తాం నాన్నా! ఎక్కడో అక్కడ సర్దుకోవాలిగా మరి. ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో కూడా నాకు ఇప్పుడే తెలుస్తోంది. ఓకే చెప్పేద్దాం" అన్నాడు హీరోలా.

దీనంగా బావ వైపు చూశాను.

సరే అన్నట్టుగా సైగ చేశాడు.

ఇక నాకూ సరే నన క తప్పలేదు... వీరి కాపురం మాత్రం లైక్ షేర్ సబ్స్క్రైబ్ కాకుండా చూడు భగవంతుడా అనుకుంటూ సన్నాయి మేళంకి కబురు పెట్టాను.

లేడీస్ స్పెషల్


# వెలుతురు చూడని ఎన్నియలు

కథల పోటీలో రూ.1000 బహుమతి పొందిన కథ



డా.బండారి సుజాత,
9959771228

**అంగరంగ వైభవంగా అమ్మాయి పెళ్లి జరిగింది. చీర సారెలతో ఘనంగా వియ్యాలవారిని సంతోషపరిచారు... అమ్మాయి కోరుకున్న పిల్లవాడే!... అందరికీ ఆనందమే. ఇరు వర్గాల వారికి ఎలాంటి పట్టింపులు లేవు. రెండు కుటుంబాలు స్నేహంతో చాలా దగ్గరైనవే... అలా ఇప్పుడు వియ్యంకులయ్యారు. అమ్మాయి మొహం మీద ఆనందతాండవం... అబ్బాయి మోములో ఉత్తేజం. సాధించామన్న సంబరం. వాళ్లకు కాలు, చెయ్యి నిలువట్లేదు.**



ఏవేవో వూసులతో ముచ్చట్లే ముచ్చట్లు. అంతులేని సంతోషంలో మునిగితేలుతున్న అమ్మాయి, అబ్బాయి.

కోరుకున్నది దొరికిందన్న ఆనందంలో మునిగి తేలుతున్న వారిని చూస్తున్న ఆహ్వానితులందరు చక్కని జంట అనుకుంటున్నారు.

ఆ ఇద్దరి అమ్మానాన్నల సంతోషానికి అంతే లేదు. కానీ తాతలు, అమ్మమ్మ నాయనమ్మలకు కొంచెం లోపల కినుకగా వున్నా, పిల్లల సంతోషమే వాళ్లది కదా! అందరూ ఆనంద తరంగాలలో తేలియాడుతున్నారు.

అమ్మాయి ఇంట్లో నెమ్మదిగా పెళ్లికి వచ్చిన బహుమతులన్నీ తీసుకొచ్చి హాల్లో పెట్టారు. చుట్టూ చేరారు. ఒక్కొక్కటి తీస్తూ బంధువుల గురించి, స్నేహితుల గురించి వాళ్ళిచ్చిన బహుమతిని గురించి ముచ్చటించుకుంటున్నారు.

అమ్మాయికి బంధువర్గం తాకిడి ఎక్కువే. తాతలు, అమ్మమ్మా, నాయనమ్మలు పిన్నమ్మలు, అత్తలు ఇచ్చిన బహుమతుల్లో ఎక్కువ చీరలు, రవికలు ప్యాంట్లు, షర్టులు అంటే, బంధువులందరూ ఎక్కువ బట్టలు తీసుకొచ్చారు. పెళ్లి కుమార్తెను చేయడం ఆనవాయితీ కదా అలా చీరలు చాలా వచ్చాయి అమ్మాయికి.

అమ్మాయి వాళ్ళమ్మ చీరలన్నీ ఒకవైపు, బ్లౌజ్ పీస్‌లన్నీ ఒకవైపు, ప్యాంట్లు షర్టులు ఒకవైపు సర్దుతోంది.

అలా రవిక ముక్కలు తీస్తూ పక్కన పెడుతుంటే, అందులోని ఎర్రరంగు ఎన్నెలమ్మ ఎద లోయలనుండి ఉలిక్కిపడింది.

'ఒక్క క్షణం బిక్కమొహం వేసి దిక్కులన్నీ తేరిపార చూసింది.

అవును ఇది తన ఇల్లే! ఎన్ని సంవత్సరాలయింది వదిలేసి, తిరిగి తిరిగి మళ్ళీ ఇక్కడకే చేరానా! అని పుట్టింటి సంబరమంతా కనపడుతోంది మోములో.

పక్కనే ఉన్న ఆకుపచ్చ ఆనందవల్లి ఆమె హావభావాలను చూసి ముసిముసిగా నవ్వు తోంది ముత్యాలు కురిసేట్లు.

"అవును నువ్వే కదా?" అన్నది.

"అవును నేనే ఎన్నెలమ్మ!" అన్నది ఆనంద వల్లి ఎర్రని ఎరుపు ఇంకా ఎర్రబడింది.

ఆమెను చూడగానే మోములో చీకటి ముసిరింది.

'ఛ! నన్నెవరు చూడలేదనుకున్నాను. నన్ను చూసి నవ్వుతోంది సింగినాదపు సిలకమ్మ' అనుకున్నది ఎన్నెలమ్మ.


"ఎందుకు ఎన్నెలక్కా నా మీద ఎగిరెగిరి పడుతున్నావు?... అందరం ఆ బాపతోల్లమే కదా!" అన్నది సిలకమ్మ.

"అవును ఇది నా ఇల్లే కదా! మరి నువ్వు ఎట్లా వచ్చావు?" అన్నది ఎన్నెల.

"తప్పదు కదా! ఇప్పుడు నీ వాళ్ళు... నా వాళ్ళు అందరూ ఒకటేనాయె. నువ్వు మర్చి పోయావనకుంటా! కలుసుకో కుంటే బాధ పడాలి కానీ, మనం కలుసుకున్నాము కదా! ఆనందమే కదా!" అన్నది సిలకమ్మ.

"అప్పుడు నిన్ను మీ అమ్మగారు, నన్ను మా అమ్మగారు మోజుపడి కనుక్కున్నారు కదా! అప్పుడే మర్చిపోయావా? ఇంకా నీకు గుర్తుందో లేదో... అదిగో ఆ బట్టల మడతల కింద మడతలు నలగని మన్మధుడు, గళ్ళు గళ్ళు గళ్ళు మంటూ అందరిని ఆకట్టుకున్న ఆనందయ్య కూడా ఉన్నారన్నది" సిలకమ్మ.

**బహుమతి పొందిన కార్టూను**




ఎన్నెల ఏదో మాట్లాడబోయే అంతలో...

"ఆగు! అమ్మగారు ఒక్కొక్కరినే తీసిచూస్తు న్నారు. ఇంకా ఎంత మంది ఉన్నారో మన మంతా ఇల్లిల్లు తిరిగే ఇష్టకామ్యార్థులమని, చిలకపచ్చని సిరిసిరిమువ్వలా నవ్వుతున్నది." సిలకమ్మ.

"నవ్వుతూనే మనం ఒక పదిమందిమి ఇలా వీళ్ళ చుట్టాల ఇళ్ళలో తిరుగుతూనే ఉన్నామని, మీకు తెలుసా ఈసారి కొందరు వేరే ఇంట్లోకి వెళ్లినట్లున్నారన్నది సిలకమ్మ.

"అయినా... మనం ఇప్పుడు కలుసుకోక మూడేళ్లు అయినట్టున్నది!..." అన్నది ఎర్ర రంగుల ఎన్నెలమ్మ.

"అవును! మన అమ్మగారి పెద్ద కోడలిం టికి నేను పోయాను... మరి నువ్వు ఎక్కడికి పోయావు?" అన్నది చిలకమ్మా.

"నేను అమ్మగారి చిన్న వియ్యపురా లింటికి పోయాను!" అన్నది ఎన్నెలమ్మ.

"నన్ను చూసి ఆవిడ తెగ మురిసి పోయిం దనుకో, ఈ గళ్ళ గౌరయ్యను అయ్యగారు వాడుకుంటానని, తనను కూడా పక్కన పెట్టు కున్నాడు.... అమ్మగారు నన్నుపట్టుకుని విప్పి చూసి అయ్యో ఇదినాకు సరిపోదండి, పిల్లలక యితే ఎక్కువవుతుందని, ఎటూ కాకుండా ఉన్నది. కానీ బుజ్జిముండను చూస్తే ముద్దొ స్తుంది అన్నది అమ్మగారు. ఎప్పట్లా నన్ను మడిచి భద్రంగా పెట్టిలో పెట్టేసి... నిట్టూ ర్చింది ఆ నీరజాక్షి!" అన్నది ఎన్నెల.

**బహుమతి పొందిన కార్టూను**




"పాపం! ఈ గౌరయ్య ఆనందయ్య కూడా నాతోనే వచ్చారు కదా! వీళ్లకు తోడుగా వచ్చిన పువ్వుల పుష్పమ్మను వాళ్ళ అమ్మాయి నవ్వుల నాగమణిని వాళ్ళ కోడలు తీసేసుకున్నారు మురిపంగా చూసుకుంటూ... నాకైతే బాధ అనిపించింది. నన్నందరు మెచ్చుకున్నా... మళ్ళీ పెట్టెకే పరిమితమయ్యాను... అందరూ ఇష్టంగా పట్టుకుంటారు... కానీ ఎవరు నన్ను తీసుకోరు!" అని బాధపడింది వెన్నెలమ్మ.

"పాపం! వీళ్ళిద్దరిని విప్పిచూసి చుట్టు కుంటే సరిపోదని తుడుచుకుంటే నీళ్లుపీల్చుకో వని... నాతో పాటు వీళ్ళని పెట్టెలో పెట్టేశారు. మళ్లీ మా

లేడీస్ స్పెషల్

బతుకులు చీకటై పోయినవి." అన్నది ఎన్నెలమ్మ.

"ఈ మధ్య వచ్చిన చిన్న చిన్న ఫంక్షన్లకు ఎలా సర్దుకున్నారో తెలియదు కానీ... అమ్మాయి పెళ్లితో అందరినీ బయటకు తీయగా నువ్వు అక్కడ నుండి, మేము ఇక్కడ నుండి అందరం ఒకే గూటికి చేరుకున్నాం!" అన్నది బుగ్గలన్ని ఎర్రబడుతుంటే ఎన్నెలమ్మ.

"మీరేమో కానీ మడతలతో నలిగి నలిగి పోతున్నాము. కొంచెం మడత నలిగిందటే చాలు ఇస్త్రీ పెట్టి వేడి చేసి ఒళ్ళంతా కాల్చే స్తున్నా"రన్నారు ఆనందయ్య, గౌరయ్య.

"అయ్యో ! ఆ పని మీకే కాదు మాపని అంతే అన్నది!" చిలకమ్మ.

"మా ప్రారబ్ధం కాకుంటే ఆ 'చేనేత' వాళ్ళు ఎవరో అందరి అవసరాలు తీర్చేటట్టు నేస్తే బాగుండు... ఈ కష్టాలు తీరిపోయేవి!" అన్నారు.

ఆ ఇద్దరూ అలా బాధపడుతుంటే...

"అయ్యో! అన్న మీరు ఎందుకు బాధ పడు తున్నారు. మీ కోవకే నేనువస్తాను. నన్ను సత్యనారాయణవ్రతంలో పెట్టుకున్నారు... అంతే! మళ్ళీ నా ఊసే మర్చిపోయారు!" అన్నాడు గోధుమరంగు గోవిందయ్య.

"ఇలా మనందరం బాధపడుతున్నామని వాళ్ళకి ఎప్పుడు తెలుస్తుందో..." అన్నాడు మడత నలగని మన్మదయ్య.

"అదిగో ఎన్నెలక్క! నీ పక్కనే ఉన్నది చూడు ఎర్రటి చుక్కలతో ఎందర్నో మురిపించిన చుక్కమ్మ. ఆమెకూడా చిన్నమ్మగారింటినుండే వచ్చిందన్నది!" సిరుల సిలక పరిచయం చేయగానే...

అవునంటూ అందరికీ 'హాయ్' చెప్పింది సుక్కమ్మ.

మరిప్పుడు... మన బతుకులెలా అని అందరూ అంటుంటే... "ష్!... అందరు ఎందుకు బాధ పడుతున్నారు?... ఇప్పటికి నాలుగేళ్ల నుండి ఇల్లిల్లు తిరుగుతూ అంద రినీ మురిపిస్తున్నాము కదా! అందరికీ ఇష్ట మైన మనం వాళ్లకు ఉపయోగపడే పరిస్థి తుల్లో లేం కదా!... ఇంకో రెండేళ్ళు తిరుగు తామో రెండు రోజులే ఉంటామో తెలియదు. మనని వాళ్లు ఇలా ఉంచబట్టే కదా... ఇవ్వాళ మనందరం కలుసుకుని కష్టసుఖాలు చెప్పు కున్నాం... మనలో ఎవరికీ ఏ పరిస్థితి వస్తుందో ఏమో!" అన్నది వెన్నెలమ్మ.

"మనలను వాళ్ళు వాడుకుంటే ఎన్ని రోజులు ఉండేవాళ్ళం మహా అయితే ఆరు నెలలో ఒక సంవత్సరమో...తర్వాత ఏ మసి బట్టగానో, బండి తుడవడానికో, పిల్లల అవ సరాలకో వెళ్ళే వాళ్ళము"న్నది ఎన్నెలమ్మ.

ఇలా వీళ్ళలో వీళ్ళు మాట్లాడుకుంటూనే ఉన్నారు.

అమ్మాయి నాయనమ్మ వచ్చి– "ఇంకా ఎంతసేపు అన్నాలు తినరా!... అన్నీ సర్దే యండి!" అన్నది.

అందరినీ ట్రంకు పెట్టెలో పెడుతుంటే ఎన్నెలను చూసి పెద్దమ్మ తీసుకొని– "ఇది బాగుందే మన చిట్టికి పనికి వస్తుందేమో చూడు!" అన్నది కోడలితో,


"అవునత్తయ్య బాగుంది!... తీసుకొని నాణ్యత చూస్తూ బాగుందని కితాబ్ ఇచ్చి రేపే టైలర్‌కి పంపిస్తాను!" అన్నది.

అలా అనుకున్నాను లేదో నాకు ఇన్నేండ్లకు విముక్తి వచ్చిందనుకున్నది ఎన్నెలమ్మ.


పాపం వీళ్లు అలా అనుకుంటు చూస్తుంటే చిలకమ్మ, చుక్కమ్మ నవ్వుతూ చేయూపు తుంటే... పెద్దమ్మ పెట్టెమూత పెట్టేసింది.

మళ్ళీ చీకటి జీవితం మరెన్నాల్లో వీళ్లకని నిట్టూర్చింది ఎన్నెలమ్మ.

**బహుమతి పొందిన కార్టూను**




**బహుమతి పొందిన కార్టూను**



రూ.1000 బహుమతి పొందిన కథ

# బాలగాంధీ




జి.కావ్య,
7997891538

**ఆ సెంటర్ ని అందరూ ' గాంధీ బొమ్మ సెంటర్ ' అంటారు. ఎందుకంటే ఆ సెంటర్ లో రోడ్డు మధ్యలో ఒక గాంధీ గారి విగ్రహం ఉంది. దాని చుట్టూ ప్రాకారం కట్టి చిన్న గేటు పెట్టారు. మెట్లు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం గాంధీ జయంతి జరుపుతారక్కడ.**

ఆ కార్యక్రమానికి ఎవరో కాస్త ప్రముఖవ్యక్తిని పిలిచి ప్రసంగం ఇప్పిస్తారు. అలా ఈరోజు నన్ను పిలిచారు. నేనొక పేరున్న రచయితను. సామాజిక సమస్యలపై రచనలు చేస్తుంటాను. అభ్యుదయ రచయిత అని నాకు పేరు. కార్యక్రమానికి హాజరైన పిల్లలకు చాక్లెట్లు, పెద్దలకు స్వీట్లు పంచారు. నేను గాంధీగారి విగ్రహానికి పూలమాల వేశాను. పత్రికా విలేకరులు వచ్చి ఫోటోలు తీసుకున్నారు. నేను నా ప్రసంగం ప్రారంభించాను.

"గాంధీ గారు మన జాతిపిత. ఎన్నో త్యాగాలు చేసి మనకు స్వాతంత్ర్యం ప్రసాదించిన గొప్ప నేత. పదవులకు ఆశపడలేదు. సత్యాగ్రహం, సహాయ నిరాకరణ వంటి ఆయుధాలతో బ్రిటిష్ వాళ్ళను ముప్పుతిప్పలు పెట్టారు. నిరాడంబరంగా ఉండి గొప్ప వ్యక్తిత్వంతో సత్యం, అహింస వంటి గుణాలతో పోరాటం చేసిన త్యాగమూర్తి. సర్వమానవ సమానత్వం, సకల మత సామరస్యం, సర్వ జనహితం, అస్పృశ్యత నివారణ వంటి వాటి కోసం కృషి సలిపిన ధన్యజీవి. ఆయన ఆశయాలు మనకు ఆదర్శం. వాటిని మనం ముందుకు తీసికెళ్ళడమే మనం ఆయనకిచ్చే ఘన నివాళి....



కేవలం సంవత్సరానికొకసారి వచ్చే ఈ గాంధీ జయంతి రోజునే కాక నిత్యం ఆయన్ను స్మరించుకోవాలి....నాకీ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదములు.'అంటూ ముగించాను.

అందరూ చప్పట్లతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందరి దగ్గరా సెలవు తీసుకుని నా స్నేహితుడు శ్రీనివాస్ కారులో ఇంటికి బయలుదేరాను.

వాడే డ్రైవింగ్. "బాగా మాట్లాడావురా... గాంధీ మహాత్ముని గురించి!" అంటూ నన్ను అభినందించాడు.

నేను చిరునవ్వు నవ్వాను.

ట్రాఫిక్ సిగ్నల్ పడటంతో కారు ఆగింది. ఇంతలో మా కారు అద్దాన్ని ఎవరో తట్టినట్లు అనిపిస్తే అటు చూసాను.

సుమారు పదేళ్ళుంటాయి ఆ కుర్రాడికి... ఒళ్ళంతా సిల్వర్ పూత పూసుకుని గుండుతో వున్నాడు. చేతిలో కర్ర, కళ్ళకు గుండ్రటి అద్దాలు లేని కళ్ళజోడు పెట్టుకుని గాంధీగారి వేషంలో అడుక్కుంటున్నాడు.

డబ్బులిమ్మని సైగలు చేస్తున్నాడు.

కారు కొంచెం ప్రక్కకి ఆపమని చెప్పి నేను కారు దిగాను.

ఆ కుర్రాణ్ణి కొంచెం దూరంగా తీసికెళ్ళి జేబులోంచి రెండు ఐదు వందల నోట్లు తీసి ఆ కుర్రాడికిచ్చాను.

ఆ నోట్లు చూడగానే కుర్రాడి కళ్ళు మెరిసాయి. వాడితో రెండు మాటలు మాట్లాడి వచ్చేసాను.

"ఏమిటి నువ్వు చేసింది? గాంధీ గారి గురించి అంతమంచి ప్రసంగం చేసి ఆ మహాత్ముడి వేషంలో అడుక్కుంటూ అతని పరువు తీస్తున్న ఇలాంటివారిని డబ్బులిచ్చి ప్రోత్సహిస్తావా? పోలీసు స్టేషన్లో అప్పజెప్పాలి గాని!" అన్నాడు నా మిత్రుడు కోపంగా.

"ఒరేయ్! నేను డబ్బులిచ్చింది వాడా వేషంలో అడుక్కుంటున్నందుకు కాదు. మరెప్పుడూ ఆ వేషం వేయకుండా ఉండడానికి!" అన్నాను. నా మిత్రుడు నా వైపు ప్రశంసాపూర్వకంగా చూసి నవ్వాడు.

లేడీస్ స్పెషల్

# రాచిప్ప వంటలు

రూ.1000 బహుమతి


తాటికోల పద్మావతి,
9441753376




**జ్ఞానప్రసూనాంబకు వినాయకరావుతో వివాహమై మూడు నెలలు అయింది. వెంటనే పల్లెటూరికి టీచర్‌గా ట్రాన్స్‌ఫర్ అయింది... పట్నంలో అయితే హాయిగా సినిమాలు షికార్లు చేయవచ్చు అనుకున్నది జ్ఞానప్రసూనాంబ. అత్తమామలు దగ్గరుండి సామాన్లన్నీ సర్ది కొత్త ఇంట్లో పాలు పొంగించి వారం రోజులు ఉండి వెళ్లారు.**

వెళ్తూ వెళ్తూ అత్తగారు కోడలిని పిలిచి–

"మా అబ్బాయిని నీ చేతుల్లో పెట్టాను... వాడి ఆరోగ్యం జాగ్రత్త! కాస్త మంచి బలమైన ఆహారం పెడుతూ ఉండమ"ని చెప్పింది.

వినాయకరావు అద్భుతంగా ఉంటాడు. మంచి పోషకాహారం పెట్టాలనుకొంది భార్య.

ఆ రోజు ఉదయమే పనిమనిషి రాములమ్మతో– "ఇక్కడ ఏమేమి చెట్లు ఉంటాయ్?" అని అడిగింది.

చుట్టూరా అన్ని పొలాలు చేలు ఉంటాయని చెప్పింది.

అయితే ఈ రోజు తనకి కావలసినవి తెచ్చిపెట్టమంది రాములమ్మతో.

మధ్యాహ్నం ఇంటికి భోజనానికి వచ్చాడు వినాయకరావు.

"జ్ఞానం ఇవాళ వంట ఏం చేశా"వంటూ కంచం ముందు కూర్చున్నారు. తినబోతూ రుచి దేనికంటూ కంచంలో పదార్థాలు వడ్డించింది.


అవన్నీ కొత్తగా కనిపించాయి.

అన్ని పూలే కనిపించాయి... ఏమిటి అందరూ ముక్కలు వేసి పప్పు చేసుకొంటారు. నువ్వు పూలతో చేసావ్ ఏమిటంటూ... పప్పు అన్నంలో కలుపుకొని నోట్లో పెట్టుకున్నాడు.

ఇంగువ వాసన ఘుమఘుమ కొడుతున్నది.

"ఇవాళ కార్తీక సోమవారం. ఈ నెలలో అవిసె పూలు తింటే మంచిది! అందుకే పప్పు, అవిసె ఆకులతో పచ్చడి చేశాను. నా చిన్నప్పుడు... మా బామ్మ పెద్ద రాచిప్ప నిండా వండేది 'నాకంటే నాకు' అని ఎగబడి తినే వాళ్ళం!... ఆ వంటలు మళ్లీ వస్తాయా? ఇంగువ తిరగమూత పెడితే... వీధి వీధి ఘుమ్మని వాసన వచ్చేది..." అంటూ ముసి ముసిగా నవ్వుకుంది.

"మీ బామ్మ వంటలు అన్ని నా మీద ప్రయోగం చేస్తున్నావా? ఇవన్నీ తింటే పిచ్చి పడుతుంది. అప్పుడు నీ పరిస్థితి ఏమిటి ఆలోచించావా?" అన్నాడు వినాయకరావు.



"మీ గురించి ప్రత్యేకంగా వండి పెట్టమని మీ అమ్మగారు మరీ మరి చెప్పి వెళ్లారు... మీరు తినకపోతే... మీ అమ్మకి ఫోన్ చేసి చెప్పాల్సి వస్తుంది!" అంటూ ఓ రాయి విసిరింది.

"అంత పని చెయ్యకు! ఇవాల్టికి ఎలాగో తింటాను!" అంటూ నాలుగు ముద్దలు తిని స్కూల్‌కి వెళ్ళిపోయాడు.

సాయంత్రం వచ్చేటప్పుడు సంచీ నిండా కూరగాయలు మోసుకొొచ్చాడు.

"ఇవిగో!... రేపటి నుంచి ఇవే వండాలి సుమా!" అన్నాడు.

మర్నాడు... తాను తెచ్చిన కూరలు వండి పెడుతుందని ఆశగా భోజనానికి వచ్చి కూర్చు న్నాడు.

"జ్ఞానం భోజనం వడ్డించమ"ని అన్నాడు.

కంచంలోని పదార్థాలు చూడగానే ఆకలి కాస్త చచ్చిపోయింది.

ఇవాళ మంగళవారమని అరటి దూటతో పెరుగు పచ్చడి, అరటి పువ్వుతో రోటి పచ్చడి చేసి... బూడిద గుమ్మడికాయ ముక్క లతో పచ్చి వడియం కాల్చాను... తిని ఎలా ఉందో చెప్పమంటూ ఎదురుగా కూర్చుంది.

నా బొంద ఇంకా ఏంటి తినేది అనుకు న్నాడు మనసులో. తినకపోతే అమ్మకి ఫోన్ చేసి చెప్తాను అని బెదిరిస్తుంది.

'ఏరా కోడలు వంటలు తినటం లేదా నచ్చలేదు అంటున్నావా' అంటూ అమ్మ తిట్ల కన్నా కళ్ళు మూసుకొని అర్ధాకలితో కడుపు నింపుకోవడం మంచిది అనుకుంటూ సరి పుచ్చుకున్నాడు.


బుధవారం చామాకు పులుసు కూర... చామాకుతో పప్పు చేసి వడ్డిస్తూ...

"మా చిన్నప్పుడు మా బామ్మ పెద్ద రాచిప్ప నిండా వండి పెడితే వీధంతా గుప్పుమని వాసన వచ్చేది... ఇంటిల్లిపాది లొట్టలేసు కుంటూ తినేవాళ్ళం. ఇన్నాళ్ళకి మీకు వండి పెట్టే అవకాశం దొరికింది! ఇంకా కొంచెం వేయమంటారా?" అని అడిగింది.

వద్దని చెయ్యి అడ్డు పెట్టెలోగా గరిటెడు పులుసు కూర చేతి మీద పడింది.

పక్కకి విదిలించబోతుంటే... అది కూడా

## బహుమతి పొందిన కార్టూను




అన్నంలో కలుపుకోండి... ఊరికినే వచ్చింది అనుకున్నారా? మన పని మనిషి రాములమ్మ చేత తెప్పించాను. బజార్లో దొరికేవి కావు. ఆరోగ్యానికి మంచిది!" అంటూ చామకూర కథ చెప్పింది.

'ఒసేయ్ రాములమ్మ ఇదంతా నీ పనా! ఇలాంటివన్నీ తెచ్చి పెట్టి ఈవిడగారి చేత వండించి నా చేత తినిపిస్తావా! నిన్ను పనిలో నుంచి తీసేస్తే కాని రోగం కుదరదని మన సులోనే తిట్టుకున్నాడు.

గురువారం చిట్టింటాకు కూర, కంద వడియాలు, ములగాకు పచ్చడి చేసింది.

ఆ మర్నాడు దోస వరుగులు వేయించి, ఉప్పుకారం చల్లింది. మామిడి ముక్కలతో పప్పు, బెండ వరుగులు వేయించి పెట్టింది.

వినాయకరావుకి ఇంట్లో భోజనం చేయా లంటేనే భయం పట్టుకుంది.

రోజుకో రకం చేలల్లో దొరికే ఆకుకూరలు తెప్పించి వండి పెడుతున్నది.

రేపటికి ఇంకా ఏం చేస్తుందో అని భయపడి... ఆ భోజనాన్ని తప్పించుకోవాలని మర్నాడు స్నేహితుడిని ఇంటికి భోజనానికి పిలిచాను... కాస్త వెరైటీగా ఉండేటట్లు వంట చేయమని చెప్పాడు.

మధ్యాహ్నం భోజనానికి స్నేహితుడుని తీసుకొని వచ్చాడు.

ఇద్దరికీ కంచాలు పెట్టి వడ్డించింది.

ఆ పదార్థాలు చూడగానే-

"అబ్బా! ఎన్నాళ్ళకు చూసాను ఇలాంటి వంటలు నా చిన్నప్పుడు మా బామ్మ పెద్ద రాచిప్ప నిండా వండి ఇంగువతో తిరగమాత పెడితే అదిరిపోయేది అనుకోండి...ఇంత కాలానికి మా చెల్లాయి పుణ్యమా అని ఇవన్నీ తింటున్నందుకు... చాలా సంతోషంగా ఉంది!" అంటూ వారం రోజుల నుంచి చేసిన పదార్థాలను తినడం మొదలుపెట్టాడు.

'ఇవాళ అయినా నా కడుపు నిండా తిందా మని ఆశ పడ్డాను... రోజూ చేసిన వంటలు ఇవాళ కూడా చేసింది! హతవిధీ!! అతనితోనే లేవక తప్పదు' అనుకుంటూ...

'ఈ రాచిప్ప వంటలు తగలెయ్య!.. మీ బామ్మ ఈ ప్రయోగాలు నా మీద ఉపయో గించమని చెప్పిందా ఏమిటి?' రోజూ ఇలాంటి వంటలు పెడ్తున్నందుకు లోలోపలే మండి పడ్డాడు వినాయకరావు.

ఈ పల్లెటూరిలోనే ఉంటే కొత్తరకం ఆకు లతో వంట చేసి పెడుతుంది... ఇక లాభం లేదు... ఇక్కడ నుంచి సిటీకి బదిలీ చేయించు కోవాల్సిందే అనుకొన్నాడు వినాయకరావు.

లేడీస్ స్పెషల్

# పద్మశ్రీ 'పురుషకుమారి'

కథల పోటీలో రూ.1000 బహుమతి పొందిన కథ

గొర్తి వాణిశ్రీనివాస్,
9441345651



**వార్తాపత్రికని సొంతపుత్రికలా పట్టుకుని గిరగిరా తిప్పుతూ...**

**"ఎంతమందికి పద్మశ్రీ ఇచ్చారో చూడండి!... కాలధర్మం చేసినవాళ్ళకి కూడా ఇచ్చారండీ!... అదేదో నేనూ చేసుంటే నాకూ ఇచ్చేవాళ్ళు... అదృష్టం బెత్తెడు దూరంలో తప్పిపోయింది. ఫ్చ్!" అంది పురుషకుమారి.**

"నీ మొహం! కాలధర్మం చెందటమంటే కీర్తిశేషులయ్యారని. వాళ్ళందరూ చేసిన కృషికి, ప్రతిభకూ ప్రభుత్వం పట్టం కట్టింది. నీకెందుకిస్తారు?! నువ్వేం చేశావని?" అన్నాడు భర్త పరమేశం.



"అయితే నేనూ ఏదో ఒక రంగంలో కృషి చేస్తాను... ఏడాదికల్లా పద్మశ్రీ నా చేతుల్లో ఉంటుంది... నా పట్టుదల ఎటువంటిదో మీకు తెలుసుగా!" అంది.

"అవునవును! నువ్వు పట్టిన కుందేటికి మూడేకాళ్ళనీ తెలుసు... కాదంటే నా కాళ్ళు మూడవుతాయని కూడా తెలుసు!" అన్నాడు పరమేశం.

"నేను మళ్ళీ ఆ పాత పురుషకుమారిగా మారానంటే... పద్మశ్రీని పానకం తాగినంత ఈజీగా సాధిస్తా. మీకేమన్నా ప్రాబ్లమా?!" అంది భర్త చుబుకాన్ని చూపుడు వేలుతో పైకెత్తి కళ్ళలో కళ్ళుపెట్టి చూస్తూ.

"నీ బిరుదుకోసం ఏ టాలెంట్ చూపించ బోతున్నావ్?" అన్నాడు పరమేశం భయం భయంగా చూస్తూ.

"అసలు నాలో ఉన్నవన్నీ టాలెంట్లే... అందులో ఏది బలంగా ఉందో ఆలోచిస్తు న్నాను... ఆఁ!... గుర్తొచ్చింది! పాట... పాటండీ! పాటలు రాయడం మీద నాకున్న పట్టు ఉడుంపట్టే... నా పాటల పుస్తకం అటక మీద పెట్టెలో ఉంది... బాబ్బాబు! కాస్త నిచ్చె నేసుకుని తీద్దురూ..." అని భర్తని బతిమలాడి నిచ్చెనేసి అటకెక్కించింది భర్తని.

పెట్టెకున్న దుమ్మును గుండెలదాకా పీల్చుకుని తుమ్ములతో దగ్గులతో... దమ్ములే వచ్చి వణుకుతున్న కాళ్లతో కిందకి దిగొచ్చాడు పరమేశం.

"ఇవే ఇవే ఆ పాటలు ఇవేనండీ...

గొబ్బెళ్ళమ్మ గొబ్బెళ్ళు, పుల్లగొంగూర తోటకాడ పుల్లమ్మా.....

పిచ్చోడమ్మా పిచ్చోడు మాఊరికి వచ్చాడు....

బల్లేమో పాకుతోంది మెల్లమెల్లగా
తోకనేమొ ఊపుతోంది తెల్లతెల్లగా...
వేలుదూరింది ఉంగరంలో
కాలు జారింది సింగినగరులో...

అబ్బ! ఎన్నిపాటలో... అన్నీ నేను రాసినవే... అని పాడుకుంటూ కూర్చుంది పురుషకుమారి.

భార్యని ఏమందామన్నా తుమ్ములు

అడ్డొచ్చి ఓపికలేక కుర్చీలో కూలబడ్డాడు పరమేశం.

పురుషకుమారి అసలుపేరు... కుసుమ కుమారి. పురుషులకు మహిళలు ఏ రకం గానూ తీసిపోరని చాటిచెప్పేందుకు కంకణం కట్టుకుంది.

అన్నింటిలోనూ పోటీ వచ్చే కుమారిని తిట్టాలనుకునేవాళ్ళు కుమారికి బదులుగా పురుష పదాన్ని యధేచ్ఛగా వాడుకోమని సమాజానికి సవాలు విసిరింది.

పురుషకుమారి తండ్రి ఒకప్పుడు తబలా విద్వాంసుడు. చిన్ని పురుషకుమారి ముందు చిన్ని తబలా పెట్టి వాయించమన్నాడు.

దాన్ని చేత్తో బాదీ బాదీ, దాని మీదున్న తోలుని అప్పడం ముక్కల్లా విరిచేసింది. ఆ తబలా పనికిరాకుండా పోతే... వాళ్ళమ్మ కుంకుడుకాయలు పోసుకుంది

పురుషకుమారి మేనత్త నృత్య కళాకారిణి.

మేనకోడలకి డ్యాన్స్ నేర్పించాలని విశ్వ ప్రయత్నం చేసింది...

ఓరోజు కాళ్ళకి గజ్జలు కట్టుకున్న పురుష కుమారి మనసులో స్వర్ణకమలం సినిమా మెదిలింది.

గజ్జల్ని బ్లేడుతో కోసి కాళ్లకు కట్టుకుని నటరాజులా కాలు పైకి లేపింది.

గజ్జలు ఊడి గాల్లో ఎగిరి మబ్బుల్లో గిరి కీలు కొట్టి... డాన్స్ నేర్పే మేనత్త మొహం మీద పడి ముందుపళ్ళు మూడు విరిగాయి.

నెత్తురోడుతున్న నోటితోనే–

"నీకీజన్మకి డాన్స్ రాదుపో! అని శపిం చింది.

అలా ప్రతిరంగంలోనూ తనదైన ముద్ర వేస్తూ పెరిగి పెద్దదయ్యింది.


అతి సౌమ్యుడైన పరమేశానికి ఇచ్చి పెళ్లి చేశారు.

పరమేశం అసహాయతకు... పురుష కుమారి పద్మశ్రీ దీక్షకు ఆ ఇంటి బాల్కనీ వేదికయ్యింది.

పుస్తకంలో రాసుకున్న పాటలన్నీ ఫోన్ లో టైప్ చేసి ముఖపుస్తకం, పక్షులగుంపు లాంటి సోషల్ మాధ్యమాల్లో ఉంచుతోంది.

కొత్త పాటల సృష్టికర్త అయిపోయింది.

**బహుమతి పొందిన కార్టూను**




"రాత్రిళ్ళు మీ బాల్కనీ లైటు కాంతి మా బెడ్రూం కిటికీలోంచి డైరెక్ట్‌గా మా కంట్లో పడి మా కళ్ళు గుచ్చుకుపోతున్నాయి. నిద్రా భంగం అవుతోంది ఇంట్లో కూర్చుని రాసు కోండి!" అని చెప్పారు ఎదురింటి వాళ్ళు.

"అదెట్లా! పక్షులు ప్రకృతిని చూస్తేనే కూస్తాయి. నేను కోకిలలాంటిదాన్ని, అది కొమ్మమీద కూర్చుంటుంది... నేను బాల్క నీలో కూర్చుంటాను మిగతాదంతా సేమ్ టు సేమ్... నాకు పద్మశ్రీ రాగానే ముందుగా బొకేలు పట్టుకొచ్చి విష్ చేసి నాతో ఫోటో దిగాల్సింది మీరే... చూస్కోండి మరి!" అంది మహాకవి కాళిదాసులా రాసేస్తూ.

జీవకారుణ్యం అనేది ఒకటుంటుందని భార్యకి చెప్పేలోపే...

"అబ్బా నొప్పి!" అంటూ తలపట్టుకుంది పురుషకుమారి.

భార్యని హుటాహుటిన హాస్పటల్‌కి తరలించాడు పరమేశం.

"మీరు కుట్టుపని, ఎంబ్రాయిడరీ, దారం లోకి సన్న పూసలు గుచ్చే పనిలాంటివి ఎక్కు వగా చేస్తారా?"అని అడిగాడు డాక్టర్.

"అయ్యో!.. అలాంటివి నేనెందుకు చేస్తాను? నేను వేల పాటలు రాసి పద్మశ్రీ బిరుదుకోసం కృషిచేస్తున్నాను!..." అని గర్వంగా చెప్పుకుంది

"అట్లాగా!? అందుకేనేమో ఒక పద్మశ్రీ కాదు రెండు పద్మశ్రీలు మొగ్గలేసి విచ్చు కున్నాయి." అన్నాడు డాక్టర్.

"అంటే....?" అంది అర్థం కానట్టు కళ్ళా ర్పుతూ.

"కాబోయే పద్మశ్రీకి... ఆమాత్రం అర్థం కాలేదా?! మీ రెండు కళ్ళలోనూ క్యాటరాక్ట్ వచ్చింది. ఇమీడియట్‌గా ఒక కంటికి ఆప రేషన్ చేసి తర్వాత ఇంకో కంటికి చెయ్యాలి!" అన్నాడు డాక్టరు... 'నాకే పద్మశ్రీ రాలేదు నీకెవరిస్తారని...' ఈగో దెబ్బతిన్నట్టుగా చూస్తూ.

కట్ చేస్తే కంటి ఆపరేషన్ చేయించుకుని నల్ల కళ్ళద్దాలు పెట్టుకుని కూర్చున్న పురుష కుమారిని...

"ఎలా ఉన్నారూ? మీ రెండో పద్మశ్రీకి ఆపరేషన్ ఎప్పుడన్నారూ?..." అని బొకే, కమలాపళ్ళతో వచ్చి పలకరించారు ఎదు రింటివాళ్ళు.

పద్మశ్రీ పేరు వినగానే స్ప్రింగ్‌లా తిరిగి నల్ల కళ్ళద్దాల్లోంచి తెల్లబోయి చూసింది పురుషకుమారి.

లేడీస్ స్పెషల్

# స్కెచ్ అదిరింది

రూ.1000 బహుమతి

ఆలూరు ఉమ,
7337530379



**లవర్స్ పార్కులో తాము ఎప్పుడూ కలిసే స్పాట్ దగ్గర నిల్చున్నాడు అభినవ్.**

**అతను వచ్చి గంటకు పైగా అవడంతో అసహనం పెరిగి మాటిమాటికి సెల్ ఫోన్లో టైమ్ చూసుకుంటున్నాడు.**

**పింక్ సారీ కనపడగానే, కళ్ళు తన ప్రమేయము లేకుండానే స్కాన్ చేసేస్తోంది. ఆడవాళ్ళకి పింక్ అంటే క్రేజీ అని తెలీదా? పోయి పోయి నీ సింబాలిక్ లవ్ రిప్రజంటేషన్‌కు ఆ కలరు ఎంచుకున్నావు కదరా! ఇక మా వల్ల కాదు... మేము అలిసిపోయాము అన్నాయి కళ్ళు. ఫోన్ చేస్తే పోలా అనిపించినా, అబ్బాయిగారికి ఆత్రం ఎక్కువ... అని ఆటపట్టిస్తుందేమోనని ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.**

అప్పుడు వచ్చింది అనన్య పింక్ చుడీదారులో...

"సారీ అభీ! ఫ్లైట్ రెండు గంటలు లేటు. ఎయిర్ పోర్ట్ నుంచి సరాసరి ఇక్కడికే వచ్చాను!" ఆలస్యానికి సంజాయిషీ ఇస్తూ గడ్డిలో చతికిలపడింది.



అభినవ్ ప్రక్కనే కూర్చున్నాడు.

అతని గుండె లయ తప్పుతోంది.

ఆమె చెప్పబోయే సమాధానం కోసం ఊపిరి బిగపట్టి నిరీక్షిస్తున్నాడు. అనన్య ఇదేమి పట్టనట్టు తలవంచుకుని గడ్డి పీకుతోంది.

"మనం ఇక్కడకి గార్డెనింగ్ చెయ్యటానికి రాలేదనుకుంటా!..." ఎంత మాములుగా చెబుదామనుకున్నా కోపం తన్నుకు వచ్చింది అభినవ్‌కు.

"నాకు ఆకలేస్తోంది గడ్డి తిందామని!" తలెత్తకుండానే సమాధానం చెప్పింది.

"ఓ సారీ... పద క్యాంటీన్‌కి వెళదాము!"

నిలబడి చేయి అందించాడు అనన్యకు.

తనకు ఇష్టమైన చీజ్ పీజా... చాకొలేట్ ఐస్క్రీమ్ ఆర్డర్ ఇచ్చి... ఏదో మెసేజ్ వచ్చి నట్లుందని సెల్‌ఫోన్ అన్ లాక్ చేసి చూసాడు.

"ఐ లవ్ యు అభీ!" అనన్య పంపిన మెసేజ్.

తనను ఎదురుగా పెట్టుకుని డైరెక్టుగా చెప్పకుండా... ఇలా మెసేజ్ పెట్టడమేమిటో

అర్ధంగాక అయోమయంగా చూసాడు.

"డిసప్పాయింట్ అయ్యావా? పింక్ కలర్ చీరలో, వాలు జడలో మల్లెలు తురుముకుని, అభిసారికలా ప్రత్యక్షమై, రొమాంటిక్‌గా నీ కళ్ళలోకి చూస్తూ, ఐ లవ్ యు చెప్తానను కున్నావు కదూ!" అంది అనన్య.

"ఛ! అదేమీ లేదులే! మోడరన్ ట్రెండ్, లవర్స్ మధ్య కూడా గాడ్జెట్స్ దూసుకు వచ్చే స్తున్నాయి అనుకున్నా."

"డోంట్ వర్రీ! నిన్ను పెళ్లి చూపులలో ఇంప్రెస్స్ చేస్తాలే!" అని బ్యాగ్ తీసుకుని వెళ్ళి పోతుంటే…

"సరిగ్గా అర్థమయేటట్టు చెప్పు!" అని చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు

పెళ్లిళ్ల పేరయ్య మనిద్దరి ఫోటోలు మార్చే సాడు… ఇంటికెళ్ళు అన్ని సంగతులు తెలు స్తాయి… బై ది బై మన ప్రేమ విషయం చెప్పొద్దు. అరేంజ్డ్ మ్యారేజ్ చేసుకుందాము. ముసిముసి నవ్వులు నవ్వుతూ చేయి విడి పించుకుని వెళ్లిపోయింది.

అభినవ్ ఫ్రెష్ అయి… భోజనం చేసిన తరువాత– "ఒరేయ్! బెడ్ రూంలో దూరి గడి పెట్టుకోకు, నీతో మాట్లాడాలి అని అమ్మ అనడంతో… అక్కడే కూర్చున్నాడు.


"మన పేరయ్యగారు… నీకో మంచి సంబంధం తెచ్చారు!" అంటూ అనన్య ఫోటో చూపించి, కుందనపు బొమ్మలా ఉంది… అమ్మాయి ఎయిర్‌హోస్టెస్, వాళ్ళది హైదరా బాదేనట. మనకు బాగా తెలిసిన వాళ్ళు, మంచివాళ్ళు కూడా. ఈ సంబంధం ఖాయ మైతే మనంత అదృష్ట వంతులు లేరనుకో!" అంది.

"ఏంటమ్మా!… నాకు అంతా అయోమ యంగా ఉంది… షిఫ్ట్ ఉద్యోగాలు చేసే అమ్మాయి నా గడపలో కాలుపెట్టడానికి వీలు లేదు. అలాంటి పింజారి సంబంధాలు తేవ ద్దని చెప్పావుగా పేరయ్యగారికి."

"ఇలాంటి డౌటే పెళ్లి కూతురికి కూడా వచ్చిందట… మీ ఇద్దరికీ సమాధానం ఒకే సారి ఇస్తా! రేపు మనం వాళ్ళ ఇంటికి వెళ్తు న్నాము అంతే!" అంది సుభద్రమ్మ.

ఆ రోజు రాత్రి హాయిగా కలల్లో తేలి

## బహుమతి పొందిన కార్టూను




పోతూ నిద్ర పోయాడు అభినవ్.

మర్నాడు పెళ్లి చూపుల కార్యక్రమం అవ గానే ఇద్దరినీ కూర్చోపెట్టి… "నీ ఉద్యోగానికి వేళాపాళా ఉండదని… మేము ఏమను కుంటామో అని భయ పడ్డావట… అలాంటి సంశయాలేమి పెట్టుకోకు. నీకు అండగా పెద్దవాళ్లము మేము లేమూ… ఇంటి పనులు చూసుకోడానికి. ఈ కాలంలో అమెరికాలో ఒకరు, ఆస్ట్రేలియాలో ఒకరు ఉద్యోగం చేసు కుంటున్నారు తెలుసా! నీ ఉద్యోగంలో రెండు రోజులిటు, రెండు రోజులు అటు అంతేగా. అలా ఉన్నపుడు ప్రేమ పెరుగుతుందట. మా కాలంలో ఈ ఉద్యోగాలు అవి లేవు కాబట్టి, నోములు, వ్రతాలూ అంటూ ఎడం పెట్టే వారు." చిదంబర రహస్యం చెప్పినట్లు తగ్గ స్వరంతో చెప్పింది.

బయటకు కనపడదు కానీ మా అమ్మ సావి త్రమ్మకు ఏమి తీసిపోలేదు. మహానటి అను కుని నవ్వుకున్నాడు అభినవ్.

ఇద్దరికీ మాట్లాడుకోవడానికి ఏకాంతం దొరకగానే– "కొరుక్కు తినేయాలన్నంత అందంగా ఉన్నావు! ఆగలేక పోతున్నా అన్న అభినవ్‌తో…

"అత్తయ్యను పిలవనా?" అంది.

"అప్పుడే మా అమ్మను బుట్టలో వేసేసు కున్నావా? కోనసీమ కొబ్బరిముక్క అనే మా నాన్న, షిఫ్ట్ ఉద్యోగాల కోడలు వద్దన్న మా అమ్మ ఈ పెళ్లి స్వయంగా కుదర్చడం దైవ లీల. మనకు రాసి పెట్టి ఉంది!" అన్నాడు అభినవ్.

"గాడిదగుడ్డేమీ కాదూ!… ఇదంతా నా స్కెచ్… ఫేసుబుక్‌లో మీ పేరెంట్స్ ఫోటో సంపాదించి, మీ ఏరియా గుళ్లన్నీ గాలించి, రెగ్యులర్‌గా ఏ గుడికి వెళ్తారో తెలుసుకుని, మా అమ్మ వాళ్ళను రంగంలో దింపా…

…అలా ఇద్దరి పేరెంట్స్ మధ్య స్నేహం పెరిగి, కలిసి యాత్రలు కూడా చేసారు… వాళ్ళ స్నేహబంధం ముందు ఆ కండిషన్స్ అన్ని కరిగిపోయాయి."

"మా పేరెంట్స్ రిక్వైర్మెంట్… నీ కెలా తెలుసు? అసలు ఇదంతా ఎందుకు చెయ్యాలి అనుకున్నావు?!"

"రాయబారి పేరయ్య గారు ఉన్నారుగా! అలా తెలిసింది! ఎందుకు చేసానంటే… మన పెద్దవాళ్ళు, ఇద్దరూ లవ్‌లో పడితే మనకు గ్రీన్ సిగ్నల్ ఈజీగా వస్తుందని… నీకు పేరెంట్సా లవ్వరా ఎవరో ఒకరు అన్న ఛాలంజ్ ఎదురవకూడదని… ఇంకా నా ఎంట్రీ మీ పేరెంట్స్‌కి ఎగ్జిట్ అవకూడదని. వాళ్ళ రిక్వైర్మెంట్ అనే గీతను స్నేహబంధం అనే పెద్ద గీతతో చిన్నది చేశాను."

"వావ్! నీ స్కెచ్ అదిరింది. ఆడాళ్ళా… మజాకానా!" అన్నాడు అభినవ్.


ఏదో తెలియని పారవశ్యంలో గువ్వ పిట్టలా అభినవ్ ఒడిలో ఒదిగి పోయింది అనన్య.

# పగిలింది లైట్

కథల పోటీలో రూ.1000 బహుమతి పొందిన కథ

ఎ. మౌనిక,
7207276494





"ఏమయ్యా శ్రీను! మనం రాయాల్సిన గ్రూప్ 2 పరీక్ష ఉదయం తొమ్మిదింటికే వుందయ్య... మనం సమయానికి చేరాలంటే ఏదన్నా బైక్ చూడాల్సిందే... బస్సును నమ్ముకుంటే మన పని తుస్సే!" అని అన్నాడు సతీష్.

"ఏముందన్న మా ఫ్రెండ్ వున్నాడు! నేను అడిగితే బైక్ తప్పకుండా ఇస్తాడు. కానీ బైక్‌కి గీత పడితే మనకు వాత పడుతుంది." అన్నాడు శ్రీను.

"సరే శ్రీను! బండికి గీత పడకుండా మనకు వాత పడకుండా పోయొద్దాం! బైక్ అయితే అడుగు.! అని అన్నాడు.

లేడీస్ స్పెషల్

తెల్లవారాక శ్రీను తన మిత్రుడు మహేష్ దగ్గరకు వెళ్ళి–

"హాయ్ రా మహేష్! నీతో ఓ చిన్న పని పడింది. గ్రూప్‌టూ పరీక్షలు రాయడానికి కరీంనగర్ వెళ్ళాలి. కాస్త నీ బైక్ ఇస్తావా?" అని తాను వచ్చినంత వేగంగా కాకుండా నెమ్మదిగా అడిగాడు.

"కాస్తే అయితే బండెందుకు?... బైక్ ముందు టైర్ ఇస్తాను తీసుకొని వెళ్ళు." అని వెటకారం కనిపించేలా వెకిలిగా నవ్వుతూ... అన్నాడు మహేష్.

ఆ మాటకు ఏడ్వలేక నవ్వును బయటకు చూపిస్తూ– "నీ ఇష్టం మహేష్! నువ్వు ఏది చ్చినా అదే తీసుకెళ్తాను!" అన్నాడు శ్రీను.

""సరే తీసుకెళ్ళు! ఇదిగో బైక్ కీ..." అని చేతిలో పెట్టబోతూ...

అదేదో షోలో యాంకర్‌లా– "వన్ మినిట్! బైక్‌కు ఏమన్నా అయ్యిందో నేను మాత్రం నువ్వు ఫ్రెండ్‌వని కూడా చూడను. ఈ బండి నాకు ప్రాణం లాంటిది. దీని హ్యాండిల్ నా చేయితో సమానం, దీని టైర్లు నా కాళ్ళతో సమానం, దీని లైట్లు నా కళ్ళతో సమానం, దీని ఇంజిన్ నా గుండెతో సమానం..." అంటూ తనలోని విలన్‌ని బయటపెట్టాడు హీరో పేరు పెట్టుకున్న మహేష్.

"హమ్మయ్య! మొత్తానికి బండి దొరికింది. ఈ బండికి మాత్రం ఏం కాకుండా చూసుకోవాలి!" అని అనుకుంటూ వెళ్ళాడు శ్రీను.

పరీక్ష జరిగే రోజు సతీష్‌ను కూర్చుండబెట్టుకొని కరీంనగర్‌కు బయలుదేరాడు.

సతీష్‌ను అతని పరీక్ష హాల్ దగ్గర దించేసి తన పరీక్షహాల్ దగ్గరకు వెళ్ళిపోయాడు శ్రీను.

పరీక్ష రాశాక శ్రీను ఆనందంగా బైక్ నడుపుతూ సతీష్ దగ్గరకు వచ్చి ఎక్కించుకొని బయలుదేరాడు శ్రీను.

"శ్రీను ఈ రోజు పరీక్షలో ఈ ప్రశ్నకు ఏ సమాధానం పెట్టావు?" అని సతీష్ అడగగానే వెనక్కు తిరిగి ఈ మూడోది అని చెప్పే లోపు... హఠాత్తుగా అటునుంచి ఎదురుగా ఓ సైకిల్ అడ్డొచ్చింది.

"అయ్యో అయ్యో బైక్!"అని అరిచేలోపు బైక్ కిందపడింది.

**బహుమతి పొందిన కార్టూను**




పడ్డ బైక్‌ను లేపి చూసే సరికి వెనుక ఓ లైట్ కనిపించలేదు.

ఒక్కసారిగా గుండె ఆగినంత పనయ్యింది... వెంటనే తేరుకొని ఆ సైకిల్ ఉన్న వ్యక్తిని పట్టుకొని–

"రాంగ్ రూట్‌లో వచ్చి నా బండి కింద పడేలా చేస్తావా?" అని సైకిల్‌ని గట్టిగా పట్టుకొని అడిగాడు.

"ఏంటీ... నా మానాన నేను కారులో వస్తుంటే నన్నే గుద్దింది కాక... నా కారును లాగేసి సైకిల్ చేతిలో పెడతావా?... ఇప్పుడే పోలీసుల్ని పిలిచి నీకు ఆపరేషన్ చేపిస్తా!" అని ఆ సైకిల్ ఎక్కినోడు కాదు కాదు మందెక్కినోడు అన్నాడు.

వాడి మాటలు విని అవాక్కయ్యారు సతీష్, శ్రీనులు.– "అసలు ఏం మాట్లాడుతున్నావురా?... కారెంటి, పోలీసులు ఏందిరా? ఎదురుగా వచ్చి గుద్దింది నువ్వు. ముందు బైక్‌కు రిపేర్ చేయించి కదులు!" అని అనగానే...

"వాడో పిచ్చోడు!... వాడితో ఎందుకు మీకు?" అని అక్కడ గుమిగూడిన వారు అనగానే ఒక్కసారిగా వాడి పిచ్చి సతీష్, శ్రీనులకు పట్టింది. ఇక చేసేది లేక వారి ఊరు వైపు బండి కదలనిచ్చారు భారంగా.

వాళ్ళ ఊరు చేరాక ప్రతీ ఆటో మొబైల్ షాప్‌కి వెళ్ళి ఆ బైక్ కు ఉన్న లైట్ చూపించి అలాంటి లైట్ ఇవ్వమన్నారు. కానీ అలాంటి లైట్ ఎక్కడా లభించలేదు.

"అమ్మో!... ఈ బైక్ లైట్లు వాడి కళ్ళతో సమానం అన్నాడు. ఇప్పుడు కానీ వాడికి బైక్ ఇలా చూపిస్తే... నా కన్ను తీసేసి బైక్‌కు పెట్టేస్తాడు.ఇప్పుడేం చేద్దాం?" అన్నాడు శ్రీను.

"చేసేది ఏముంది శ్రీను! అన్ని షాపులు తిరిగాము. చాలా ప్రయత్నించాము... అదే విషయాన్ని చెప్పు!.." అన్నాడు సతీష్.

"చెప్పినంత సులువు కాదు మా మిత్రుడు యమకింకారుడు! వాడు ఎవరెన్ని చెప్పినా వినడు. ఏం చేస్తాం వాడుకొట్టినా, తిట్టినా పరవాలేదు!" అనుకొని, మహేష్ దగ్గరకు వెళ్ళి– 'అరేయ్ మల్లేష్! నువ్వు ఏం అనుకోకూరా ప్లీజ్! నీకోటి చెప్పాలి అదీ... అదీ..." అనగానే– "ఏంటో చెప్పు?" అని మల్లేష్ అనగానే...

"ఏం లేదురా! నీ బైక్ వెనుక... వెనుక... లైట్ పగిలిపోయింది." అని బాధపడుతూ భయపడుతూ చెప్పగా...

ఒక్కసారిగా మల్లేష్ నవ్వేసి– "నా బైక్‌కు ఎప్పటి నుంచో వెనుక లైట్ లేదు!" అని అనగానే...

సతీష్, శ్రీనుల ఫ్యూజులు ఎగిరిపోయాయి. ఇప్పటివరకు లేని లైట్ గురించి ఉందని, అది పగిలిందని ఎంత కంగారుపడ్డారో, అని వారి అమాయకత్వాన్ని వారిది వారే తిట్టుకుంటూ ఎవరి ఇంటి మొఖం వారు వెళ్లిపోయారు.

## హాస్యానందం పత్రికను బహుమతిగా మీ కిష్టమైనవారికి పంపండి.

ప్రతినెలా ఆరోగ్యకరమైన హాస్యంతో, ఇంటిల్లిపాదినీ అలరిస్తున్న ఏకైక హాస్య పత్రిక హాస్యానందం తెలుగు మాసపత్రిక.

**రెండేళ్ళచందా- రూ 500/- ✦ జీవితచందా- రూ 5000/-**

మీరు మీ మిత్రులకు / బంధువులకు పత్రిక రెగ్యులర్‌గా పంపించమని **గిఫ్ట్ సబ్‌స్క్రిప్షన్** (బహుమతిచందా)చెల్లిస్తే... మేము ప్రతినెలా మీరిచ్చిన మీ మిత్రుడు/బంధువు చిరునామాకు పోస్టులో పత్రికని పంపిస్తాము. ఆ పత్రిక కవరుపై "Gift from ....." అని మీ పేరు వేస్తాము. కాబట్టి నేడే మీరు గిఫ్ట్ చందాను (రెండేళ్ళుగానీ/జీవితచందాగానీ) చెల్లించండి.

మీ చందాని గూగుల్‌పే / ఫోన్ పే ద్వారా గాని పంపించగలరు.
చిరునామా వాట్సాప్ నెంబర్‌కు పంపగలరు.
మీరు పంపవలసిన నంబరు- 9 8 4 9 6 3 0 6 3 7

హాస్యానందం

**జీవిత చందా- రూ.5000/-**

**జీవిత చందాదారులకు ఆఫర్లు:**

- ✦ వీరికి పత్రిక ప్రతినెలా రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.
- ✦ సంవత్సరంలో ఒక నెల వీరి కోరిక మేరకు 'శుభాకాంక్షలు' ప్రకటన ప్రచురిస్తాం!

**మరిన్ని వివరాలకు 9849630637 నెంబరకు సంప్రదించండి!**




లేడీస్ స్పెషల్

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# PRIYANKA PANDA
DESIGNER STUDIO




హాస్యానందం
లేడీస్ స్పెషల్ ప్రత్యేక సంచిక
సందర్భంగా మహిళామణులందరికీ
అభినందనలు...
మీ కలలను సాకారం చేస్తూ...
మీకు కావలసిన డిజైన్లలో
మీ డ్రస్‌లు డిజైన్ చేస్తాం!
వివరాల కోసం ఒక్క ఫోన్‌కాల్
చాలు!

ఫోన్ నెం:**9959222411**





## Designing & Stitching





**Priyanka Panda Designer Studio,
Plot No-173, OU Colony, Shaikpet,
Manikonda Road, Hyderabad-500 008
Call: +919959222411.
email: labelpriyankapanda@gmail.com**

Hasyanandam April 2022. RNI No. APTEL 08387/01/1/2003-TC


# గీతాకృష్ణ సిల్క్స్

పట్టు - ఫ్యాన్సీ - డిజైనర్ శారీస్




గణేష్ టెంపుల్ రోడ్ వనస్థలిపురం. | విక్టోరియా మెమోరియల్ గేట్ నంబర్. ౩, కొత్తపేట్ | కే పి హెచ్ బి కాలనీ వి ఆర్ కె సిల్క్స్ పక్కన. హైదరాబాద్. | CONTACT 96762 92914